Vol II
No 5

28th February, 1959
(Saturday)

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

Official Report

PART II – Proceedings other than Questions and Answers

Business of the House	(269-270)
General discussion on the Budget for 1959-60	(270-277)
Budget for 1959-60-Revision of the order of Demands for grants	(277-281)
General discussion on the Budget for 1959-60	(281-315)
Business of the House	(315-)
General discussion on the Budget for 1959-60 (concluded)	(316-371)

Note — * at the commencement of the speech denotes confirmation from the Member not received in time

Printed By Nagarjuna Printing Works, Hyderabad
For The Director, Government Press, Hyderabad
1960

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II- Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Thirty-fourth day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 28th February, 1959.

The House met at Half Past Eight of the Clock

(*Mr. Speaker in the Chair*)

Questions and Answers

[*Part I not printed*]

BUSSINESS OF THE HOUSE

Mr. Speaker: Rule 45 of our Assembly Rules says that 'unless the Speaker otherwise directs the first hour of every sitting shall be available for the asking and answering of questions'. So, today the general discussion of the budget will be continued and to-day's questions will be taken up on some other day. I now call upon the hon. Chief Minister to speak.

ఆర్థిక మంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) : మొదట questions తీసుకున్నా ఫరవాలేదు.

మిస్టర్ స్పీకర్ : వద్దులెండి. తమ ఉపన్యాసమునకు ఎంత టైము కావాలి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : గంటకు తక్కువ గాకుండా యివ్వండి.

శ్రీ ఎ. ఎరుకు నాయుడు (పాలూర్-జనరల్) :- అధ్యక్షా, ముఖ్య మంత్రి గారి ఉపన్యాసాన్ని చాలా మంది వినవలసియున్నది. ఇంకా ఎవరూ రాలేదు. కనుక questions ముందు తీసుకుంటే బాగుంటుంది.

Mr. Speaker: I have already decided. When would the hon. Chief Minister like to speak?

The Chief Minister (Sri N. Sanjeeve Reddy). If you will give me half-an-hour I will be happy.

Mr. Speaker: Yes Then, Sri P. Narasinga Rao will now speak.

GENERAL DISCUSSION ON THE BUDGET FOR 1959 60.

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్—జనరల్): అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు Statement of Accounts ను బడ్జెటు అను పేరుతో మన ముందు పెట్టారు సామాన్యంగా బడ్జెటు అంటే కేవలం statem nt of accounts, balance-sheet మాత్రమే గాక రాబోయే సంవత్సరములో ప్రభుత్వం తీసుకొనబోయే కార్యక్రమాలు, policies, ఏ ఆశయ సిద్ధికి వాటిని చేకొనబోతున్నారు మొదలైన విషయాలు సహజంగా అందులో వుంటాయి. ఆ విధముగా కాకుండా కేవలం ఆదాయం, ఖర్చుల పట్టికను మాత్రమే యిందులో చూపించారు. కొన్ని పద్దులను ప్రత్యేకంగా పేర్కొంటూ— యీ పనులను తీసుకొంటున్నామని మాత్రమేవుంది

మనం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నాలుగవ సంవత్సరంలో ఉన్నాము. ప్రణాళికా కాలంలో సగానికంటె ఎక్కువ కాలం గడిచింది. ఏ ఆశయాల సిద్ధికి మనమీ ప్రణాళికను రచించుకున్నాము, అవి ఎంతవరకు ఫలవంతమయ్యాయి, ఆచరణలో ఎటువంటి లోపాలను మనం గుర్తించగలిగాము, వాటిని దూరం చేయడానికి ప్రభుత్వం ఎటువంటి విధానాన్ని అవలంబించ యత్నిస్తున్నది మొదలైన ప్రశ్నలకు ఆర్థిక మంత్రిగారు ఉపన్యాసములో సమాధానము దొరకలేదు.

ప్రధానమైన నాలుగు ఆశయాల సాధనకు మనమీ ప్రణాళికను రచించుకున్నాము.

1. దేశంలోని ప్రజల జీవన స్థాయిని పెంపొందించుట.
2. Rapid industrial sation with particular emphasis on the development of basic and heavy industries.
3. Large expansion of employment opportunities.
4. Reduction of in equalities in income and wealth. and more even distribution of economic power.

ప్రతి సంవత్సరం మనం బడ్జెటును ఏర్పాటు చేసుకునే సందర్భములో యీ నాలుగు ఆశయాలు కొలతబద్దగా గుర్తించవలసి వుంటుంది, గత మూడు సంవత్స

రాలలో యీ ఆశయాల సాధనకు మనమెంత కృషి చేసినా..., ఇకముందు మనం చేయవలసివున్నది ఏమిటి. అనే విషయాలు పరిశీలించుకోవాలి ఆ నాలుగు ఆశయాలను దృష్టి యందుంచుకుని ఆలోచించినప్పుడు ప్రభుత్వం ఎంత మాత్రము కృషి సలపలేదని తేలుతుంది.

Taxation కు సంబంధించి ఒక విషయం మనవి చేస్తాను. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలములో ప్రతి రాష్ట్రము additional taxes ద్వారా యింత మొత్తం మనం సంపాదించాలని ఒక అంచనా వుంది దీనికి సంబంధించి Planning Commission వారు ఒక book-let ను ప్రచురించారు దానిలో యిచ్చిన అంకెల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో వేసినన్ని additional taxes మరే రాష్ట్రములో వేయలేదని విశదమవుతుంది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్ 11 కోట్ల రూపాయలు additional taxes ద్వారా సంపాదించవలయునని వున్నది. ఇది Planning Commission వారి ఆదేశం. కాని గడచిన మూడేళ్ళలో అప్పుడే మన ప్రభుత్వం 9 కోట్ల వరకు additional taxes విధించింది దీని ప్రకారం వచ్చే రెండు సంవత్సరాలలో— Planning Commission వారి ఆదేశం ప్రకారం 11 కోట్లు గాక దాదాపు 18 కోట్ల వరకు additional taxes విధించబడవలసి వుంటుంది. ఆర్థికశాఖ మంత్రులు తమ ప్రసంగంలో అనంత రామన్ కమిటీని పేర్కొన్నారు. ప్రతిసారి ఏదో ఒక సాకుతో ఆంధ్రప్రదేశ్ ప్రజలపై additional taxes విధింపబడుతూనే వున్నవి. అది మంచిదికాదు; ఏ రాష్ట్రము యింతవరకు యింత పన్నును విధించలేదు. బీహారు మనకంటే ఎంతో పెద్ద రాష్ట్రం అక్కడ 28 కోట్ల రూపాయలకు additional taxes విధించవలసియుంటే— వారు యింతవరకు 5 కోట్ల వరకు మాత్రమే వేయగలిగారు. బొంబాయి 23 కోట్ల వరకు విధించవలసియుంటే— 4.52 కోట్ల వరకు మాత్రమే additional resources సంపాదించారు మధ్యప్రదేశ్ 23 కోట్లు సంపాదించవలసి యుంటే— 4.8 కోట్లకు మాత్రమే యింతవరకు additional resources సంపాదించారు. మద్రాసు 12.6 కోట్లకు యింతవరకు 4 6 కోట్లు విధించారు. కొంతవరకు మదరాసు రాష్ట్రము మనకు దగ్గరగా వస్తుంది. ఉత్తర ప్రదేశ్ కూడా చాలా పెద్ద రాష్ట్రం. 46 కోట్లకు 17 కోట్లకు మాత్రమే వారు యింత వరకు విధించగలిగారు. ఈ అయిదు సంవత్సరాల్లో 31 కోట్ల వరకే వారు సంపాదించగలరని అంచనా. ఇప్పటికే మోయలేని బరువుతో వున్న ప్రజలపై మన ప్రభుత్వం యింకను అదనంగా పన్నులు వేయు తలపెడుతున్నది. ఈ పన్నులతో మన ప్రణాళిక ఆశయాల సాధనకు ఎంత ఖర్చు పెడుతున్నదో తెలియదు. పారిశ్రామికంగా మన రాష్ట్రం ఎంతో వెనుకబడి వుంది. Industries విషయంలో మన State పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది. Second Five Year Plan periodలో

heavy industries కు చాలా ప్రాధాన్యత ఇవ్వబడ్డది. కాని మన ఆంధ్ర ప్రదేశ్‌లో అలాంటిదేమి జరగలేదు. Central Planning Commission వారి ప్రణాళికలో 12% మాత్రమే First Five Year Plan లో ఈ ప్రాంతానికి కేటాయించబడ్డది. Second Five Year Plan లో కూడా 11% మాత్రమే కేటాయించబడ్డది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు ఏమీ లేదు. ఏ రాష్ట్రంలో heavy industries develop అవుతున్నాయంటే అవి Madras, Mysore లలో ఉన్నాయిగాని ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం లేదు. Second Five Year Plan లో కూడా heavy industries ను మన దేశంలో ఎందువల్ల స్థాపించలేదో మంత్రిగారు సమాధానం చెప్పాలి. మనకు జరిగే అన్యాయాన్ని గుర్తించి కూడా ఆంధ్రప్రదేశ్‌లో కూడా heavy industries కు ప్రాధాన్యత యివ్వవలసిందని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం Central Government తో పోరలేక పోవడంవల్ల ఆ బలం, ఆ శక్తి వీరి దగ్గర లేకపోయినందువల్లనే ఇక్కడ heavy industries ను ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకోలేదని ఈ సందర్భంలో చెప్పక తప్పదు. మనది surplus country అని యిక్కడనుంచి ధాన్యాన్ని ఎగుమతి చేయాలని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడిచేసి ధాన్యం తీసుకుపోతున్నారు. అటువంటి సందర్భంలో "మేము ధాన్యం యివ్వడానికి సిద్ధంగా ఉన్నాం. కనీసం Centrally sponsered fertilisers factory నైనా ఈ Second Five Year Plan లో తప్పకుండా యిక్కడ నెలకొల్పాలని అడిగే ధైర్యం, అడిగే శక్తి ఈ ప్రభుత్వానికి లేదు అంటే అందుకు మనం విచారించవలసిందేగాని అంతకన్న ఎక్కువ ఏమీ చెప్పలేము. అదే విధంగా ఏ రంగంలో చూసినా ప్రణాళికా ఆశయాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పనిచేయడం లేదని మనకు స్పష్టం అవుతున్నది. Budget figures చూస్తే చాల విచిత్రంగా కనపడుతున్నాయి. Emotional integration కావాలని ఏ విధంగా అయితే పదే పదే మన మంత్రులు అంటారో అదే విధంగా economic గా integrate కావడం కొరకు ఏమైన ప్రయత్నం చేస్తున్నారా అని Budget పుస్తకం పేజీలన్నీ తిరగవేసి చూసినా ప్రణాళికా కాలంలో శ్రీకాకుళం, విశాఖపట్టణం, తెలంగాణా మొదలైన వెనుకబడ్డ జిల్లాలకు ప్రాధాన్యత యిచ్చినట్లు కనబడలేదు. కేవలం రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పరిపాలన సాగించినట్లయితే ప్రణాళికా బద్ధమైన ఆశయాలను మనం ఎన్నటికీ సాధించలేము. తెలంగాణాలో గత మూడు సంవత్సరాలనుంచి కేటాయించబడ్డ డబ్బు సరిగా వినియోగించబడడంలేదు. కొన్ని figures తమ ద్వారా మంత్రివర్గం దృష్టికి తీసుకు రావాలనుకుంటున్నాను. Public health మీద 1956-57లో కేటాయించిన మొత్తం డబ్బులో ఆంధ్రలో 84% ఖర్చుఅయితే, తెలంగాణాలో 0 18% మాత్రమే ఖర్చు చేయబడ్డది. 1957-58లో 102% ఆంధ్రలో ఖర్చుఅయితే, 34% మాత్రమే తెలం

ణాలో ఖర్చు చేయబడ్డది. Education లో [illegible]% ఆంధ్రలో ఖర్చు చేయగా కేవలం 20% తెలంగాణాలో ఖర్చుచేయబడ్డది. 1957-58లోనైనా పరిస్థితి బాగుపడ్డదా అని చూస్తే—అప్పటికి కూడ 67% ఆంధ్రలో ఖర్చు అయితే 33% తెలంగాణాలో ఖర్చు చేయబడ్డది. Co-operative Department లో పరిస్థితి [illegible] చెప్పటానికే వీలులేదు. [illegible]% ఆంధ్రలో ఖర్చుఅయితే, [illegible]75 తెలంగాణాలో ఖర్చు చేయబడ్డది. అది మొదటి సంవత్సరం అని అనుకున్నా 57-58లో పరిస్థితి యింకా దిగ్గిపోయింది 53% ఆంధ్రలో ఖర్చుఅయితే, 3.1 మాత్రమే తెలంగాణాలో ఖర్చు చేయబడ్డది. Irrigation లో ఎక్కువ ఖర్చు చేయబడ్డదని చెప్పుకోవడం జరుగుతున్నది. కాని figures చూచినట్లయితే 56-57లో 83% ఆంధ్రలో ఖర్చుఅయితే తెలంగాణాలో 21% మాత్రమే ఖర్చుఅయినది. అదే విధంగా 57-58లో కూడ 6[illegible]% అక్కడ ఖర్చుఅయితే 34.6% మాత్రమే యిక్కడ ఖర్చుచేయడం జరిగింది. ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు వరంగల్‌లో ఉపన్యసిస్తూ వెనుకబడ్డటువంటి, ముఖ్యంగా తెలంగాణాని నిర్లక్ష్యం చేస్తున్నా, దానికి యిష్టపడినప్పుడు ప్రాంతాన్ని యిష్టపడం లేదన్నట్లయితే మేము రాజీనామా యివ్వడానికి సిద్ధంగా ఉన్నామని వారు ఒక్కరు ప్రసంగించినట్లు పత్రికలలో చూడడం జరిగింది. గత [illegible] సంవత్సరాల నుండి పోచంపాడువద్ద గోదావరి నదిమీద ప్రాజెక్టు కట్టాలని నిజాం ప్రభుత్వ కాలంలోనే investigation చేయించడం మొదలైనవన్నీ జరుగుతున్నాయి. గత 2 3 సంవత్సరాలనుండి investigations జరుపుతున్నాం. Investigations complete అయినాయని ఈ మధ్యనే Irrigation మంత్రిగారు, యితర మంత్రులు చెప్పుకోవడం జరిగింది. కాని కనీసం token provision అయినా యిందులో కనబడడంలేదు. అది యింకా investigation stage లోనే ఉన్నదట. ఇన్ని సంవత్సరాలనుంచి investigation చేస్తుంటే ఏ 5వ ప్రణాళికలోనో, 6వ ప్రణాళికలోనో ఈ పోచంపాడు ప్రాజెక్టు వస్తుంది. ఈ ప్రాజెక్టువల్ల తెలంగాణా జిల్లాలలో 20లక్షల ఎకరాల భూమి సేద్యం అయ్యే అవకాశం ఉన్నది. 1 1/2 లక్షల కిలోవాట్ల power కూడ ఈ ప్రాజెక్టుద్వారా వస్తుంది. ఇది చాల ముఖ్యమైన ప్రాజెక్టు అని తెలంగాణా ప్రజలు చాల ఆందోళన చేస్తూఉండడం మనం చూస్తూనే ఉన్నాం. నిజంగా ప్రభుత్వం తెలంగాణాకు న్యాయం చేయదలచుకున్నట్లయితే దీనిని గురించి ఎందుకు శ్రద్ధ తీసుకోలేదు? ఎన్నడు వినని గోదావరిమీద ధవళేశ్వరం ఆనకట్టను ఎత్తుచేయడంకొరకు 3 1/2 కోట్ల రూపాయలు కేటాయించినట్లు యిందులో కనబడుతున్నది. తుంగభద్ర high level canal కు, యింకా యితర ప్రాజెక్టులకు యిందులో figures కనబడుతున్నాయి. వాటిని అభివృద్ధిచేయవద్దని కాదు మా ఉద్దేశ్యం. ఎంత ఉత్సాహంతో ఎంత పట్టుదలతో యితర ప్రాంతాల ప్రాజెక్టులకొరకు provisions కల్పించి వాటిని వెంటనే take up చేసి, అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తు

న్నారో, అదే విధంగా పోచంపాడు ప్రాజెక్టుగాని, తెలంగాణాలో ఉన్న యితర medium, minor projects గురించి శ్రద్ధ తీసుకొని ఎందుకు పూనుకోవడం లేదో నాకు అర్థం కాకుండా ఉన్నది. ఎన్ని మార్లు చెప్పినప్పటికీ అనుమానాలకు అవకాశం యిస్తూనే ఉన్నారు. కేవలం ఉపన్యాసాలు చేస్తారే గాని యదార్థవిషయాలకు వచ్చేటప్పటికి యిందులో provision ఎక్కడా కనబడదు. September, Andhra Pradesh issue లో ఇచ్చే సం. ప్రకారం వరంగల్‌లో Medical College ప్రారంభిస్తాం అని D M S. గారు ఒక వ్యాసం వ్రాశారు. ఈ సంవత్సరం Medical College కొరకు 10 లక్షల రూపాయలు కేటాయించబడుతుంది. Gandhi Medical Hospital ను upgrade చేయడంకొరకు కూడ కొంత డబ్బు కేటాయించబడుతుందని అందులో చూపించారు. తీరా Budget figures చూస్తే యిందులో ఎక్కడా వరంగల్ Medical College ని గురించిన ప్రసక్తే లేదు. ఈ విధంగా Budget లో provide చేసే పరిస్థితి వచ్చేటప్పటికి తెలంగాణాకు సంబంధించిన వాటినిగురించి provisions ఏమీ కనబడకపోతే ఏమనుకోవాలో అధ్యక్షులవారే తెలుసుకోవలసి ఉంటుంది. Irrigation project ల గురించేకాదు. Power project ల గురించి కూడ అంతే. ఇచ్చంపల్లి చాల మంచి power project అని, అక్కడ చాల కిలోవాట్లు power produce అయ్యే అవకాశం ఉన్నదని, cheap గా కూడ ఉంటుందని చెప్పడం జరిగింది. కాని ఆ ఇచ్చంపల్లి ప్రసక్తి యిందులో ఎక్కడాలేదు. కాని శ్రీశైలం ప్రసక్తి కనబడుతున్నది. శ్రీశైలంలో Power project నిర్మిస్తే మాకు అభ్యంతరం లేదు. తెలంగాణాలో ఇచ్చంపల్లి ప్రాజెక్టు చాలా మంచి ప్రాజెక్టు అని నిపుణులు కూడ చెప్పడం జరిగింది. అలాంటి దానికి ఏమీ అవకాశం ఇవ్వకుండా ఉండడం చాలా శోచనీయం. Backward areas అయిన శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో వంశధారా ప్రాజెక్టు గాని తెలంగాణాలో ఇచ్చంపల్లి, పోచంపాడు ప్రాజెక్టులుగాని, వరంగల్‌లో Medical College స్థాపించే విషయంలోగాని, ఏ రంగంలో చూసినా వెనుకబడ్డ ప్రాంతాలకు ప్రాముఖ్యం ఇచ్చి, వాటిని మిగతా ప్రాంతాల level లోకి తీసుకురావడంకొరకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లు కనబడదు.

ప్రభుత్వ యంత్రాంగం పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉన్నది. గత 4 రోజుల నుంచి జరిగిన చర్చలలో ఏ సభ్యులుకూడ ప్రభుత్వ యంత్రాంగం మంచిదిగా ఉన్నదని, ఇది దినదినము బాగుపడుతున్నదని చెప్పిన పాపాన పోలేదు. అది దిన దినము క్షీణించిపోతున్నది. ఇలాంటి పరిస్థితిలో దానిని ఎప్పుడు ఏ విధంగా బాగుచేస్తారు? ప్రభుత్వ యంత్రాంగాన్ని మనం ఎంతవరకు బాగుచేయమో, ఎంత వరకయితే దానిని efficient గా పని చేసేటట్లు చేయమో అంతవరకు మనం ఎన్నిప్రణాళికలు పెట్టుకున్నా, ఎంత డబ్బు కేటాయించుకున్నా, ఆ డబ్బు సద్వినియోగం అవుతుందని, అది

వరిగా ఖర్చు అవుతుంది అనే విశ్వాసం మనకు ఉండదు. దాని కొరకు ప్రభుత్వం ఏమి ప్రయత్నం చేయడంలేదు. Anti corruption Tribunals విషయంలో Bombay లో ఉన్న పద్ధతిని మన State లో కూడా ఉపయోగిస్తారా అని ఒక సారి ప్రశ్నోత్తర సందర్భంలో ముఖ్యమంత్రి గారిని అడిగితే ఇక్కడున్న పద్ధతినే మేము ఉంచుతాము అని చెప్పడం జరిగింది. Community Projects లో ఏ విధంగా అయితే evaluation committees ఉన్నాయో అదే విధంగా ప్రతి department లోను, ప్రతి section లోను, ఒక్కొక్క department works ను review చేయడానికి, evaluate చేయడానికి చాలా కింద లెవెల్ నుంచి సెక్రటేరియట్ లెవెల్ వరకు కూడ యిటువంటి evaluation committees పెట్టి efficiency ని improve చేయడం కొరకు ప్రయత్నం చేస్తే బాగుంటుంది. కాని అటువంటి ఆలోచనే మన ప్రభుత్వానికి ఉన్నట్లు కనపడడం లేదు.

N. G. Os. విషయం చర్చించడానికి మీరు యీ రోజు కేటాయించారు. ఈ నాడు N G Os. పరిస్థితి చాల అధ్వాన్నంగా ఉన్నది. N. G Os., teachers — అందరూ కూడా వారి జీతాలు తక్కువగా ఉన్నాయని, కరువు భత్యం తక్కువ ఉన్నదని cost of living చాలా పెరిగి పోయిందని గత కొన్ని సంవత్సరాలు నుంచీ చేసిన ఆందోళన ఫలితంగా Pay Committee ని నియమించారు. ఆ కమిటీ వారు ఉద్యోగుల demands ను దృష్టిలో పెట్టుకొని నిజంగా cost of living పెరిగిందా; పెరిగితే ఏ మేరకు పెరిగింది; మన resources ఎన్ని ఉన్నాయి; ఎంత వరకు వారి demands ను meet చేయ గలుగుతాము అనే ప్రశ్నలన్నీ కూడ rational principle మీద logical principle మీద పరిశీలించవలసి యుండును. ఈ నాడు Pay Committee తన రిపోర్టులో cost of living index గురించి, living wage గురించి pious principles అన్నింటినీ పేర్కొనడం జరిగింది వారు పేర్కొన్న principles కు వారు ఇచ్చిన conclusionsకూ ఏమీ relation లేదు. Principles ఒకటి conclusions మరొకటి అయినాయి. మరి ఏ principles ను ఆధారంగా తీసుకొని యీ conclusions కు వచ్చారో మొత్తం రిపోర్టంతా గాలించినా ఎక్కడాలేదు. Pay లో increaseకావాలి allowance లో increase కావాలి అని ఉద్యోగులు కోరుతూ ఉంటే అవి తగ్గించడం జరిగింది. ఈ revised scales ప్రకారం తెలంగాణాలోని మొత్తం 11 వేల మంది teachers యొక్క scales of pay తగ్గించబడింది. తెలంగాణాలో 30 సంవత్సరాల క్రితం నుంచీ ఉన్న scales కంటె నేటి బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షాన ఉన్న పేకమిటీ నిర్ణయించిన scales of pay తక్కువగా ఉన్నాయి. Cost of living 400 points పెరిగిందని వారే ఒప్పుకున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అది ఎట్లా తగ్గిందో చెప్పండి.

శ్రీ పి. నరసింగరావు : తెలంగాణాలో ఇదివరకు Middle untrained teachers కు 41 నుంచి 54 రూపాయలవరకు ఉన్నది. Revised ప్రకారం 26 నుంచి 40 రూపాయలవరకు ఉన్నది. ఇది తగ్గించడమో, హెచ్చించటమో తెలుస్తూనే ఉన్నది. ఇక Middle trained teachers కు 54-98½ ఉండేదానిని 30-60 చేశారు. ఈవిధంగా lower scales లోనే తెలంగాణాలో దాదాపు 11 వేల మంది teachers కు జీతాల స్కేళ్ళు తగ్గించబడినాయి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : రూ 54-98½ లు అన్నదానిని రూలు 45-120 చేయబడినదని సభ్యులు గమనించాలి.

శ్రీ పి. నరసింగరావు : రూ 54-98½ లు అన్న దానికి కాదు. 81 ఉన్న దానిని 45 నుంచి ప్రారంభించారు. రూ. 61 నుంచి 180 వరకు ఉన్నదానిని రూ. 45 నుంచి ప్రారంభించి 120 రూపాయలు చేశారు. వారు చెప్పేదికూడా నిజమే. పీటిని ప్రస్తుతపు figures తో పోల్చిచూస్తే స్కేళ్ళు తగ్గినాయని యీ సందర్భంలోనే మీదృష్టికి తెస్తున్నాను. మొత్తం N. G. O. ల కందరికి కలిపి దాదాపు 4 కోట్లరూపాయలు ఖర్చుఅవుతున్నదని ప్రభుత్వం చెబుతున్నది. మొత్తం ఉద్యోగులంతా కలిసి 2 లక్షలమందివున్నారు. నిజంగా 4 కోట్లు రూపాయలు వారికి ఇచ్చినట్లైతే మనిషి ఒక్కింటికి రు లు. 20/- చొప్పున increase కావలసి యున్నది. తక్కువస్కేలువారికి తక్కువ ఎక్కువస్కేలువారికి ఎక్కువ—ఏ విధంగా grades నిర్ణయించినప్పటికీ ప్రతివానికి ఎక్కువ జీతం వచ్చే అవకాశం ఉన్నది. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో teachers work out చేసిన figures ప్రకారం బ్రహ్మానందరెడ్డిగారి కమిటీ సిఫార్సుల ప్రకారం 1,64,000 రూపాయల savings వుంటుంది. మొత్తం రెండులక్షలమంది N. G. O. లు కూడ కొత్త pay scales ను opt చేసుకొన్నాగాని ప్రభుత్వానికి 1½ కోట్ల రూపాయలకన్నా ఎక్కువ ఖర్చుకాదని రుజువవుతున్నది. వీరు యిప్పుడు నిర్ణయించిన scales లో చాలా anomalies ఉన్నాయి. First grade stenographer కు ఇచ్చేది—అది తెలంగాణా గ్రేడుకాబట్టి, వారు 15 మందో 16 మందో వున్నారు కాబట్టి దానిని personal pay గానే treat చేయాలనివున్నది. అయితే వారికి promotions ఇవ్వవలెనా వద్దా అనేది ఒక సమస్య. Personal pay గా treat చేసినట్లయితే promotion ఇవ్వాలి. Promotion వస్తే కొత్త scale తీసుకోవచ్చు. Promotion రాకపోతే పిల్లిగడ్డకూడా ఎక్కువవచ్చే అవకాశం లేదు. ఇలాంటి anomalies ఎన్నోవున్నాయి. రెండు, మూడుసంవత్సరాల service ఉండే కొన్నికొన్ని grades లో increments వచ్చే అవకాశం ఉన్నది.

ఇంతకంటే ఎక్కువ సర్వీసు ఉన్నవారికి మాసం 1కి 15 రూపాయలు తగ్గే ప్రమాదం వున్నది. ఏ principles మీద యీ scales ను నిర్ధారించవలసియున్నదో తెల్పేందుకు [illegible] ప్రభుత్వం యిందులో ఉండే anomalies ను తొలగించు దానికి ప్రయత్నం చేయకుండా unhelpful attitude చూపుతున్నది. N. G. Os తో మాట్లాడి వారిని convince చేయవలసిన అవసరం ఉన్నది. [illegible] కోట్ల రూపాయలు N. G. O. ల జీతాలకోసం ఖర్చు చేస్తున్నా [illegible] చిత్తశుద్ధివున్నట్లయితే—ఇంతకంటె ఎక్కువ commit [illegible] కోటితోనే N G O's నందరిని satisfy చేయగలమనే విశ్వాసం నాకు గట్టిగా ఉన్నది. వారి demands ను [illegible] meet [illegible] అందులోని anomalies ను తొలగించి, ఉద్యోగులను తృప్తిపరచడానికి ప్రయత్నించకపోవడం విచారకరము. వారినిప్పుడు ఎందుకిలానో సమ్మె విరమించుకోవడం జరిగింది. ప్రభుత్వం యీసందర్భంలో prestige కోసం ఆలోచించకుండా తగు విధంగా పనిచేయాలి. ప్రణాళికకాలంలో అసంతృప్తితో వున్న ఉద్యోగులను పెట్టుకొని మన కార్యక్రమాన్ని ఏమాత్రం కూడ ముందుకు తీసుకుపోలేము. దేశక్షేమం కోసం వారిని తృప్తిపరచవలసియున్నది. తృప్తిపరచగలిగిన నాడే మనం తలపెట్టిన ఏకార్యక్రమాన్నైనా పూర్తి చేసుకోగలము. లేకపోతే సాధ్యపడదు. గతమూడు నాలుగు సంవత్సరాలనుంచి మన కార్యక్రమాలలో short-fall కనబడుతున్నది. ఉద్యోగులను ఇప్పటికైనా తృప్తిపరచకపోతే ఆ short-falls ఇంకా ఎక్కువ అవుతాయి. Un-helpful attitude ను విరమించి సానుభూతిలో వారి సమస్యలను ఆలోచించాలి. ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి తగున్యాయం కలుగచేయాలని మీద్వారా మంత్రివర్గాన్ని కోరుతూ నేను సెలవుతీసుకుంటున్నాను.

BUDGET FOR 1959-60 — REVISION OF THE ORDER OF DEMANDS FOR GRANTS:

Sri N. Sanjeeva Reddy: Sir I beg to move:

"That under rule 32 of the Assembly Rules the Demands for Grants for the year 1959-60 be taken in the following order:

Demand.	*Date & Time.*
X - Heads of State, Ministers and Head quarters staff.	2-3-1959 & 3-3-1959.
XVIII - Medical. XIX - Public Health. XL - Capital Outlay on improvement of Public Health.	4-3-1959.

XXIV -	Industries	
XLII -	Capital Outlay on Industrial Development (Road Transport Corporation).	5-3-1959
XXV -	Other Miscellaneous Departments	6-3-1959.
XXXV -	Local Administration.	9-3-1959.
I -	Land Revenue	
II -	Excise Department	10-3-1959 and 11-3-1959.
XII -	District Administration & Miscellaneous	
IV -	Forest Department.	
XX -	Agriculture	
XXXVIII -	Capital Outlay on Forests	
XLI -	Capital Outlay on Schemes of Agricultural Improvements & Research.	12-3-1959.
XLVIII -	Capital Outlay on Schemes of Government Trading.	
VII -	Sales Tax Administration.	
VIII -	Other Taxes and Duties Administration.	13-3-1959.
XXXIV -	Miscellaneous.	
XLI -	Loans & Advances by the State Government.	
XVII -	Education.	14-3-1959.
XXVI -	Welfare of Scheduled Tribes; Castes.	16-3-1959 and 17-3-1959.
IX -	Irrigation.	
XXXIX -	Capital Outlay on Irrigation	18-3-1959 and 19-3-1959.
XLIII -	Capital Outlay on Multi-purpose River Schemes:	
XXVIII -	Electricity.	
XLV -	Capital Outlay on Electricity Schemes.	20-3-1959.
XXIII -	Co-operation.	21-3-1959.
XLVI -	Other State Works.	

XXVII -	Civil Works,	26-3-1959.
XLIV -	Capital Outlay on Civil Works,	
XXXVI -	Community Development Projects, National Extension Service and Local Development Works	26-3-1959 (4 hours in the evening) 28-3-1959 (2 hours in the morning)
XV -	Police	28-3-1959 (2 hours.)

and the remaining Demands will be taken up for discussion in the order given in the Notice of the list of Demands dated 19-2-1959 already circulated, excluding the Demands mentioned above."

Mr. Speaker : Motion moved.

(*Pause*)

Mr. Speaker : The question is.

"That under rule 32 of the Assembly Rules the Demands for Grants for the year 1959-60 be taken in the following order .

	Demand.	*Date & Time.*
X -	Heads of State, Ministers and Head-quarters staff.	2-3-1959 and 3-3-1959.
XVIII -	Medical.	4-3-1959.
XIX -	Public Health.	
XL -	Capital Outlay on improvement of Public Health.	
XXIV -	Industries.	5-3-1959.
XLII -	Capital Outlay on Industrial Development (Road Transport Corporation).	
XXV -	Other Miscellaneous Departments.	6-3-1959.
XXXV -	Local Administration	9-3-1959.
I -	Land Revenue.	10-3-1959 and 11-3-1959.
II -	Excise Department.	
XII -	District Administration & Miscellaneous	

IV - Forest Department. XX - Agriculture XXXVIII - Capital Outlay on Forests XLI - Capital Outlay on Schemes of Agricultural Improvements & Research XLVIII - Capital Outlay on Schemes of Government Trading	12-3-1959
VII - Sales Tax Administration VIII - Other Taxes and Duties Administration. XXXIV - Miscellaneous XLI - Loans & Advances by the State Government.	13-3-1959.
XVII - Education.	14-3-1959.
XXVI - Welfare of Scheduled Tribes, Castes.	16-3-1959 and 17-3-1959.
IX - Irrigation. XXXIX - Capital Outlay on Irrigation XLIII - Capital Outlay on Multi-purpose River Schemes.	18-3-1959 and 19-3-1959.
XXVIII - Electricity. XLV - Capital Outlay on Electricity Schemes.	20-3-1959.
XXIII - Co-operation. XLVI - Other State Works.	21-3-1959
XXVII - Civil Works. XLIV - Capital Outlay on Civil Works.	26-3-1959.
XXXVI - Community Development Projects, National Extension Service and Local Development Works.	26-3-1959 (4hours in the evening) 28-3-1959 (2hours in the morning)
XV - Police.	28-3-1959 (2 hours.)

and the remaining Demands will be taken up for discussion in the order given in the Notice of the list of Demands dated 19-2-1959 already circulated, excluding the Demands mentioned above."

The motion was adopted.

GENERAL DISCUSSION ON THE BUDGET FOR 1959-60 (Contd.)

శ్రీ ఎస్. సంజీవరెడ్డి : నేను మాట్లాడిన తర్వాత రాజ నారాయణశెట్టి గారు మాట్లాడుతారు కదా.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : వారు ఎక్కువ మాట్లాడేది వుండదు ఇదివరకే మాటాడారు కనుక ఇప్పుడు ఎక్కువ మాట్లాడ తలుచుకుంటాను.

మిస్టర్ స్పీకర్ : ప్రతి దానికి whips అంటూ లేచి ఏదో చెప్పబోతారు. The Leader is there. ఏదో చీటీ పంపడము తప్ప whips నాతో మాట్లాడడానికి వీలులేదు. వెంకటేశ్వర్లుగారూ, మీరిప్పుడు మాట్లాడుతారా?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ముఖ్యమంత్రి గారి important speech ఉంటుంది. కనుక వారు మాట్లాడిన తర్వాత మాట్లాడ డానికి వీలు వుంటుంది.

మిస్టర్ స్పీకర్ : తర్వాతనే కానివ్వండి ముందు మిగిలిన వారిని పిలుస్తాను.

శ్రీ ఆర్. జగన్నాథమ్ (చోడవరం) : అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును సమర్థిస్తూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని గురించి కొన్ని సూచనలు ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ముఖ్యంగా విశాఖపట్టణము జిల్లా శ్రీకాకుళం జిల్లా చాల వెనుకబడిన ప్రాంతాలని ప్రభుత్వానికి తెలుసు. కాని ఇటీవల వచ్చిన వరదలవల్ల ఆ ప్రాంతములో వున్న రహదారీ సౌకర్యాలు పూర్తిగా పాడైపోయినవి. గ్రామాల అభివృద్ధికి విద్య, వైద్యం, వ్యాపారము మొదలైన వాటికి రోడ్లు అవసరము. అందులోను జిల్లా-బోర్డు రోడ్లు పూర్తిగా పాడైపోయి రాకపోకల సౌకర్యాలకు అనుకూలంగా లేక అటుయిటు బండ్లు పోవడానికి వీలులేని పరిస్థితిలో వున్నవి. అవి అట్లుండగా యీ వరదల బీభత్సమువల్ల భూములు సేద్యానికి కూడా పనికి రాకుండా పోయినవి. చెరువులు తెగి, నీటి కాల్వల గట్లు తెగి నీటి వనరులు పాడైనందువల్ల రైతులు చాల కష్టనష్టాలకు గురియై పన్నులు కూడా కట్టుకోలేని

స్థితిలో వున్న సంగతి తెలుసును ఈ మధ్యనే మన ప్రభుత్వ ఉద్యోగస్థులు మన పెంచుయిల ఆ ప్రాంతములో సంచారము చేసిన సందర్భములో శృంగవరపుకోట తాలూకా ప్రజలు శారదానదికి reservoir కట్టినట్లైతే వారి దారిద్ర్యము తొలగునని మెమోరాండము ద్వారా తెలుపుకొన్నారు కాని దానిని గురించి బడ్జెట్లో ఏమీ కన్పించనందున నేను చాల విచారిస్తున్నాను. తరువాత ఆ ప్రాంతములో పరిశ్రమలు కూడా లేవు. ఆ ప్రాంతములోని పల్లె ప్రజలు వ్యవసాయముండే రోజులలో వ్యవసాయము చేసుకొని మిగిలిన రోజులలో ఇతర వృత్తులు చేసుకొనుట వలన చాల బాధలు పడుచు వున్న ప్రభుత్వానికి తెలుసు. మొన్న పెదపెట్టపల్లి చోడవరం తాలూకాలోను, అనకాపల్లి తాలూకాలోను ఎలమంచిలి తాలూకాలోను చాల నష్టము జరిగిన సంగతి ప్రభుత్వానికి తెలుసు. ఇటువంటి యీ శారదా రిజర్వాయరు కట్టుటవలన ఆయా పల్లెలు [illegible] నదుల గండి తగ్గి ఆ మెట్ట ప్రాంతములోని [illegible] ఎకరాలకు నీరు పారుటకు అవకాశమున్నది. కాబట్టి యీ రిజర్వాయరు నిర్మాణము కూడ చేసిన ఎడల ఆ ప్రాంతములోని ప్రజల కొరతలు నెరవేరుటయే కాకుండా ఆ ప్రాంతములో దారిద్ర్యాన్ని పోగొట్టి అధికాహారోత్పత్తిని సాధించుటకు కూడ అవకాశముంటుంది కనుక ఆ పనిని శీఘ్రంగా ప్రభుత్వము నెరవేరుస్తుందని నేను ఆశిస్తున్నాను. తర్వాత ఆ ప్రాంతములో విద్యుచ్ఛక్తి సరఫరా ఏ మాత్రము [illegible] కలుగ లేదు. తాలూకా Headquarters లోను దాని చుట్టు ప్రక్కలున్న రెండు మూడు గ్రామాలలో తప్ప మూడు వందల గ్రామాలలోటి వుండిన ఎక్కాలము: తాలూకా ఇప్పటికి ఏ ఇతర గ్రామములో ఇప్ప మిగిలిన గ్రామాలలో లేనందున అక్కడి ప్రజల వ్యవసాయము దెబ్బతినుచున్నది. కాబట్టి ఆ మెట్ట ప్రాంతానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయించవలసినదని కోరుచున్నాను. ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకున్నా ఇప్పటికీ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో నైనా ఏమీ సూచించినట్లు కన్పించడములేదు. తర్వాత చోడవరం తాలూకా చాల పెద్దది అగుట చేత దానిని రెండు డివిజన్లుగా చేస్తే అక్కడున్న ప్రజలకు ఆ తాలూకా Head-quarters కు పోవుటకు చాల సులభంగా వుండును. చోడవరం తాలూకాలో Agency ని ఒక తాలూకా గాను మిగిలిన దానిని ఆ చోడవరం తాలూకా గాను చేయడమువల్ల అక్కడి ప్రజలకు తాలూకా Headquarters అందుబాటులో వుంటుంది. నాకీ అవకాశమిచ్చినందుకు అధ్యక్షులవారికి అభివందనాలు చెప్పుచూ విరమించుచున్నాను.

*శ్రీ యస్. రామచంద్రారెడ్డి (డోర్నకల్): అధ్యక్షా, ఆర్థికశాఖామాత్యులు ప్రతిపాదించిన యీ budget ను పూర్తిగా సమర్థిస్తూ తమ ద్వారా కొన్ని సూచనలు చేయ దలచుకొన్నాను. గత రెండు సంవత్సరాల క్రితము ప్రవేశ పెట్టిన Budget కునూ నేడు ప్రవేశ పెట్టిన Budget కునూ చాల తేడా వున్నది. యీ

రెండు సంవత్సరాలలో మనము చాల అభివృద్ధి గాంచాము. Budget ను విస్పష్టముగాను విశదముగాను ప్రతిపాదించినందుకు ఆర్థికశాఖామాత్యుని నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఈ రెండు సంవత్సరాలలో అన్ని రంగాలలోను - పరిపాలనా యంత్రమును సమీకరించడములో నైతేనేమి, శాసనముల సమన్వయము చేయడములో నైతేనేమి సిబ్బందికి ఒక సమానమైన స్కేలును నిర్ణయించడములో నైతేనేమి యీ విధంగా మార్పులు తీసుకొచ్చినందులకు ప్రభుత్వము వారిని అభినందించవలసి యున్నది. యీ ప్రాజెక్టుల విషయంలో - పోచంపాడు ప్రాజెక్టు విషయంలో నైతేనేమి, నాగార్జునసాగర ప్రాజెక్టు విషయంలో నైతేనేమి వాటికి కొంత సొమ్ము ఇంతకు ముందు కేటాయించినందులకు అభినందించవలసి యున్నది. కాని యీ పోచంపాడ ప్రాజెక్టును మధ్యరకము ప్రాజెక్టుగా ప్రతిపాదించి యీ రెండవ పంచవర్ష ప్రణాళికలోనే పని చేయుటకు కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపిస్తామని చెప్పినారు. దీనిని గురించి కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. తెలంగాణా ప్రాంతము చాల వెనుకబడిన ప్రాంతము. యీ పోచంపాడు ప్రాజెక్టువల్ల 3 జిల్లాలకు ఉపయోగం వచ్చునన్నారు. కాని దీనిని మధ్యరకపు ప్రాజెక్టుగా ఏర్పాటు చేసినట్లయితే యీ 3 జిల్లాలకు ఏమి సౌకర్యము కల్గదేమోనని అనుమానంగా వున్నది. కాబట్టి దానిని పెద్ద రకపు ప్రాజెక్టుగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను. తర్వాత యీ Hydro-Electric scheme విషయంలోనైతే మనము శ్రీశైలంలో ఎట్లు చేస్తున్నారో ఆ మాదిరిగానే తెలంగాణాలోని ఇచ్చంపల్లి Hydro-Electric project కు కూడా కొంత కేటాయింపు చేసి దానిని start చేసినట్లయితే తెలంగాణా ప్రాంతములో దీనివల్ల పంటలను ఎక్కువగా పండించుటకు అవకాశముంటుంది.

కొత్తగూడెంలోగాని రామగుండంలో గాని Fertiliser factory ఏర్పాటు చేయనున్నట్లు చెప్పినందుకు అభినందిస్తున్నాను. దీనికి కేటాయించిన మొత్తము చాల తక్కువగా వున్నది. కనుక ఈ మొత్తము ఇంకా పెంచవలయునని, ఈ సంవత్సరమే ఈ Fertiliser factory ని ప్రారంభించవలెనని కోరుతున్నాను. ఇక N. G. O. ల విషయము చూస్తూనే వున్నాము. ప్రభుత్వము వారికొరకు ఎన్ని అభివృద్ధి పనులు చేస్తున్నప్పటికీ ప్రతి పక్షముల వారి వాగ్ధోరణిలో ఏమీ మార్పు కనపడనందుకు విచారించవలసి వస్తున్నది. గత రెండు సంవత్సరాలుగా ఏ ధోరణిలో మాట్లాడినారో ఇప్పుడు అదే ధోరణిలో మాట్లాడుతున్నారు. ఈ సంవత్సరము బడ్జెటు చాల గట్టి పునాదులతో కూడివున్నది. ప్రతిపక్షనాయకుని ఆమోదముతో N. G. O. ల కొరకు మంచి చేసినా ఈ ఆక్షేపణలను వినవస్తున్నందుకు విచారించవలసివస్తోంది. ఈ విధముగా రాజకీయ పద్ధతులను అనుసరించడము మంచిది కాదని నా ఉద్దేశ్యము. వారికి కొన్ని నష్టములు కలిగి వుండవచ్చు ఈ నష్టాలను

సరి చేసుకొనడానికి proper channels ద్వారా ప్రయత్నము చేయవలెను కాని వారిని రెచ్చగొట్టి ఈ విధమైన అక్రమ చర్యలకు ప్రోత్సహించుట న్యాయముగాదు. ఆహార పదార్థముల ధరలు రోజు రోజుకు పెరుగుచున్నవి. రైతులకు కావలసిన ఎరువు కాని పనిముట్లు గాని వారికి అందుతున్నవా లేదా అని చూడడములేదు రైతులకు తగిన సౌకర్యములు కలుగ చేయవలెనని నా మనవి ఈ మధ్యనే ఆంధ్ర జిల్లాలతో పాటు తెలంగాణాలోని వరంగల్లు, నిజామాబాద్ జిల్లాలలో ఇతర ప్రాంత ఎక్కువ ధరలు వుండ కూడదని ఒక నిబంధన చేశారు ఇది అన్ని జిల్లాలకు వర్తింపచేసిన బాగుంటుంది Surplus areas లోనే కాకుండా యితర జిల్లాలకు కూడ వర్తింపచేయాలి రైతులు ఇతర జిల్లాలకు అమ్మం. కరీంనగర్ జిల్లాలకు పోయి అమ్ముకొంటున్నారు. ఈ ధరలను uniform గా వుండుటకు గాను అన్ని జిల్లాలకు వర్తింపచేయవలయును. దీనిని సవరించాలని మనవి చేస్తున్నాను. అధికార వికేంద్రీకరణ కొరకు పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు ప్రవేశ పెట్టుచున్నందుకు అభినందించవలసివున్నది. ఈ బడ్జెటులో land reforms విషయము ఒక ముక్క కూడ లేనందుకు విచారించవలసి వస్తోంది హైదరాబాద్ ప్రభుత్వము ఆలోచించిన రీతిలో ఆలోచించవలెను ఆంధ్రకు వేరుగా సమిష్టిగా నిర్ణయించాలి తెలంగాణాకు వేరుగా నిర్ణయించాలి ఇతర రంగాలలో సమన్వయము చేయాలని అనుకొంటూ ఈ భూసంస్కరణల విషయములో ప్రత్యేక వైఖరిని అవలంబించుట న్యాయము కాదని మీ ద్వారా మనవి చేస్తున్నాను 3600 రూ॥ పరిమితి పెటవలెనా లేక 5400 రూ॥ల గరిష్ట ఆదాయమునకు పరిమితి పెట్టవలెనా. exemptions ఏమి వుండవలెను అని గాక రెండు ప్రాంతాలకు ఒకే విధముగా పెట్టవలయును. ఇక ఈ బడ్జెటులో Village Officers ను గురించి ప్రత్యేకంగా ఏమీలేదు ఆంధ్రలో వేరుగా, తెలంగాణాలో వేరుగా వుంది తెలంగాణాలో వున్నటువంటి పద్ధతిని తీసివేసి దానికి మార్పు తీసికొని రావాలి. ఇక corruption lower caders లో ఎక్కువగా వుందని, ప్రభుత్వము ఏమీ చర్యలు తీసుకోడము లేదని ఉపన్యాసములు చేయుట ప్రతి పక్షమువారి అభ్యాసమైపోయింది. ఇది ఒక్క ప్రభుత్వము యొక్క బాధ్యతే కాదు సంఘముల బాధ్యతలు ఎక్కువ అగుచున్నవి ఈ అవినీతిని, లంచగొండి తనమును సంఘ పరముగా అరికట్టుటకు తోడ్పడవలయును Anti-Corruption Committee లను జిల్లా స్థాయిలో ఏర్పాటు చేస్తే బాగుంటుంది ఇక వీరా సొసైటీలు ఏర్పాటు చేయడములో ప్రభుత్వము అన్యాయము చేస్తున్నది అని అంటున్నారు. లోగడ ప్రభుత్వములో ఉండిన వారు వీటిని ఏ విధంగా నడిపించారో వారిని ఒకసారి ఆలోచించుకోమని, ఆ విషయము మరచిపోకూడదని చెప్పుతూ ఈ అవకాశము ఇచ్చినందుకు అభినందిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట): On a point of information, Sir, Non-Gazetted Officers పనిలోనికి వచ్చుటకు తాము ఎటువంటి షరతులు ఇవ్వలేదని అధికారరీత్యా ఒక ప్రకటన పత్రికలో వెలువడింది. అధికారరీత్యా హామీ ఇచ్చుటవలన తాము ఈ పనివిరమణ పుద్యమాన్ని విరమించినట్లు వారు చెప్త తున్నారు ఈ విషయాన్ని ఆర్థికమంత్రిగారు clarify చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ . వారు హామీయిచ్చినా, యివ్వకపోయినా ఏమిచేస్తాము? ఇచ్చినారని వారంటున్నారు, ఇవ్వలేదని వీరు అంటున్నారు. తరువాత ముఖ్యమంత్రి గారు మాట్లాడుతారు. ఇప్పుడు చెప్పవలసిన అవసరమేమీలేదు.

*శ్రీ యస్. కె. వి కృష్ణావతారం (తాడేపల్లిగూడెం—జనరల్): అధ్యక్షా, Pay committee report గురించి చర్చ వెరేవుందా? ఇది అంతాకలిపేనా?

మిస్టర్ స్పీకర్ : Pay కమిటీ విషయముముఖ్యము. మీకు పది నిముషాలు టైము ఇస్తున్నాను. ఏమిచెప్పినా నాకు సంబంధంలేదు.

శ్రీ యస్.కె వి. కృష్ణావతారం అధ్యక్షా, ప్రభుత్వం కొన్ని హామీలు ఇచ్చిన మీదట N. G. O. లు, ఉపాధ్యాయులు, quit work day విరమించడము జరిగిందని తెలిసింది. అందుకు అందరము చాలసంతోషించాము. కాని యివాళ పత్రికలో చూస్తే భిన్నాభిప్రాయాలు వచ్చినవి. పునః పరిశీలనచేస్తామని చెప్పినమీదట దానిలోగల లోపాలను సరిదిద్దుకుంటామని చెప్పినమీదట వారు విరమించినారని చూచి చాల సంతోషించినాము. కానీ వారు చెప్పిన statement, ప్రభుత్వం తరఫున ఈ రోజున పత్రికలలో వచ్చిన statement చాలా పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. ఇటువంటి భిన్నాభిప్రాయాలురావడం మాకు చాలా unhappiness ను కల్గించింది. తక్కువ జీతాలు పొందుతున్న ప్రభుత్వోద్యోగులు - N.G.Oలు. ఉపాధ్యాయులు— పరిపాలనకు వెన్నెముకవంటివారు. వీరి Pay structure 1947—48 సంవత్స రాలలో పరిశీలించబడింది. ఈ పదకొండు ఏళ్ళలోను వారి Pay structure revise చేయబడలేదు. ఈ మధ్యకాలంలో cost of living చాలా పెరిగి పోయింది. ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. వారు చాలా ఇబ్బందులు పడు తున్నారు. పే కమిటీ రికమండేషన్సులో చాలా లోపాలు ఉన్నవని ముఖ్యమంత్రి గారు అంగీకరించినట్లు ఈ వేళ పత్రికలలో వచ్చింది. లోపాలు ఉన్నట్లు అంగీక రించినకూడా, వారి సమస్యలను సానుభూతితో చూడకపోవడం చాలా విచారకరమైన విషయం.

1947 లో అప్పటి cost of living ను 251 pointsగా తీసుకొని, మూడ్లొ అంతకం. పరిస్థితులు తక్కువది, ధాన్యం ధరలు ఎక్కువఅయి, ధరలన్నీ తగ్గి

పోతాయనే ప్రాతిపదికమీద cost of living ను 165 points దగ్గర తీసుకొని, అప్పటి pay structure లో కొన్ని revisions తీసుకొని వచ్చారు. కాని పరిస్థితులలో మార్పు ఏమీ రాలేదు. రాను రాను జీవితావసరవస్తువుల ధరలన్నీ మిన్ను ముట్టిపోయాయి. N.G.Os., Teachers మరియు తక్కువ జీతాలవారి పరిస్థితులు చాలా దుర్భరం కాజొచ్చాయి. వారి జీవితాలు గడపడమే కష్టమైనది. ఆ పరిస్థితులలో వారు ఎన్నో పర్యాయాలు ప్రభుత్వానికి మొరపెట్టుకోగా, ఆఖరుకు 1958 మే నెలలో పే కమిటీని వేయడమైనది. 7-8 మాసాల తర్వాత వారి report రావడం జరిగింది. Fundamental approach to the problem అనే దానిలోనే చాలా పొరపాటు జరిగింది. ఈ రోజుల్లోనే లేబర్-మేనేజిమెంటు సిద్ధాంతాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరిస్తున్నాయి. పే కమిటీలో N.G.Oల ప్రతినిధులను వేయకపోవడంవల్ల, ఈ లోపాలన్నీ రావడానికి ముఖ్యకారణమైనది. వారి ప్రతినిధులే గనుక అందులో ఉంటే ప్రతి specific case లోను ఉన్న implications చెప్పుకోడానికి అవకాశం ఉండేది. ఆ అవకాశం వారికి లేకపోయింది. పే కమిటీ సిఫార్సులు వచ్చాయి. వాటిని ప్రభుత్వం వెంటనే ప్రచురించకుండా, కొంత time వేచి ఉంచి, వానిపైన వచ్చే reactions ఎట్లా ఉంటాయో తెలిసికోకుండా వ్యవహరించడంవల్ల ఈ దుష్పరిణామాలన్నీ రావడం జరిగింది. ప్రభుత్వం కొంత కాలంవరకు వేచి ఉంటే, ప్రభుత్వ ఉద్యోగులు, press ద్వారా నివేదికలద్వారా, మెమోరాండముల ద్వారా తమ ఇబ్బందులను తెలియజేసుకొని ఉండేవారు. అప్పుడు ప్రభుత్వం వాటన్నిటిని పరిశీలించి, తాను చేసిన తప్పులను దిద్దుకోవడానికి చాలా అవకాశం ఉండేది. కనీసం పే కమిటీ సిఫార్సులను శాసనసభ ముందు చర్చకు పెట్టి ఉంటే, ఉద్యోగస్థులు తమ ఇబ్బందులను శాసనసభ్యుల ముందు పెట్టడానికైనా అవకాశం ఉండేది. ఈ విధంగా కూడా ప్రభుత్వం చేయలేదు. వారు ఎన్నో ప్రయత్నాలు చేసి, విఫలులై, పే కమిటీ సిఫార్సులు తిరుగులేనివని ప్రభుత్వంవారు చెప్పడంచేత, ఫిబ్రవరి 1న తేదీన D. Day celebrate చేసుకొన్నారు. రాష్ట్రం మొత్తంమీద వారు అనేక సభలు జరిపారు. వాటిలో 115 మంది ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొని, వారియొక్క "గ్రీవెన్సెస్" న్యాయమైనవని బలపరచడం జరిగింది. ఇన్ని జరిగిన తరువాత కూడా ప్రభుత్వం వాటిని పునఃపరిశీలించక, వారిపై ఎన్నో వార్నింగ్సు తెచ్చి, బెదిరించి, తరువాత ఒక G.O. ను pass చేశారు. ఉద్యోగస్థులు ఎవరూ బహిరంగ సభలకు హాజరుకాకూడదని, వారే కాకుండా వారిబంధువులుకూడా ఏవిధమైన బహిరంగసభలలోను పాల్గొనకూడదని. వారి Association యొక్క recognition రద్దుచేస్తామని బెదిరించుటచే, హైకోర్టులో వారిచేత "రిట్" వేయించవలసినస్థితికి దిగజారింది ప్రభుత్వం ఈనాడు. వారు శాంతియుతంగా, రాజ్యాంగబద్ధంగా తమకు జరిగిన అన్యాయాలకు అసమ్మతి తెలుపుతూ అధికారులకు ఒకరోజు సెలవు పెడతామంటే; దానిని break of service గా

నేస్తామని ప్రభుత్వం బెదిరిస్తోంది. ప్రభుత్వం ఈవిధంగా చేయడం చాలా శోచనీయం. పేకమిటీ సిఫార్సులు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు తమయొక్క న్యాయమైన కోర్కెలను minimum demand అనే పుస్తకంలో చక్కగా తెలియజేశారు. Pay scales, house rent, city allowance మొదలైన అన్ని విషయాలలోను చాలా లోపాలు ఉన్నాయని, తమకు అన్యాయం జరిగిందని, ప్రభుత్వం నియమించిన పే కమిటీ సిఫార్సులను అమలు పరచడానికి రూ. 4 కోట్లు కావాలని వారు ఉదాహరణలతో సహా రుజువు చేస్తూ minimum demands పుస్తకంలో వివరించడం జరిగింది. ఈ విషయాలను రాష్ట్రం మొత్తం మీద వారు బహిరంగ సభలు పెట్టి ప్రజలకు తెలియజేస్తూ ఉంటే, ప్రభుత్వం వారికి ఎట్టి సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ, ఇంత నిరంకుశమైన ధోరణి అవలంబిస్తున్నదీ అంటే. ఇది ప్రజాప్రభుత్వమా ? లేక నియంతృత్వమైన ప్రభుత్వమా అనేది చెప్పవలసి ఉంటుంది. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలి. N. G. O's; ఉపాధ్యాయులు అంటున్న false prestige ని వదులుకోవాలని ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రిగారు చెప్పారు.

It is not a question of prestige, much less a question of false prestige. It is a question of one's living conditions and one's existence.

ఇలాంటి పరిస్థితులలో నిజంగా ప్రభుత్వం false prestige ను వదులుకోవాలి. N. G. O's కు, ప్రభుత్వానికి ఉన్న relationship, ఆ సంబంధము, ఇద్దరు కక్షిదారులు కోర్టుకుపోయి జడ్జిదగ్గర డిక్రీ పొందేటటువంటి పరిస్థితి కాదు. వారి సంబంధము భార్యా భర్తల సంబంధం అంతే సున్నితమైన సంబంధము. Hindu Marriage and Divorce Act ప్రకారం judicial separation, dissolution of marriage by decree of Court కలిగిన పొందవచ్చు. ఆ అవకాశం అక్కడ ఉన్నది. కాని ఈ relationship అటువంటిది కాదు. ఎప్పికేషన్ కు పంపించేటటువంటిది అసలే కాదు. ఈ సంబంధము చాల క్లిష్టమైన సున్నితమైన సంబంధము. False prestige కు పోకుండా ఒక round table దగ్గర కూర్చొని మీ యిబ్బందులు ఏమిటి అని face to face straight away గా తెలుసుకొని పరిష్కరించవలసినది. అలా చేయనందువల్లనే ఈ ఇబ్బందులు అన్నివచ్చినవి. కేవలం ప్రభుత్వం one way traffic అనుసరించడంవల్లనే ఈ యిబ్బందులు ఏర్పడినవని మనవి చేస్తున్నాను N. G. O's and Teachers are the backbone of the administration of the country. సానుభూతితో, న్యాయంగా వారికోరికలను మన్నించకపోతే, పే కమిషన్ లో ఉన్న లోటుపాట్లను సవరణలు చేసుకోకపోయినట్లయితే, ఈ ప్రభుత్వం.

ఆంధ్రప్రదేశ్ పరిపాలనాయంత్రాంగానికి, తీరని అపకారంచేసినవారు అవుతారు. You will be permanently harming and damaging the administration, for which Mr. Sanjeeva Reddy and his Government must take the entire responsibility for the evil consequences that are going to follow. (కరతాళధ్వనులు)

మిస్టర్ స్పీకర్ : ఆర్డర్, ఆర్డర్ ... ...

*శ్రీ బి. కేశవరెడ్డి (ఘనపూరు). ఉపన్యాసాలలో చప్పట్లు కొట్టడం అలవాటు అయినదే. అందుచేత ఆర్డర్, ఆర్డర్ అని తమరు అనవచ్చునా ?

మిస్టర్ స్పీకర్ : తెలియకపోతే, తమరు దయచేసి కూర్చోండి. ఊరికే ఆదేవనిగా చప్పట్లుకొట్టనిస్తానా ? సభయొక్క గౌరవం ఏమీచూడనక్కరలేదా ? పెద్దతెలిసినట్లుగా అనవసరంగా ఇంటర్‌ఫియర్ కాకండి.

*శ్రీ యన్. సంజీవరెడ్డి : అధ్యక్ష మహాశయా! తమరు చెప్పిన ప్రకారం నిన్న ఉదయమే మాట్లాడవలెనని అనుకొన్నాను. కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా మాత్రమే కాకుండా, ఈ యావత్తు సభానాయకుడుగా, బాధ్యతతో కొన్ని విషయాలు చెప్పదలచాను. కాని ప్రతిపక్షంవారు నిన్న సభలో లేక పోయినందువల్ల చెప్పడం మానివేశాను. కేవలం కాంగ్రెస్‌పార్టీ వారికే చెప్పేటట్లు అయితే మా పార్టీ మీటింగులోనే చెప్పుకోవచ్చు. అందుచేత నేను కోరిన ప్రకారం ఈ రోజున time యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఇప్పుడు నేను చెప్పబోయే విషయాలు ఏమి క్రొత్తవికావు. అయినప్పటికీ కొన్ని విషయాలు గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొని రాదలచాను. గడచిన రెండేండ్లుగా వీలైనప్పుడల్లా ప్రతి ముఖ్య విషయంలోను ప్రతిపక్ష సభ్యుల సహకారాన్ని కోరుతూ వచ్చాను. కొంతమంది మిత్రులు ఇది ఒక పార్టీ ప్రభుత్వంగా, ఒక గ్రూపుకు సంబంధించినదిగా తయారవుతోందని అన్నారు. ముఖ్యమైన విషయాలలో నేను వారితో సంప్రదించకుండా చేసినవిషయాలు ఏమీలేవు. తాలూకా, జిల్లా ప్లానింగు కమిటీలలో 'అందరూ కాంగ్రెస్ వారే ఉన్నారు. కమ్యూనిస్టులు లేరు' అని కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ప్రతిసారి, ప్రతి ఉపన్యాసంలో చెప్పడం జరుగుతున్నది. దానికి ప్లానింగు శాఖా మంత్రిగారు సమాధానం యిస్తారు. కాని రాష్ట్ర వ్యాప్తముగా ఒక ప్లానింగు కమిటి ఉన్నది. అందులో సభ్యులను ప్రభుత్వం నేరుగా నియమిస్తున్నది. ఆ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీలో ప్రముఖ కమ్యూనిస్టు సభ్యులను ప్రభుత్వం ఆహ్వానించడం చేసినది. 4, 5 గురు అందులో సభ్యులుగా ఉన్నారు. 40 మంది సభ్యులుగా ఉన్న కమ్యూనిస్టు పక్షం నుంచి 4, 5 గురి నేనా, అని అనవచ్చు. కాని ఈ సాధు అసెంబ్లీలో యింకా యితర ప్రతి పక్షాలు కూడ ఉన్నాయికదా! వారితో కూడ సంప్రదించు

వాలి వారిని కూడా కమిటీలలో సభ్యులుగా తీసుకోవాలి. అసలు ప్లానింగు కమిటీలలో ఏ ఒక్క విషయంపైన కూడ ఓటు తీసుకొని, నిర్ణయాలు తీసుకొన్న విషయం ఇంత వరకు ఒక్కటి కూడ లేదు. చర్చలు జరిపి, సంప్రదింపుల ద్వారానే నిర్ణయాలకు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. అన్ని పార్టీల వారితోను చర్చించే యింత వరకు పని చేసుకొంటూ వస్తున్నాము. అన్ని పార్టీల వారి సలహా సంప్రదింపులు తీసుకొంటూనే పని చేస్తున్నాము. ఈ నాడు మన శాసనసభలో ఒక్క కమ్యూనిస్టు పార్టీయే కాదు. ప్రతి పక్షంగా వ్యవహరిస్తున్నది— ఎన్. బి. రామకృష్ణరాజు గారి పార్టీ ఉన్నది. వారంతా పాత కాంగ్రెసు వారే కావచ్చు. దురదృష్టవశాత్తు నేడు కాంగ్రెస్ పార్టీలో వారు లేరు. వారు కాంగ్రెస్ పాలసీతో ఏకీభవిస్తున్నందులకు కాంగ్రెస్ తరఫున ఓటు చేస్తూ ఉండవచ్చు. కాని కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలతో వారికేమి సంబంధంలేదు. ఆ పార్టీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సమావేశాలలో పాల్గొనడం లేదు. అందుచేత వారిని కూడ ప్రతి పక్షంగానే భావించి ముఖ్యమైన సమస్యలు వచ్చినప్పుడు వారి సలహా సంప్రదింపులు కూడ పొందుతున్నాము. ఏకాసభ కమిటీలోగాని, భద్రాచలంబోటు ఎంక్వయిరీ కమిటిలోగాని వారిసేవ అవసరం అని వారి ఆధ్వర్యాన కమిటీలను ఏర్పాటు చేశాము.

అధ్యక్షా, ఈ సందర్భంలో ఒక్క విషయం మనవి చేయదలచుకున్నాను. ఏ రాష్ట్రంలో కూడ, ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడ చేయనటువంటి పనులను మనం ధైర్యంగా చేసుకొంటున్నామని మనవి చేస్తున్నాను. పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ ఉన్నది. దానికి అధ్యక్షులుగా సుందరయ్యగారిని కోరాము. అంతకుముందు సుందరయ్యగారు నాతో 'మమ్మల్ని ఎందుకు విశ్వసించరు' అని ఒక సందర్భంలో అన్నారు. "మిమ్మల్ని తప్పకుండా విశ్వసిస్తున్నాము. మీ యొక్క సేవ, మీ యొక్క సలహా ప్రభుత్వానికి కావాలి. కాబట్టి మీరు పబ్లిక్ అక్కౌంట్సు కమిటీకి అధ్యక్షులుగా ఉండండి. ఎక్కడెక్కడ ఏమిలోట్లు జరుగుతున్నవో ప్రభుత్వానికి తెలియ చేసినట్లయితే, వాటిని సవరిస్తాము" అని వారికి చెప్పాను. అధ్యక్షా! వారు కూడ దానితో ఏకీభవించి వారిని అధ్యక్షులుగా నియమించినాము. అలాగే Pay Committee విషయంలో కూడ జరిగినది. Pay Committee అన్నది ఒక కాంగ్రెస్ పార్టీకి సంబంధించినది కాదు. ఆ కమిటీ రికమెండేషన్సును అమలు జరపడానికి, డబ్బు తీసుకొని రావాలంటే, ఏ ఒక వ్యక్తి డబ్బు మనం యివ్వడంలేదు. ప్రజల డబ్బు ప్రభుత్వం డబ్బు దానికి యివ్వవలసి వస్తున్నది. ఈ వ్యవహారం అన్ని పార్టీలకు సంబంధించిన వ్యవహారం. ఈ పే కమిటీని వేసేముందు 2, 3 పర్యాయాలు N. G. O. లను కలుసుకొన్నాను. వారితో స్పష్టంగా నేను "మన డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ఉన్నాయి. ప్లానులో ఉన్నవి కొన్ని, లేనివి కొన్ని ఉన్నాయి. ఆ కార్యక్రమాలకు లోటు రాకుండా, చేతనైనంత సహాయం మీకు చేస్తాను. దీనికి మీరు

ఒప్పుకొన్నట్లయితే తప్పకుండా ఒక కమిటీని వేస్తాను" అని చెప్పాను. దానికి వారు ఒప్పుకున్నారు ఆ విధంగానే కమిటీని వేశాము. ఎవరో రిటైర్డు అయిన ఒక జడ్జిలాంటి వారిని సభ్యులుగా వేయకూడదా అని కొందరు అన్నారు. ప్రతిపక్ష నాయకుల మీద విశ్వాసం ఉంచి, వారిని సభ్యులుగా నియమిస్తే అంతకన్నా ఏమి కావాలి? ఒక ముఖ్యమైన కమిటీలో, ప్రతిపక్ష నాయకులు వంటి వారికి స్థానం యిచ్చినదంటే, ప్రభుత్వం ఎంత సాహసించినదో ఆలోచించమని గౌరవ సభ్యులను కోరుతున్నాను. సుందరయ్యగారు ఆ కమిటీలో నియమంగా ప్రవర్తించలేదు. ప్రతి విషయాన్ని వారి పక్షం వారితో, సంప్రదిస్తూనే పనిచేశారు. ఆ కమిటీలో చాల కష్టపడి పనిచేశారు సుందరయ్యగారు. ఇలాంటి ముఖ్యమైన సందర్భాలు వచ్చినప్పుడు ప్రతి పక్షాలతో సంప్రదిస్తూనే వచ్చాము ఏదో కాంగ్రెస్ వాళ్లలో గాని, లేక కాంగ్రెస్‌లో సంజీవరెడ్డి గ్రూపుకు చెందినటువంటి వారితోగాని, కమిటీలను నింపకుండా, 302 సభ్యుల సహకారాన్ని, పార్టీ ప్రమేయం లేకుండా పొందడానికి ప్రయత్నిస్తూనే వచ్చాము, ఇటువంటి ప్రజా సమస్యలను, రాజకీయాలకు ముడి పెట్టరాదదు రాజకీయంగా మనం దెబ్బలాడుకోవచ్చు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాము కాబట్టి, ఎన్నికలలోకి పోవలసివస్తుంది. అక్కడ ఎన్ని అయినా తిట్టుకోవచ్చు కాని, రాష్ట్ర ప్రజానీకానికి రాష్ట్ర శ్రేయస్సుకు సంబంధించిన కార్యక్రమాలలో అభిప్రాయ భేదాలు పెట్టుకోవడం మంచిదికాదు. అటువంటి సమస్యల పరిష్కారంలో, తగవులు పెట్టుకోవాలనే అభిలాష కూడ నాకు లేదు. ముఖ్యమైన సమస్యలలో అన్ని పార్టీల వారి సహకారాన్ని నేను కోరుతున్నాను. ఎవరైనా సలహా ఇస్తామంటే నేను దాని నెన్నడూ నిరాకరించలేదు. కాంగ్రెసు పార్టీవారు కానివ్వండి, ఇతర పార్టీల వారు కానివ్వండి ఏ సమస్య వచ్చినప్పటికిని ఇక్కడ అసెంబ్లీలోనూ, ఆఫీసులోనూ ఇంటివద్ద కూడా నన్ను చూస్తూనే ఉన్నారు, మాట్లాడుతూనే ఉన్నారు. ఐతే ఎవరైనా పార్టీవారు సహకారంచేసి మా కార్యక్రమానికి అంగీకరించిన తరువాత కూడా రివర్సుగేర్ వేసి వ్యతిరేకత వెల్లడించినట్లయితే ఏమిచేయాలి? పాపమంతా మీరేచేశారు అని ఆ పార్టీవారు మమ్మల్ని నిందించినట్లయితే యీ సహకారంవల్ల ఏదైనా ఫలిత మున్నదా అని అడుగుతున్నాను. సహకారం తీసుకున్న తర్వాత సహకారం ఇచ్చిన వారికి బాధ్యత లేక పోయినట్లయితే ఆ సహకారంవల్ల వచ్చే ఫలితమేమిటి? ప్రభుత్వాన్ని తిట్టడమే మా వంతు అంటే లాభమేమి? దానికి నేనేమి సమాధానం చెప్పాలి? ఎన్. జి. ఓ.ల సమస్య గురించి నేనిప్పుడు ఎక్కువగా చెప్పను. ఏదో కొద్దిగా మాత్రమే తెలియ జేస్తాను. తరువాత ఆర్థిక మంత్రిగారు యీ విషయంలో వారే సమాధానం చెబుతారు వారే పే కమిటీ అధ్యక్షులుగా ఉన్నారు. వివరాలన్నీ వారి దగ్గర ఉన్నాయి. వారే ఫైనలుగా సమాధానం ఇస్తారు. ముఖ్యమైన సమస్యలు వచ్చినప్పుడు మీ అందరి సహకారం కావాలి. అవి ఒక పార్టీ సమస్యలు కావు. ఒక గ్రూపుకు సంబంధించిన సమస్యలు కూడా కావు ప్రతిపక్షం వారి సహాయాన్ని సహా

కారాన్ని మేము తీసుకున్నప్పుడు ఆ పక్షంవారు కూడా బాధ్యత వహించాలి? ఒక రిపోర్టు వ్రాసిపెట్టి తరువాత దానిని మేము condemn చేస్తామంటే అట్టి సహకారాన్ని తీసుకుని ఏమి చెప్పాలి? అట్టి సహకారాన్ని నేనెందుకు తీసుకోవాలి? మెజారిటీ, మైనారిటీ అన్న ప్రసక్తి ఇక్కడలేదు. మాకు ఉన్న మెజారిటీ ఉండనే ఉంది. అటువంటి పరిస్థితులలో ఎవరినో కొందరిని మేము కమిటీగా వేయవచ్చును గదా? అయినప్పటికి ప్రతిపక్షం వారిని అడుగవలసిన పనిలేదనే పద్ధతిలో మేము పోలేదు. అది తప్పు పద్ధతేమో? మంచి పద్ధతి కాదేమో. ప్రతిపక్షం వారిని confidence లోని తీసుకొనలేదేమో, అనే ఉద్దేశ్యంతో అందరి సహకారాన్ని తీసుకొందామనే వారిని పేకమిటీలో వేయడం జరిగింది నిన్ననే కమ్యూనిస్టు పార్టీ వారు ఢిల్లీనుంచి నాగపూరు తీర్మానమునకు తమ సంపూర్ణ సహకారం ఇస్తామని ప్రకటించారు. చాలా సంతోషము కాంగ్రెసువారు కూడా ప్రొగ్రెసివ్‌గా ఉన్నారని వారనుకున్నందుకు సంతోషం. కాని ఎంతవరకు దీనిని మధ్యదారిలో ఎక్కడ గోతులో తోస్తారో అనే భయం వస్తే ఎట్లా విశ్వసించి సహకారాన్ని తీసుకొనేది? సహకారం ఇస్తే హృదయ పూర్వకంగా దానిని స్వీకరించవచ్చు. ఒక కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి సహకారం ఇస్తే మంచిదే. నేను ఒప్పుకొన్నదానికి సహకారం ఇవ్వమని నేను అడుగలేదు. ప్రతిపక్ష నాయకుడు—అందరూ కలసి చేసిన నిర్ణయాలకు సహకారం ఇవ్వకపోతే వీరిచ్చే సహకారాన్ని ఎంతవరకు నమ్మవచ్చు. ఎంతవరకు యీ సహకారాన్ని తీసుకోవచ్చు? అనే అనుమానం నాకున్నది. మద్రాసు ప్రభుత్వంవారు కూడా పే కమిటీని వేసినారు. రిటైర్డు చీఫ్ సెక్రెటరీని, ఒక రిటైర్డు జడ్జిని వారు దానిలో సభ్యులుగా వేశారు. వీరికన్న ప్రతిపక్ష నాయకునకు తక్కువ హోదా ఉన్నదా? వారిపైన నాకు తక్కువ కాన్ఫిడెన్సు ఉన్నదా? వారి వల్ల ఎంత విశ్వాసం ఉంటే నేను వారిని పే కమిటీలో సభ్యునిగా వేసుకొంటాను? నేను కూడా రిటైర్డు ఆఫీసరుని ఎవరినో వేసి ఉండవచ్చు. (హర్షము)

మిస్టర్ స్పీకర్ : ఆర్డర్, ఆర్డర్.

శ్రీ ఎస్. సంజీవరెడ్డి : పే కమిటీ విషయం నాకు చాలా బాధ కలిగిస్తున్నది. దీనిలో ఎట్లా ప్రొసీడ్ కావాలో ఇక్కడ ఎసెంబ్లీలో కూర్చుని మాట్లాడదలచుకోలేదు ప్రయివేటుగా మాట్లాడుతాను. కాన్ఫిడెన్సు తీసుకుని వారు సహకారాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉంటే నేను ఎప్పుడూ సిద్ధంగా ఉన్నాను. ఈ స్టేటు ఒకరి ప్రొపర్టీ కాదు; ఒక పార్టీది కాని ఒక వ్యక్తిదికాని కాదు. ఏదైనా ప్రమాదం వస్తే, ఏదైనా ప్రళయం వస్తే అన్ని సెక్షన్సుకు వస్తుంది. అంతో, ఇంతో మంచి జరిగితే అన్ని సెక్షన్సుకు జరుగుతుంది. ఇది మనము across a tableకూర్చుని జాగ్రత్తగా తేల్చుకోవలసిన విషయం. మిగిలిన పొలిటికల్ మేటర్సులో దెబ్బలాడుకుంటాము. I .do not expect any soft corner from any Party.

[illegible] Congress Party has enough strength to stand on its own legs and fight. There is no difficulty about that. [illegible]

ఇప్పుడు శ్రీ రామ నారాయణరెడ్డిగారు మాట్లాడినారు. [illegible] కాని నేను [illegible] అసెంబ్లీ [illegible] సాధారణంగా నా సీటులో [illegible] కూర్చుంటాను. నా సీటులో కూడా లేకుండా ఇటువంటి స్టేట్మెంట్లు [illegible] మొదలుపెట్టినాటికి వెళ్ళి సర్లైయితే తిరిగి వచ్చిన తరువాత నా మిత్రులను అడిగి వారు వ్రాసిన నోట్సు చదువుతు ఉంటాను. శ్రీ రామ నారాయణరెడ్డిగారు వారి ఉపన్యాసంలో corruption at lower levels గురించి ఉదాహరణలిచ్చారు. ఎగ్జిక్యూటివ్ లెవెల్లో పతి పాతం ఉన్నదని, ఇంకా ఏవేవో తప్పులు జరుగుతున్నాయని చెప్పారు. అభిప్రాయాన్ని గౌరవించినా నేను కొద్దిగా చెబుతాను. Corruption at lower levels ఎక్కువగా ఉన్నది. దానిని గురించి మేము ఏమిచేయలేదని చెప్పారు. ఆశ్చర్యం ఇదే విషయాన్ని నేను ఇక్కడ కలెక్టర్ల కాన్ఫరెన్సులో చెప్పాను. మేము ఉభయులమూ మాట్లాడుకోలేదు కాని వారు చెప్పిన సంగతినే నేనూ అక్కడ చెప్పాను ఇది ప్రభుత్వాన్ని అమర్యాద చేస్తున్నది. దీనిని కాదు అనడానికి వీలులేదు. పంద రూపాయలు లోనుకు అప్లయిచేస్తే ఐదు రూపాయలైనా ఇస్తేనేగాని తక్కావిమొత్తం రాదు అని ప్రజలంటున్నారు. దీనివల్ల చీఫ్ మినిష్టరు దగ్గరనుంచి కలెక్టరువరకూ అప్రతిష్ట వస్తున్నది. ఇటువంటి అకృత్యాలను ఏ విధంగా తగ్గించగలరో మీరే ఆలోచించండి. అని నేను కలెక్టర్ల కాన్ఫరెన్సులో అడిగాను. ఈ లంచగొండితనం మాకు తెలియకపోలేదు. మేమూ ప్రజలలో తిరుగుతున్నాం. ఎక్కడనో

ఆకాశంలో తిరగడంలేదు. ప్రజలు బస్సులలో, రైళ్ళలో ఏవి అనుకుంటున్నారో మీకు తెలుసు. ఐతే యీ లంచగొండి తనాన్ని తగ్గించడానికి క్రొత్త పద్ధతులను అన్వేషించాలి. మాకూ ఇట్టిదానిని రూపుమాపవలెననే అభిప్రాయం ఉంది. ప్రతి పక్షంవారు చెప్పినదే మేము చెబుతున్నాము. ఐతే దీనిని ఎట్లా రూపుమాపడమనేదే ప్రశ్న. కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్సు మొదలు మనకు ఉన్న మార్గాలు ఎట్లా దీనిని నివారించాలి అని నిన్న కేబినెట్‌లో కూడా ఆలోచించాము. ఈనాడు ప్రభుత్వంలో ఉన్నటువంటి వారంతా బాగుగా ఉన్నారని నేను చెప్పదలచుకుంటే లాభంలేదు. We will be forgetting facts. ఏ విధంగా కరప్షన్‌ను ఎలిమినేట్ చేయాలి? What are the provisions? బొంబాయి ప్రభుత్వం ఏమి చేస్తున్నది? వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం ఏమి చేస్తున్నది? వారు అనుసరిస్తున్న పద్ధతులు ఏమి? అనే విషయాలను ఆలోచించాలి. ఆ ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతులలో క్రొత్తవి ఏమైనా ఉన్నాయా లేదా చేర్చుకుని వాటిని మనముకూడా అనుసరిస్తే లంచగొండి తనాన్ని తగ్గించడానికి వీలవుతుందేమో ఆలోచించాలి. సభ్యులెవరికైనా క్రొత్త పద్ధతులు తెలిసివుంటే వాటిని దయచేసి తెలియజేయండి. లంచగొండి తనాన్ని తగ్గించవలెననే అభిప్రాయం మాకు వారికీ కూడా ఉన్నప్పుడు ఇందులో తేడా ఎక్కడున్నదో నాకు అర్థం కావడం లేదు. ఏ ఏ పద్ధతులు అవలంబించినట్లయితే కరప్షను తగ్గించడానికి వీలవుతుందో ఎవరికైనా తెలిసినట్లయితే వాటిని మాకు తెలియజేయుండని కోరుతున్నాను.

ఈ అసెంబ్లీ సమావేశాలు మొదలైన తర్వాత మంత్రుల ఉపన్యాసాలు గురించి కొంత చర్చ జరుగుతూనే ఉన్నది. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన విమర్శ ఒకటి. బోధన్‌లో జరిగిన దానిని గురించి శ్రీ రావి నారాయణరెడ్డిగారు చాలా ఉద్రేకంగా చెప్పారు. నేను వారికి ఆ దినమే చెప్పాను. నేను ఆ ఊరు చేరేటప్పటికే పబ్లిక్ మీటింగులు ఏర్పాటుచేశారు. కొన్ని వేలమంది దానిలో ఉన్నారు. నేను కారు దిగగానే కమ్యూనిస్టు పార్టీవారుకూడా, — పదిమంది అనుకుంటాను — నా దగ్గరకు వచ్చారు. ఈ మీటింగునుంచి నేను తిరిగివచ్చి టి. బి.లో ఉంటాను. దయచేసి టి. బి. దగ్గర ఉండండి. I shall take your memoranda అని చెప్పాను. దీనిని గురించి వారి పార్టీవారిని శ్రీ రావి నారాయణరెడ్డిగారు ఎంక్వైరీ చేస్తే మంచిది. ఇంకో పార్టీవారి సాక్ష్యం అక్కరలేదు. ఆ నియోజకవర్గ సభ్యుడు శ్రీ నారాయణ రెడ్డిగారిని అడగమని, నేను చెప్పలేదు. కాంగ్రెసువారిని అడగమని కూడా నేను చెప్పను. వాళ్ళ పార్టీవారినే అడగమనండి యీ మాటను నేను అన్నానో లేదో? వారితో అలా చెప్పి నేను మీటింగుకు వెళ్ళాను. ఆ సభలో ప్రసంగిస్తూ ఉంటే పక్కనే ఉండి కేకలు పెడుతూ ఉంటే, అక్కడే వారి మహజరు ఇస్తామని పట్టుపడితే దెబ్బలాటలవుతాయి. దీనివల్ల కలిగే లాభమేమిటో చెప్పండి. ముఖ్యమంత్రి అక్కడకు వెళ్ళి వాళ్ళకూ వీళ్ళకూ దెబ్బలాట పెట్టి మళ్ళీ లాఠీచార్జీ చేస్తే నేను

అక్కడ చూస్తూ కూర్చోవాలా? కాంగ్రెసు పార్టీవారు ఒక మీటింగును ఏర్పాటుచేస్తే నేను వెళ్ళి అక్కడే ఉపన్యాసమిస్తుంటే, అదే మీటింగులో ఓ మెమోరాండా చదువవలెనని పట్టుపట్టడం న్యాయమా అని అడుగుతున్నాను. టి. ఎ. కి వస్తావని చెప్పాను. టి. బి.కి పోయినాను. అరగంటసేపు అక్కడ కూర్చున్నాను. ఆ పార్టీ వారు నా దగ్గరకు రావటానికి నిరాకరించారు. మెమోరాండం ఇవ్వడానికి నిరాకరించారు. "ఇది కాంగ్రెసు మీటింగు, కాంగ్రెసువాదిగా నేనిక్కడ ప్రసంగిస్తున్నాను. ఇక్కడ మీరు కేకలు వేయడం న్యాయంకాదు," అని నేను వారికి చెప్పాను. అంతటితో "కాంగ్రెసు వాళ్లు చెవితేనే చేస్తారు" అని విమర్శిస్తె ఎట్లా? కాంగ్రెసు వారి మీటింగును ఎడ్రెసు చేస్తున్నప్పుడు యీ విధంగా పట్టుపట్టి చూపవచ్చా? నేను కాంగ్రెసువాదిని కాదా? కాంగ్రెసు మీటింగును ఎడ్రెస్ చేసే అవకాశం నాకులేదా? శ్రీ రావి నారాయణరెడ్డిగారు వారి పార్టీ సభ్యులను యీ విషయమై అడిగి తెలుసుకోవచ్చును. అందేదైనా తప్పుంటే I am prepaied to express an open apology on the fioor of the House. నా కేమీ ఆక్షేపణ లేదు. తప్పులు చేస్తుంటాము తప్పులు లేవని కాని, అంతా సరిగా చేస్తున్నామని కాని చెప్పటంలేదు. "తప్పు" అని రావి నారాయణరెడ్డిగారు ఖండించిన తరువాత "యీ పొరపాటు చేశావు నీవు" అని నన్ను కన్విన్సుచేస్తే "యీ పొరపాటు చేశానయ్యా, I regret' అని చెబుతాను.

పొలిటికల్ మర్డర్సు ఉన్నాయని ప్రచారం జరుగుతున్నప్పుడు నేను సుందరయ్యగారికి ఇదే విధంగా చెప్పాను. "అట్లాంటివి జరుగుతున్నాయని మీరు మొదట కన్విన్సు అవాలి." అని చెప్పాను. ఎక్కడో కర్నూలు జిల్లాలో పార్టీలు ఉంటే వాళ్లు దెబ్బలాడుకుంటే వాటిని పొలిటికల్ మర్డర్సు అనగలమా? ప్రతి ఊరిలోను పార్టీలు ఉంటాయి. ఒకడు కాంగ్రెసుపార్టీకి ఓటుచేస్తే ఇంకొకడు కమ్యూనిస్టు పార్టీకి ఓటుచేస్తాడు. వారు అంతటితోనే కమ్యూనిస్టుకారు. కాంగ్రెసువారూ కారు. ఎప్పుడైనా దెబ్బలాటలు వచ్చినట్లయితే ఒక పక్షంవారు కాంగ్రెసు పార్టీవారి దగ్గరకు రెండవ పక్షంవారు కమ్యూనిస్టు పార్టీవారి వద్దకు పరుగెత్తుతారు. అంతమాత్రంచేత మనము ఆ దెబ్బలాటలకు రాజకీయ కారణాలను ఆపాదించగలమా? కాంగ్రెసువారిని కమ్యూనిస్టులు చంపించారనీ, కమ్యూనిస్టులను కాంగ్రెసువారు చంపించారనీ అనవచ్చునా? ఇటువంటి అఘాయిత్యాలు జరుగకుండా మనమందరమూ యత్నించాలి. మనమందరమూ కలసి పనిచేసినట్లయితే ఇటువంటి దెబ్బలాటలకు హత్యలకూ తావుండదు. మన అదృష్టవశాత్తూ మన రాష్ట్రంలో గత ఐదారు నెలలుగా హత్యలు కూడాలేవు. నాకు ప్రతిరోజూ రిపోర్టు వస్తుంది. ప్రశాంతమైన వాతావరణం రాష్ట్రంలో వచ్చింది. దానిని maintain చేయవలెనని మనవి చేస్తున్నాను. మళ్ళీ ఇక్కడ ఉపన్యాసాలిచ్చి పొలిటికల్ మర్డర్సు జరుగుతున్నాయంటే న్యాయంకాదు. అట్టి వేవైనా ఉంటే అన్ని

పార్టీలవారిమూ కలసి condemn చేయాలి. ఇదివరలో నేను సుందరయ్యగారికి ఇదే విధంగా చెప్పాను. "రాష్ట్ర కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ రంగారెడ్డిగారిని పంపుతాను. మీరూ, వారూ కలసి వెళ్ళి అన్ని విషయాలనూ విచారించి దుర్ఘటనలు జరుగకుండా చూడవలెనని చెప్పాను పల్లెటూళ్ళలో ఒకరి నొకరు చంపుకొనవలెనని మన ఉద్దేశ్యం కాదు ఇటువంటివి మీరు verify చేసుకోండి. Political గా parties క్రింద ఆలోచించకండి. Ministers are all responsible for all of us. ఒక పార్టీ Ministry కావచ్చు. democracy లో, but we are here as representatives of 302 Members and as representatives of three crores and thirty lakhs of people ఏదైనా తప్పు చేస్తే నేను మీకు చెప్పగలను తప్పు జరిగిందంటే. కాదని మిమ్ములను నేనైనా convince చేయాలి. లేక అవునని మీరు నన్నైనా convince చేయాలి. మేము తప్పుచేసి ఉంటే, తప్పకుండా ఒప్పుకుంటాను బహిరంగ సమావేశంలో, ఇదిగో తప్పు జరిగింది. దీనికి క్షమించండి అని చెప్పుకోవానికి నాకేమి సిగ్గులేదు. ఎందుకంటే తప్పులు అప్పుడప్పుడు చేస్తూ ఉంటాము. మరల సర్దుకొంటూ ఉంటాము అనే feeling నాకు ఉన్నది.

ఇక లచ్చన్నగారు చెప్పారు. కాంగ్రెసుకు వోటు ఇస్తేనే పంచదార ప్రాజెక్టు మీకు వస్తుందని చెప్పానని. ఆ విధంగా చెప్పిందినిజమే. చెప్పలేదని అనను అందరూ మంచివాళ్లు, ప్రపంచమంతా ధర్మమే అని మేము చెప్పలేదు. కాంగ్రెసుకు వోటు ఇస్తేనే మీ పనులు జరుగుతాయి అని చెప్పుతున్నాము. అందులో తప్పేమీ లేదు. ప్రజాసోషలిస్టుకు ఇస్తామంటె అసలు ఆ పార్టీ సభ్యులే లేరే శాసనసభలో. మీకు సోమశిల కావాలంటే, ఆ పార్టీ ద్వారా మీకది ఎట్లు వస్తుందని చెప్పాను.

శ్రీ జి. లచ్చన్న : "మీ వోటు కాంగ్రెస్‌కు ఇస్తే బాగుపడతారని చెప్పడం తప్పులేదని ఒప్పుకుంటాము. కాని మీ వోటు కాంగ్రెసుకు ఇవ్వకపోతే మిమ్ములను నాశనం చేస్తాము" అని చెప్పిన విషయం గురించి అడుగుతున్నాము.

శ్రీ ఎస్. సంజీవరెడ్డి : నేను అదిచెప్పడానికే వస్తున్నాను, ఈలోగా నన్ను disturb చేస్తేఎట్లా? మీరుచెప్పిన మాటలు "నాశనం చేస్తామని చెప్పారు" అనేవి, I remember those exact words.' I am coming to it. I am not going to skip over anything. ఇప్పుడు ఆ మాటే చెప్పబోతున్నాను. సోమశిల కావాలంటే మీ ఓటు మాకేఇవ్వండి అని ఉపన్యాసాలు చెప్పాను. ప్రజాసోషలిస్టులకు ఇస్తామంటే, మీకు సోమశిల ఏవిధంగా వస్తుంది ? ఆయన అది propose చేస్తే, దానిని second చేయడానికైనా ఆపార్టీఆయన ఇంకొకరు ఉండాలి కదా. ఆవిధంగా లేనప్పుడు, ప్రజాసోషలిస్టుపార్టీకి ఇస్తే సోమశిల వస్తుందని ఎట్లాననుకుంటున్నారు ? 215 మందిఉన్న పార్టీకి వోటు ఇస్తే రాదనుకొన్నప్పుడు ,

ప్రజాసోషలిష్టుపార్టీవారు ఒకడే, ఉంటే అతనికి వోటు ఇస్తే, మాత్రం మీకు ఎట్లా వస్తుంది సోమశిల. ప్రజాసోషలిష్టుకు వోటు ఇచ్చేబదులు, దానిని తీసుకుపోయి ఆ పెన్నలో పారవేయండి, అది పెన్నలో వేస్తే ఎంతవుపయోగమో వారికి ఇస్తే కూడా అంతవుపయోగము అని చెప్పాను. ఇక కాంగ్రెసుకు వోటు ఇవ్వకపోతే మిమ్ములను నాశనం చేస్తానని నేనేకాదు, ఏ మంత్రి ఆమాటను చెప్పవుండినాసరే, she docs not deserve to be a Minister. It is an irresponsible tatmeent.

శ్రీ జి. ఐచ్చన్న : కాంగ్రెసుకు వోటు ఇవ్వకపోతే మీకు సోమశిలరాదని చెప్పవచ్చునా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అదేమో నేను చెప్పను. నేను చెప్పవలసింది చెప్పాను. దానిపైన మీ judgment ఏమయినా ఇవ్వండి. నాశనం చేస్తామని అంటామా ఎక్కడైనా ?

మిస్టర్ స్పీకర్ : కాంగ్రెసుకు వోటు ఇస్తేనే సోమశిల వస్తుంది అన్నా ఒకటే, ప్రజాసోషలిష్టుకు వోటు ఇస్తే మీకు సోమశిల రాదు అన్నా ఒకటే, కనుక రెండింటిలో ఏవిధంగా చెప్పినా ఒకటే. ఆ విధంగా చెప్పడంలో అభ్యంతరంలేదు. కాని మాకు వోటు ఇవ్వకపోతే, మిమ్ములను నాశనం చేస్తాము, కొడతాము, చంపుతాము అని అంటె, అది ఎవరు చెప్పినా తప్పే.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : ఎలెక్షన్ petition ఉన్నదికాబట్టి, ఈ విషయం గురించి ఎక్కువచెప్పను. కాని ఎలెక్షన్ ప్రచారానికి పోయినప్పుడు, సహజముగా మా పార్టీ ఘనత గురించి, మేము గొప్పవాళ్ళమని ఏదేదో చెప్పుకుంటూ వుంటాము, ఇతరులు ఆదేవిధముగా చెప్పతారు. దానిలో ఏమీ తప్పులేదు. Democracy తో మేము ప్రచారం ఎందుకు చేసుకోకూడదు ? We are only congress men first and then only something else. కనుక ఎవరు ఏమి చెప్పినా మాగురించి దాన్ని మీరు విచారించుకోండి, మీరు satisfy చేసుకోండి అని చెప్పుతున్నాను. మాకు కూడా మారు ఈవిధంగా అన్నారని ఆ విధంగా అన్నారని ఎవరెవరో ఏమేమో చెప్పుతూవుంటారు. అంతమాత్రాన అదంతా నమ్ముతామా ? నేను పదియేళ్ళుగా Minister గా ఉన్నాను. ఏదో అదునులంక్రింద మినిష్టరుగా తయారై ఉత్సాహంలో క్రొత్తగా ఈ పూలమాలలకోసం అనేవిధంగా ఏమీచెప్పవలసి లేదు. I know the responsibility. ఏమిచెప్పితే ప్రమాదము, ఏది చెప్పకూడదు అనేది నాకుతెలుసు. మొన్ననే విశాఖపట్టణం పోయినప్పుడు, విజయనగరంలో గణపతినగరం నియోజకవర్గంలో వాళ్ళతో స్పష్టంగాచెప్పాను. మీరు ఈ మాట [illegible] ఆమె ఆ [illegible] సరిగా లేదు. [illegible] ఏ విషయాలు చెప్పడు

మేము మంత్రులము కదా. మీదగ్గరకు వచ్చి ఒక పిటిషను అయినా ఇచ్చిందికాదు ఎప్పుడూ. ఈ చెఱువు repair చేయండని కూడా మావద్ద చెప్పలేదు కాబట్టి ఆమె రాజీనామా ఇచ్చింది. ఆమె తెలుసుకొనింది తాను శాసనసభ్యురాలుగా ఉండడం మంచిదికాదని. మేముచెప్పడముకాదు. అటువంటప్పుడు మేము ఆ పార్టీకే మరల ఓటు ఇస్తే ఏమిలాభమని అక్కడే చెప్పాను. నేను అక్కడ ఆమెనుగురించిగాని, ఎవరినైనాగాని దుర్మార్గంగా ఒక మాట అన్నానని ఎవరినైనా చెప్పనివ్వండి. వ్యక్తి గతమైన పార్టీనా లేక political parties గా, మా బ్రహ్మాండము, మా ఘనత మేము చెప్పుకోవాలి మీ బ్రహ్మాండము, మీ ఘనత మీరు చెప్పుకోవాలి. తుదకు ఎవరికో వోటు ఇస్తారు. మేము ఇన్నాళ్లు చెప్పినా, గజపతినగరం లో ఒకవర్గంలో 30 వేల majority తో పోయింది. కాని మాకొక sati faction last time కన్నా 10 వేల వోట్లు ఇప్పుడు ఎక్కువ సంపాదించాము కాబట్టి మా position మేము improve చేసుకొంటాము. ఈసారి ఈ interim period లో 15 వేల వోట్లు ఎక్కువ సంపాదించుకున్నాము, Next time ఇంక ఎక్కువ సంపాదించుకోవాలనే మా ఆశ మీరు ఆవిధంగా ప్రయత్నంచేసుకోండి మీ constituencies లో.

తరువాత 'interference in administration' గురించి చెప్పారు. ప్రతి Congress M. L. A. ను అందులో ముఖ్యంగా సంయుక్త పార్టీకి చెందిన Congress M. L. A. ఒక మినిస్టరు క్రింద తయారవు తున్నాడని, అందరి officials తోను interfere అవుతున్నాడని చెప్పారు. నేను ఈ విషయంలో ఒక మాట చెప్పదలచుకొన్నాను — మీరు కూడా మీ జిల్లా headquarters కు వెళ్తుతూ ఉంటారు, Collectorను, D. S. P. ని meet అవుతూ ఉంటారు. వారిని ఈ విషయం గురించి రహస్యంగా అడిగి తెలుసుకోకూడదా అని— సాధారణంగా ఆయాచోట్ల కలెక్టర్లను post చేసినప్పుడు, వారు నన్ను చూచి పోతూఉంటారు. వారికి అప్పుడు instructions ఇస్తూ ఉంటాను, మొన్న Collectors' conference లో కూడా వారితో చెప్పాను. ఏ విషయం గురించి గాని, ఎవరు ఏమి చెప్పినా, కాంగ్రెసు వారుగాని, ఇంకొకరు గాని workers గాని. ఏమి చెప్పినా వినండి, కాని the decision is yours. ఫలాన వారు ఈ విధంగా చెప్పారని లేక ఇంకెవరో ఈ విధంగా చెప్పారని అంటె నేను ఒప్పుకోను, I will hold you guilty అని ప్రతి Collector కు చెప్పాను. ఎవరో ఏదో చెప్పారని, వారు నా తమ్ముడనో, లేక నా బావమర్ది అనో, లేక నా స్నేహితుడనో, కనుక ఆ పని చేయాలని ఆ రకంగా చేయకూడదు, You are responsible for it అని వారితో చెప్పాను, అయితే ఎవరు ఏమి చెప్పినా మీరు వినండి. ఒక M. L. A. లేదా అధికారి కావచ్చు, ఇంకొకతను బీదవాడు

కావచ్చు. ఒకతను చాలా important M. L. A. కావచ్చు. ఇంకొకడు తక్కువ importance గల M. L. A. కావచ్చు. ఎవరైనప్పటికినీ, వారు చెప్పినది వినడం మాత్రమే మీ బాధ్యత. పూర్వం కలెక్టర్ల మాదిరి, ఎవరు వచ్చినా compound బయట నిలబెట్టడానికి వీలులేదు. ఈ రోజులలో, ఎవరు ఏమి చెప్పినా వినవలసిందే. but ultimately you are responsible for your decision అని బహిరంగంగా చెప్పాను. రహస్యంగా కూడా అదే మాట చెప్పాను ఇప్పుడు ఒక counter allegation వచ్చింది. కాంగ్రెసు పార్టీ వాళ్లు ఏమి చెప్పినా, అది చేసినా, చేయకపోయినా Chief Minister, మిగతా Ministers అందరు వారిని control చేసుకొంటారు. సర్దుబాటు చేసుకొంటారు. ఆ రకంగా 200 మంది సభ ఉంటారు. కనుక వాళ్ళతో మాకేమి భయంలేదు. కాని opposition పార్టీ వారు చెప్పింది ఏమైనా చేయకపోయినట్లయితే, పత్రికలలో వ్రాస్తారు, statements ఇస్తారు, అసెంబ్లీలో adjournment motions తీసుకొని వస్తారు, పెద్ద ఆందోళన చేస్తారు. కనుక వాళ్ళు చెప్పినట్లు వెంటనే చేస్తే మంచిది అనే feeling officials లో వచ్చిందని. ఆ రకంగా అనుకొని congress వాళ్లు చెప్పినవన్నీ బుట్టలో పారేస్తున్నారని ఆ విధమైన counter allegation మా పార్టీకి వచ్చింది. కాబట్టి ఈ విధంగా counter allegations కూడా ఉంటాయి. కనుక ఎవరైనాగాని Collector తో గాని, D. S. P. తో గాని public కు సంబంధించిన విషయాలు చెప్పవలసిందే కాని చెప్పకూడనివి, చేయించకూడనివి, ఏ కాంగ్రెస్ M. L. A. అయినా సరే, చెప్పినట్లయితే అది నిజంగా మేమందరము విచారించవలసిన విషయమే. అటువంటి విషయాలు నాదృష్టికి తీసుకొని వస్తే, నేను సంతోషిస్తాను అతనిని పిలిచి, స్పీకరు గారి రూములోనో, నా రూములోనో కూర్చో పెట్టుకొని మందలిస్తాను. ఏమండి మీరు ఈ విధంగా చేయవచ్చునా, ఈ విధంగా చెప్పి అందరి మర్యాదా తీస్తున్నారే, ఈ House మర్యాద తీస్తున్నారే, ఇది మీకు తగునా అని చెప్పుతాను. తప్పు తప్పే. అది ఎవరు చేసినా సరే. ఇలాంటివి పార్టీలకు సంబంధంలేదు. పార్టీకి అతీతంగా ఉండే అటువంటి administration కొంతవరకు పెట్టుకొంటె మంచిదని నా ఉద్దేశము.

ఇక Transport ను గురించి ఏదో అవకతవకలు జరుగుతున్నాయని కమ్యూనిస్టు పార్టీ వారు బెజవాడలో ఒక తీర్మానం pass చేసినారు. ఆంధ్ర రాష్ట్రము వచ్చినప్పటి నుంచి, మధ్యలో కర్నూలులో 18 నెలలు తప్పితే, మిగతా కాలమంతా, నేనే transport కు incharge. నాకు P. W. D. ఒకటే చాలు. నాకు Transport వద్దు అని ప్రకాశం పంతులుగారితో చెప్పుకొన్నా. ఏమైనా సరే అది మీ దగ్గరే ఉండి తీరాలని అన్నారు. మద్రాసులో ప్రభుత్వానికి ఏమైనా చెడ్డ పేరు వచ్చింది అంటె, అది ఒక్క Transport వల్లనే వచ్చింది. కనుక

ఈ విషయంలో మనం జాగ్రత్తగా ఉండాలి. కనుక ఇది నీవు తీసుకోక తీరాలి అని పంతులుగారు చెప్పారు. దాని విషయం నాకు తెలుసు ఒక bus route కు పదిమంది applications పెట్టుకొంటారు. ఏ ఒక్కరికి మాత్రమే ఇవ్వగలుగుతాము. అప్పుడు మిగిలిన 9 మంది disappoint అవుతారు. ఆ తరువాత ఆ 9 మంది దానిని గురించి research చేస్తారు laboratoryలో, అతనికి ఎట్లు వచ్చింది. ఏ విధంగా వచ్చింది ఎవరికి బంధువు, ఎవరి ద్వారా సాధించుకొన్నాడు అని నానా రకాలు research చేసి కలెక్టరు మొదలుకొని Chief Minister వరకు అందరిని scandalise చేసి లేని పోని ప్రచారమంతా చేస్తారు. ఆ రోజునే Transportను శ్రీకాకుళం పంతులుగారు నా నెత్తిమీదనే వేశారు తీసుకొన్నాను. మూడు నెలల లోపుననే శ్రీకాకుళం నుంచి చాలా ముఖ్యమైన స్నేహితుని ఒకరిని వెంట ఒక బస్ ఓనర్ జాబు తీసుకొని వచ్చాడు. అతనిని నీవెవరవని అడిగితే బస్ ఓనరునని చెప్పాడు. నేను అడిగాను– ఈ జాబు దేనిని గురించి నీకు ప్రత్యేకంగా ఆర్డరు వేయమన్నావా. లేక యీ జాబు చింపకుండ నీకు వెనక్కు యిస్తా, నాకు దేముడు ఎలా బుద్ధి పుట్టిస్తే అలా చేయమన్నావా– అని అడిగితే, జాబు యిచ్చిందని తీసుకు వెళ్లాడు. అదే నేను public meeting లో కూడా చెప్పాను. నాకు ఏ బస్ ఓనరూ నా వద్దకు darling గా వచ్చి యీ పని చేయమని చెప్పలేదని నేను హృదయం మీద చేయి వేసుకొని సగర్వంగా మీ అందరి ఎదుట చెప్పుకోగలను. రూటు ఎవరికిస్తే ఏమి? మనకేమి లాభం? ఎవరికో యిచ్చుకుంటారు. అక్కడ. R. T. A. యిస్తున్నారు. S. T. A. కొట్టి వేస్తున్నారు, వారిద్దరు differ అయినప్పుడు గవర్నమెంటు వద్దకు వస్తుంది. లేకపోతే రాదు. అక్కడ ఏదో చేసుకుంటారు Local influences ఏమైనా ఉండి, local likes and dislikes ఉండి ఏమైనా చేసుకుంటూ ఉండవచ్చునే గాని గవర్నమెంటు లెవెల్‌లో, R. T. A., S.T.A. differ అయినచోట appeal వస్తుంది, గవర్నమెంటు జడ్జిమెంటు యివ్వవలసి వస్తుంది. R. T. A. ఒక 'x' కు యిస్తాడు, S. T. A. అతనిని reverse చేసి 'y' కి యిస్తాడు. ఈ 'x' 'y' దెబ్బలాడుతూంటే గవర్నమెంటుకు appeal వస్తుంది Then I am forced to give a judgment. లేకపోతే నేను interfere కాను. Secretariat level లో ఉండేట్లు జాగ్రత్త పడతాను. ఏదైనా సభ్యులకు తెలిసిఉంటే, హైయర్ లెవెల్‌లో అవకతవకలు ఉంటే, అందరూ చేసిన దానిని reverse చేసి ఎవరికో యిచ్చినది ఉంటే నా దృష్టికి తెండి. నాకు తెలుసు. ఎవరికో శ్రీకాకుళంలో గాని, అనంతపురంలో గాని బస్ రూటు యిస్తే– అతడు సంజీవరెడ్డి స్నేహితుని స్నేహితుడనో, బంధువుకు బంధువుకు బంధువు కాబట్టి యిచ్చి ఉంటారని అనుకుంటారు. అట్లాఅయితే సంజీవరెడ్డికి వ్యతిరేకమైనవారికి దేశంలో ఎక్కడైనా బస్సులు ఉంటాయా? కాంగ్రెసు వారికెవరికైనా

యిచ్చినంత మాత్రాన చాలా మట్టుకు యిట్లా జరిగి ఉంటుందని అనుకోవటం కొంత పాటు 3 30 లక్షల మందికి ఛీఫ్ మినిస్టరు అయినవాడు, అన్ని పార్టీల వారికి నాయకుడైన వాడు, వీరు— యీ బస్సు సలానావాడికి యిష్టమని ఇచ్చారను చెబుతాడా ? చెబితే ఛీఫ్ మినిష్టరుగా ఉండడానికి అర్హుడా ? అసలు యిలాంటి ఉంటాయని ఊహించుకోవడమే నాకు విచిత్రముగా ఉన్నది. ఏవైనా తప్పులు ఉంటే చెప్పండి. ఈ బస్సు రూట్సులో కూడా ఏవో అక్రమాలు చేస్తున్నారని అంటే ఎక్కడో తప్పు ఉన్నది. There must be something radically wrong either with you or with both of us. కాబట్టి అటువంటివని ఆపాదించవద్దు. ఏవైనా ఉంటే చెప్పండి. Files తెప్పించి పరిశీలించి ఏదైనా పొరపాటు ఉంటే rectify చేస్తాము. నేను చాలా మట్టుకు Secretariat కు వదిలిపెడుతుంటాను. Mechanical గా sign చేయుట తప్ప చాలా మట్టుకు వారికే వదిలి పెడుతూ ఉంటాను.

ఇక N. G. O. ల విషయం. నిన్న ఏదో జరిగిపోయింది. In sympathy with the N G.Os. some of our friends have walked out and in sympathy with us, some have walked into the Secretariat. ఎంతో సద్భావంతో చేసిన పనికి కూడ ఫలితము లేక పోతే వారికి విచారముగా ఉన్నది. వారు మనకు విరోధులా ? They are our people.

మిస్టర్ స్పీకర్ : ఇందాక యిద్దరి స్టేటుమెంట్సు వచ్చాయి. గవర్నమెంటు false prestige మీద వీరికి వచ్చింది, N. G. Os' false prestige మీద అక్కడవచ్చిందని ఏదోవచ్చింది కొందరు అటు, కొందరు ఇటు support చేస్తున్నారు. దానివిషయం అడిగారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అదే నేను చెబుతున్నాను. ఇది నిజంగా ఏ పార్టీ issueక్రిందనో group issue క్రిందనో మేముతీసుకొనివుంటే మీరు condemn చేయాలి కాని ఇది group issue క్రిందకాదు—మన limited finances ను చూచి, మనము పన్నులు వేసుకునే capacity ని చూచి, వారికి పెంచడానికి నాకు ఏమీ ఆక్షేపణలేదు. ఇంతకు ఒక కమిటీని వేశాము. వారు ఏదో mischievous గా అయిదు నిముషాలు కూర్చొనివ్రాసిన రిపోర్టుకాదు. ఎంతో laborious గా కూర్చొని work చేశారు—సుందరయ్యగారితోసహా. Sri Sundarayya was perhaps the overworked man in those days. ఈ statistics అన్ని—ఇన్నికోట్లు అవుతుందని. అన్ని కోట్లు అవుతుందని—ఎవరు ఇచ్చారు ? ఇవన్నీ secretariat నుంచి వచ్చిన స్టేటిస్టిక్స్. ఇవన్నీ ముందు పెట్టుకొని ఏమీ పరిశీలించకుండ వారి ఇష్టము వచ్చినట్లువ్రాశారా —ఈ రిపోర్టు ? N. G. O. లను మెంబర్లుగా వేయు మన్నారు—కృష్ణాపత్తారంగారు. ఇది ఎక్కడాచూడలేదు. ప్రపంచంలో ఎక్కడా

గ-ర్నమెంటు గుమస్తాను ప్రక్కన కూర్చోబెట్టుకొని నీకు ఎంత జీతముకావాలని- అడిగడం నేను ఎక్కడా చూడలేదు. వారివద్ద facts and figures తెప్పుకొని వారిని రమ్మనమని పిలిచి, కమిటీవారు N. G. Os' representatives తో చర్చించారు. వారి యిబ్బందులు ఏమిటో చెప్పమని చర్చించి, రిపోర్టు యిచ్చారు. అ రిపోర్టు వెంటనే accept చేశారు. అది తప్పు. యింకా ఆలోచించవలసినదని కృష్ణావతారంగారు అంటారు. మేము ఆలోచించుతూ ఆలస్యంచేస్తే అపోజిషన్‌వారు మామీద రాళ్ళు విసరివుండేవారు—ఏమి యింత ఆలస్యంఅయినది, ప్రతిపక్షంవారిని కూడ కమిటీలో తీసుకొని, యింకా ఈ రిపోర్టును ప్రభుత్వం పెట్టుకు కూర్చుంది, publish చేయలేదేమి. publish చేయండి అని అడిగియుందురు. అది అన కుండా చూడ లనుకున్నాము We wanted to take advantage of it వెంటనే రిపోర్టును publish చేశాము. అది చూడవలసిన అవసరం లేదను కున్నాము—ఎందుకంటే ఆకమిటీలో మినిస్టర్లు ఉన్నారు, senior most I. C. S. Officer-వెనుక Finance secretaryగా ఉన్నవారు, ఈనాడు లోకల్ సెల్ఫ్‌గవర్న మెంటు డిపార్టుమెంటుసెక్రటరీగా ఉన్నటువంటి గుప్తగారు ఉన్నారు ఎన్నాళ్ళనుంచో చైర్మన్‌గా ఉండి Local Boards అనుభవంగల బానోజీరావుగారు ఉన్నారు. వారు అందరూ కలసి తయారుచేసిన రిపోర్టుఇది Party basis పైన తయారు చేసినదికాదు Group basis పైన చేసినది కాదు. ఆ కమిటీలో officials,—non-officials అందరూ ఉన్నారు. అందువల్ల మళ్ళీవేరే ఆలోచించకుండా రిపోర్టును publish చేశాము. అదనంగా రు. 4 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. వెంటనే ఒప్పుకొన్నాము. ఇదిగాక యింకా 4 కోట్లు యివ్వమంటే నాకూసంతోషమే. చెప్పండి. ఆలోచిస్తాము. కాని నిన్న గోపిడి గంగారెడ్డిగారు వారి ఉపన్యాసంలో చెప్పారు ఇక్కడి వారికి నూరురూపాయలు వస్తుంటే యింకా హెచ్చించమని చెప్పేవారేగాని; పదిరూపాయిలయినా వచ్చే ఏర్పాటులేకుండా ఏడుస్తున్న లక్షలాది, కోట్లమంది గురించి ఎవరైనాఆలోచిస్తున్నారా? దీనికి గాను walk out చేస్తున్నారు—అనివారుచెప్పారు. దానిని గురించికూడ ఆలోచించమని కోరుతున్నాను.

ఇప్పుడేనేను (కృష్ణావతారంగారు మాట్లాడుతున్నప్పుడు) బయటకు పోతే శ్రీకాకుళం నుంచి ఒకమిత్రుడు వచ్చాడు. నన్ను బంగారంకావాలని అడగలేదు. ఒక చెరువు, మరమ్మతుచేయించమని, పదివేలరూపాయలు అవుతుందని అడిగాడు ఒక పిటిషన్ వ్రాసుకువచ్చి ఇచ్చాడు. It is here with me, I will have to hand it over to the Irrigation Minister. ఈ పదివేం రూపాయలనని చేయగలనని చెప్పేధైర్యము నాకు ఈనాడు లేకుండావుండే పరిస్థితులలో మన finances ఉంటే, యింకా వీరికి కోట్లరూపాయలు యివ్వాలంటే ఎట్లాగో ఆలోచించండి. మొన్న నేను నెల్లూరుజిల్లాలో Lift Irrigation Scheme కు

ప్రారంభోత్సవం చేయటానికి వెళ్ళాను. అది 98 వేలరూపాయల స్కీము. ఎన్నో
వేల మంది పేదవారు, గుడ్డలులేనివారు, సగము కడుపునింపును బ్రతుకుచున్నవారు
వచ్చారు బ్రహ్మాండంగా వారికి స్వర్గము యిచ్చినట్లయింది ఆ ఒకటివానికి సంతో
షిస్తారా లేక కోట్లరూపాయలు ఖర్చుఅయ్యే దీనిని light గా treat చేస్తూ
యింకా ఖర్చు చేయమంటారా ? ప్రజలు, ప్రజలు, అని కృష్ణావతారంగారు మాట్లా
డారు. ప్రజలు ఎక్కడ ఉన్నారు ? బయటఉన్నారు. ప్రజలు ఒప్పుకుంటారా ? వారి
పైన పన్నువేసి దీనికి 10 కోట్లు ఇస్తాము. ప్రజలు ఒప్పుకుంటారేమో ప్రజలనే
అడుగుదాము—అని నేను కృష్ణావతారంగారితో చెబుతున్నాను. కష్టం చిన్నవిషయాలు
కావు—ఇవి దేశంలో చేయవలసిన పనులు ఎన్నోవున్నాయి, ఒక రోడ్డు వేయలేక
పోతున్నాము, ఒక ఎలిమెంటరీ స్కూలు ఇవ్వలేకపోతున్నాము, ఒక చిన్న మెట
ర్నిటీహోం అడిగితే యివ్వలేకపోతున్నాము అటువంటి పరిస్థితులలో రిపోర్టురా
ఇచ్చింది కాకుండ యింకా వీరికి కోట్ల రూపాయలు ఖర్చు చెయ్యాలంటే ఎట్లా ?
పాప్యులారిటీకి అందరూ మాట్లాడడం మొదలుపెట్టితే ప్రయోజనములేదు. అపో
జిషన్‌వారేకాదు, కాంగ్రెసుపార్టీలో వారుకూడ కొందరు చెప్పారు, సభ్యులు బయ
టకుపోతే N. G .O లు canvassing మొదలు పెడ్తారు వారు N. G. O లు
గా వుంటే ఆక్షేపణలేదు సభ్యుల రూములోకివస్తారు. Public meetings పెడ
తారు, సంజీవరెడ్డిని బాగా తిట్టగలిగినవాడు వుంటే తీసుకుపోయి బాగాఉపన్యాసాలు
ఇప్పిస్తారు. ఏమికాబట్టింది ? వారేమీ రేపుపొద్దున ఎక్కడికీ పోవలసిన అవసరం
లేదు. పల్లెటూళ్ళలో ఉన్నప్రజలు ఎట్లావున్నారనేది ఈ సెక్రటేరియట్‌లోవారికి
ఎప్పుడైనా తెలుసా ? అపోజిషన్ పార్టీవారుగాని, మేముగాని, బయటకు ప్రజల
దగ్గరకు పోతున్నాముగాని, N. G. O. లకు పోవలసిన అవసరంలేదు. వారికి
ప్రజలతో contact అవసరం లేదు. వారికి, అన్నలు తమ్ములు — పల్లెలలో
actual గా ఎట్లావున్నారనేది కూడ అవసరంలేదు. They forget. ఇంకా
ఎక్కువకావాలని వారు అడగటం స్వభావమే. కానివారిని రెచ్చగొట్టి మనం poli-
ticians గా తయారు చేస్తేబాగుండదు. ఈ సంజీవరెడ్డి ప్రభుత్వమే ఉంటుందా ?
డెమాక్రసీలో మారుతుంటాము. ఇంకెవరో రావచ్చును. అందువల్ల ఈనాడు
అపోజిషన్‌లో ఉన్నామని, వారిని రెచ్చగొట్టితే, రేపు మీకుమాత్రం నామాలు
పెట్టరూ ? ఈ విధానంవల్ల ప్రజాస్వామ్యం రక్షింపబడుతుందా ? N G. O
లయినంతమాత్రాన స్వేచ్ఛ వున్నదా ? ప్రభుత్వంలో డిసిప్లిన్ లేదా ? జిల్లాలలో
పోయి ఉపన్యాసాలుపెట్టి దినమూ స్టేట్‌మెంట్సుయిస్తారు, ఈ హౌసులో నేను ఇక్కడ
మాట్లాడితే, రేపుపొద్దున counter statement యిస్తారు. నేను సంజీవరెడ్డిగా
మాట్లాడటంలేదు. మీ 302మందికి ప్రతినిధిగా మాట్లాడుతున్నాను. దీనికి వెంటనే reply
రేపు ఒక N. G. O. (గుమస్తా) యిస్తాడు. రెండు రోజులక్రిందట విశాలాంధ్ర

చదివాను. విశాలాంధ్ర 'అథారిటీ' అని మీరుచెప్పారు. అది పార్టీ పేపరని నేను అనుకొంటున్నాను మీరు చెప్పారుకాబట్టి నేను ఒప్పుకొంటున్నాను. లేకపోతే నేను ఒప్పుకోను. అది చదువుతాను. ఎవరి ప్రభుత్వంఅనే question పైన ఒక N. G. O. మాట్లాడుతాడు. ఆ పత్రికలో ప్రచురించిన ఉపన్యాసం ఇది. "30 లక్షల మంది మేము ప్రభుత్వం కాకపోతే, యీ పదిమందా, ప్రభుత్వం ?" అని అడుగుతున్నాడు ఆయన—ఒక N. G. O. సంఘ కార్యదర్శి మాట్లాడుతూ—

Mr. Speaker : That is the new democracy.

శ్రీ యన్. సంజీవరెడ్డి . ప్రభుత్వాన్ని ఏదో బెదిరించుతున్నట్లు చెప్పడం అసంగతం అన్నారు. 30 లక్షలమంది N G.O. లు ప్రభుత్వం కాకపోతే పదిమంది ప్రభుత్వమా? అన్నారు. అయితే యింకేమి? Why we should be here? Why should there be an electorate? Why should there be an election? మేము ఈ పదిమంది ఎవరము ? ఏదో నైజామునవాబుగారు వచ్చి ఏర్పాటు చేస్తే కూర్చున్నవారము కాము. ఎవరో ఇంగ్లండ్‌నుంచి ఉత్తర్వు జారీ చేస్తే వచ్చిన వారము కాము మేము పోనీ మేము కాంగ్రెసువారము కాబట్టి జవహర్‌లాల్ నెహ్రూగారు ఉత్తర్వుపంపితే వచ్చి కూర్చున్న వారముకాము. We are democratically elected and appointed by all of you. ఈ 302 మంది ఉండమంటే ఉంటాము రేపు 152 మంది యం.ఎల్.ఏలు మేము ఉండవద్దు అని ఓటుచేస్తే ఒక్క నిమిషంకూడ అధికారంలో ఉండటానికి వీలులేదు. మేము వెంటనే అధికారమునుండి తొలగిపోతాము ఒకపార్టీవారు పోతే, ఇంకో పార్టీవారు అధికారంలోకి వస్తారు. కాని "ఇది ప్రభుత్వమా ?" అని క్వశ్చన్ చేయటానికి మీరు ఎంకరేజ్ చేస్తే "ఇది ప్రభుత్వమా ?" అనే స్టేజ్‌కి మీరు తెచ్చిపెడితే మన దేశం ఏమవుతుంది. మన దేశానికి ఒక అయూబ్‌ఖాన్ కావాలి. అంతకంటె మార్గంలేదు. మీరు ప్రళయాన్ని ప్రోత్సహిస్తున్నారు. మీరు ప్రమాదాన్ని ప్రోత్సహిస్తున్నారు. చీఫ్‌మినిస్టర్‌తో సమానంగా ఒక యన్ జి ఓ ప్రతిదానికి కౌంటర్ స్టేట్‌మెంట్ ఇస్తూ (తిట్టుకు తిట్టు—బదులుకు బదులు) చెప్పే స్థితిలో మీరు ఎంకరేజ్ చేయదలచుకొన్నారా ? మేము ప్రతిపక్షాలను సంప్రదించకుండా. ప్రతిపక్షంతో ఆలోచించకుండా ఏదైనా నిర్ణయంచేస్తే, అప్పుడు మీరు ఆ విధంగా చేసిఉంటే, మీరు చేస్తున్న దానిని హర్షించేవాడిని. కాని మేము ఆ విధంగా చేయలేదు. ప్రతిపక్ష నాయకుని కమిటీలో వేశాము. అపోజిషన్ పార్టీవారిని కూడ కమిటీలో తీసుకొని నిర్ణయంచేసిన తర్వాతకూడ, ఇలాంటి ప్రమాదాన్ని తెచ్చగొడితే దేశానికి ఏమవుతుందో మీరు ఆలోచించారా ? ఒక చీప్ పాప్యులారిటీకోసం చూశామేకాని, అక్కడకు పోతే యన్.జి.ఓలు తప్పట్లు కొడతారని చూశామేగాని, ఎంత ప్రమాదం ప్రళయము వస్తున్నదో మీరు చూశారా ? "వీళ్ళెవరు మినిస్టర్లు ? వీళ్ళెవరు అసెంబ్లి ? మేం

కాదా ప్రభుత్వం ? ?" అని యన్.జి.ఓ. చెప్పే స్థితికి మీరు తెచ్చిపెడితే, ఇలాంటి సిద్ధాంతం ప్రాకిపోతే, ఈ దేశానికి ఎంత ప్రమాదమో ఎంత ప్రళయమో ఆలోచించుకోమని మిత్రులను కోరుతున్నాను.

ఈ రెండేళ్ళలో వారికి ఐదు కోట్ల రూపాయలు ఎక్కువ ఇచ్చాము. కేరళ ప్రభుత్వం ఇచ్చిన దానితో కంపేర్ చేసుకోమని కోరుతున్నాను ఇక్కడ యన్.జి.ఓలు కొద్దిగా అల్లరి చేస్తూంటే, బాధ్యతగల మనము (ఎవరైనా సరే, కమ్యూనిస్టులు కావచ్చును, డెమోక్రటిక్ పార్టీవారు కావచ్చును; లేదా మరో పార్టీ వారు కావచ్చును) వాళ్ళను ఎంకరేజ్ చేయటం మాత్రం సరైనది కాదు "ఇప్పటికే మీకు ఐదు కోట్లు ఇచ్చాము; ఇంకా ఐదు కోట్లు ఇవ్వాలంటే, ప్రజలు మమ్మల్ని ఏమంటారు ?" అని మీరు ధైర్యంగా ఎందుకు చెప్పలేదని అడుగుతున్నాను. నాకు ఎవరో చెప్పారు - "ఎలక్షన్స్‌లో మేమే పోలింగ్ ఆఫీసర్స్‌గా ఉంటాము. ఈ కాంగ్రెసు గతి చెబుతాము." అని ఒక యన్.జి.ఓ. రహస్యమాటలలో అన్నారట. అంత ప్రమాదమొస్తే, ఉన్న రెణ్ణాలయినా డెమోక్రసీని సేఫ్‌గా ఉంచామనే విశ్వాసంతో మేము బయటకు పోతాము. మావి, ముఖ్యమంత్రి పదవిగాని, మిగతా మంత్రుల పదవిగాని ఏమైనా శాశ్వతమైన ఉద్యోగాలా ? ప్రజాస్వామ్యంలో సరైన పని అనుకొన్నదానిని చేయటంద్వారా మేము అన్‌పాప్యులర్ అయిపోతే, అంత ప్రమాదం ఏమీ లేదు ఇంకా ఎవరో వస్తారుగాని, డెమోక్రసీ ఉంటుందిగా; డెమాక్రసీ పోకుండా, మేము కాకుండా ఇంకొకరు వస్తే ఏమీ ప్రమాదం లేదు కాని డెమాక్రసీ లేకపోతే మీరెక్కడ ఉంటారు ? మేము ఎక్కడ ఉంటాము ? అని అడుగుతున్నాను. డెమాక్రసీని ఒక గవర్నమెంటు ఎంప్లాయి క్రష్ చేయటానికి ప్రయత్నిస్తే, డెమాక్రసీ ఎక్కడ ఉంటుంది ? అసెంబ్లి ఎక్కడ ఉంటుంది ? మీరు ఎట్లాంటి ప్రమాద పరిస్థితికి దారితీస్తున్నారో ఆలోచించుకోండి.

చిన్న లచ్చన్నగారు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో ఏమీ పనిచేయలేదని అన్నారు. అది సరైనది కాదని అనుకుంటున్నాను. నాకు శ్రీకాకుళం జిల్లా ఫేవరేట్ జిల్లా అని మనం కర్నూలులో ఉన్నప్పుడు అందరూ అనుకోవటము అలవాటు. నాకు బాక్‌వర్డ్ ఏరియా అంటే, అభిమానము ఉంది. అందుచేత శ్రీకాకుళం జిల్లా అంటే అభిమానము ఉన్నది. అక్కడ 8, 10 చిన్న చిన్న ప్రాజెక్టులు ప్రారంభించాము. వాటికోరకు ఒక కోటి 50 లక్షలపైన ఖర్చుపెడుతున్నాము. కొన్ని ప్రాజెక్టులు పూర్తిఅయినవి. కొన్ని పూర్తవుతున్నవి. వాటివల్ల ప్రస్తుతం లాభం లేదన్నారు. వాటిని ఫ్యూచర్ జనరేషన్ కొరకు కడుతున్నాము. ఇప్పుడు లాభం ఉంటుందని కాదు. అక్కడ చిన్నవో, పెద్దవో, స్వర్ణముఖి, నాగావళి, వేదవతిపైన స్కీములు అమలుజరుపుతున్నాము. బ్రహ్మాండంగా డబ్బు ఖర్చుపెడుతున్నామని చెప్పముగాని, మిగతా జిల్లాలలో చేయునటువంటి మీడియమ్ స్కీములను ఆ జిల్లాలో

అమలుజరుపుతున్నామని నేను చెప్పగలను. అప్పుడే ఐదారు స్కీములు మొదలు పెట్టాము. ఇప్పుడు కూడా 4 మొదలుపెట్టాము. ఆ స్కీములు జరుగుతూంటే, "అసలు శ్రీకాకుళం జిల్లాలో పనులు చెయటంలేదు" అని అంటే నేను ఏమి చెప్పాలను.

వంశధారగురించి నేను ఇదివరకే చెప్పాను. నేను ఒరిస్సాపోయి చీఫ్ మినిస్టర్‌తో ఎగ్రిమెంటు చేసుకువస్తే, శ్రీకాకుళంనుంచి కొందరు సెంట్రల్ గవర్న్‌మెంటుకు పిటిషన్స్ పంపించారు. నా పైన పిటిషన్స్ సెంట్రల్ గవర్న్‌మెంటుకు పంపించారు. ఆ ప్రాజెక్టుకు ఫౌండేషన్ వెయ్యామనుకొన్నాము. అంతా అనుకూలంగా చేసుకొన్నాము. కాని "అంతా మునిగిపోతోంది; ప్రళయం రాబోతోంది, సంజీవరెడ్డి ఏదో చేస్తున్నాడు" అని ప్రచారం చేయటం జరిగింది. ప్రాజెక్టులు కట్టటానికి కూడ గ్రూపులదృష్ట్యా ఆలోచిస్తే ఎట్లా? "ఈ మూడు సైట్లున్నవి, ఏది మంచిదో చెప్పమని" ఆ పని చేసిన కృష్ణయ్యర్‌కు అప్పజెప్పాను, వారు చెప్పిన సైట్‌లో కడదామని, నేను ఒరిస్సాకు పోయి ఎగ్రిమెంటు తీసుకువచ్చినాను. అంతా రెడీ అయింది. ప్రారంభోత్సవం చేయటానికి డా. హార్లాల్ గారిని పిల్చాను. శ్రీకాకుళంలో వంశధారకు ఫౌండేషన్ వేయాలని పిలచాను. అది ఎక్కడ ఉన్నదని డా. హార్లాల్ గారు అడిగారు. వారి గదిలో మేప్ దగ్గరకు తీసుకువెళ్ళి చూపించమన్నారు. ఇది జరిగి రెండు సంవత్సరాలైంది. "మీరు భువనేశ్వరం రోగాని, కటక్‌లో గాని దిగి ట్రైనులో రావాలి. నేను స్పెషల్ ట్రయిన్ అరేంజ్ చేస్తాను; తరువాత 40 మైళ్ళు కారులో పోవాలి" అని చెప్పాను. ఆ స్టేజ్‌దాకా వచ్చింది. ఏదో గ్రూపులదృష్ట్యా చూచి 'మా స్థలాలు మునిగిపోతాయి. మా కొంపలుమునిగిపోతాయి' అని పిటీషన్సుపెట్టారు. ఎక్కడో అక్కడ స్థలము మునగకుండా ప్రాజెక్టులు కట్టగలమా? ఎక్కడ కట్టినా కొంత స్థలం మునగవలసిఉంటుంది. రి-ఎస్టిమేట్సుకు ఢిల్లీనుంచి వాటర్ పవర్ కమీషన్‌వారు కె. యల్. రావుగారిని పంపించారు. వాళ్ళు ఎప్రూవల్ ఇవ్వకపోతే నేను కట్టించలేనుకదా? వారు ఆ మూడు సైట్స్ కాదని, కొండల్లో మొదలుపెట్టారు. నన్ను ఏమి చేయమన్నారో చెప్పండి? మంచి పనికైనా మనం అందరూ అంగీకరించాలనే దృష్టిలేకపోతే యీ మినిస్ట్రియే కాదు, ఏ మినిస్ట్రీ అయినా ఏమి చేస్తుంది? మంచిపనికికూడ కొన్ని మోటివ్స్ క్రియేట్ చేసి పైకి పిటిషన్ వ్రాస్తే, వారు నిజమే ననుకొని ఎంక్వయిరీకి పంపించారు. ఎంక్వయిరీ జరుగుతున్నది. మళ్ళీ "రెడ్డివచ్చే మొదలు పెట్టాలి"—అనే శాస్త్రం ప్రకారం జరుగుతోంది. మళ్ళీ నేను విశాఖపట్టణం పోవాలి. నిన్న హరేకృష్ణమెహతాబ్‌గారు అసెంబ్లీలో చెబుతూ "ఎస్టిమేట్సుతయారు కానివ్వండి; తరువాత ఆలోచిస్తాము" అని అన్నారు. వంశధారకు, సీలేరుకు నేను ఫైట్ చేశానో లేదో లచ్చన్నగారికి తెలుసు. నేను ప్లానింగ్ కమీషన్‌తో మాట్లాడినప్పుడు వారు ఎదురుగుండానే ఉన్నారు. ఆ రోజుల్లో వారు మేము కేబినెట్‌లో ఉన్నాము. వారు ఎలక్ట్రిసిటీ మినిస్టర్‌గా ఉన్నారు; నేను ఇరిగేషన్ మినిస్టర్‌గా

ఉన్నాను. ఇద్దరముకలిసి ప్లానింగ్ కమీషన్ దగ్గరకుపోయాము What struggle I had put up there is a direct evidence ఇంకా వారు ఏదో పక్షపాతంతో చేశానని అనుకుంటే, అందుకు నేను నా ప్రచారం వెలిబుచ్చడంతప్ప వేరే చెప్పగలిగింది లేదు. నేను డిప్యూటీ చీఫ్ మినిస్టర్‌గా ఉన్నరోజులలో త్రివేదిగారు నన్ను అడిగారు. What is your ambition? అని As Irrigation Minister, I want Nagarjunasagar. Tungabhadra High level Canal, Vamsadhara అన్నాను "Wonderful! Go ahead. I will support you at Delhi" అని చెప్పారు "హై లెవెల్ కెనాల్ రాదు. ఇలాంటి స్కీము లేదు" అని మద్రాసు గవర్నమెంటులో వ్రాసిపెట్టారు. ఎంతవారి కొరకు ఎంతవిన్నగా ప్రయత్నం చేశాను. "మేము ఎంతప్రయత్నిస్తున్నా [illegible] ఏడుస్తున్నాము ఇరవైసంవత్సరాల నుండి [illegible] మీరు ప్రారంభోత్సవము జరపాలి" అని నా దగ్గరకు వచ్చారు నేను "కొంతకాలం వేచియుండండి, ప్రాజెక్టును ప్రారంభోత్సవం జరుపుతాను" అని చెప్పాను.

I might have committed hundreds and thousands of mistakes. But you do not give credit to any of these efforts made by me.

నరసింగరావుగారు సోషలిస్టుపార్టీ లీడర్. వారు లీడర్‌గా మొత్తం రాష్ట్రానికి సంబంధించి మాట్లాడవాడు వారు "సంజీవరెడ్డి తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌కు ప్రయత్నం చేస్తున్నాడు గాని, పోచంపాడు ప్రాజెక్టుకు ఏ మాత్రం కృషి చేయడం లేదు" అన్నారు. వారు అట్లా చెప్పటం చాలా దురదృష్టకరమైన విషయము. తుంగభద్రా హైలెవెల్ కెనాల్‌ను యీ నాడు చేర్చలేదు. అది యీ నాడు చేర్చింది కాదు. అది రెండవ ప్లానులో చేర్చబడింది ప్రకాశంగారి మినిస్ట్రీ ఫార్మ్ అవుతున్నప్పుడు ఢిల్లీ నుండి జవహర్లాల్ నెహ్రూగారు త్రివేదిగారికి అధికారమిచ్చి రెండు ప్రాజెక్టులు తీసుకొంటామని ఎనౌన్స్ చేయమన్నారు. అంతకు ముందు నేను ఢిల్లీ వెళ్ళి ప్లానింగ్ కమిటీ వారికి చెప్పగా "నాగార్జునసాగర్ గాని తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌గాని ఏదో ఒకటి కోరుకోండి. రెండూ ఇవ్వటానికి వీలులేదు" అని వారు అన్నారు. అప్పుడు నేను "అవి నాకు ఒకటి కుడికన్ను, ఒకటి ఎడమకన్ను లాంటివి. ఒక కన్ను ఉంచుకొని ఒక కన్ను తీసివేయమంటే ఎట్లా ఉంటుంది; ఇస్తే రెండూ ఇవ్వండి; లేకపోతే రెండూ వద్దు" అని ఆ నాడు గట్టిగానే పోట్లాడాను. ఆ నాడు ప్రొటెస్ట్ చేసి దెబ్బలాడి వచ్చాను. కొంచెము హీటెడ్ ఆర్గ్యుమెంట్స్ అయినవి. తరువాత ఆ విషయాన్ని జవహర్లాల్ నెహ్రూ లెవెల్‌కు తీసుకువెళ్ళటం, ఫైనాన్స్ మినిష్టర్‌గారు, ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ చైర్మన్‌గారు కలిసి ఆ

వెంటనే ఇస్తామని ఎనౌన్స్ చేయండని చెప్పటం జరిగింది. ఇదంతా 1954 లో జరిగింది. 1954 లో ఎనౌన్స్ చేశారు. 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వమే, త్రివేదిగారిచే పునాదిరాయి వేయటం జరిగింది. దానిని యీ పోచంపాడుకు ముడి పెడితే ఎట్లా? అది ఇదివరకే ప్లానులో చేర్చబడి ఉన్నది. అది ఇదివరకే బడ్జెట్‌లో చేర్చబడిఉంది ఎప్పుడో చెప్పిన ఆ తుంగభద్ర హైలెవెల్ కెనాల్ను పోచంపాడుకు ముడిపెట్టటం సరికాదు. ఎవరో తెలియనివారు ఆ విధంగా చెబితే అనుకోవచ్చును. ఒక పార్టీ లీడర్, అన్నీ తెలిసిన వారు ఆ విధంగా చెప్పటం సరిగా లేదు. పోచంపాడును ఇన్వెస్టిగేషన్సు బడ్జెట్లో పడిన దానిని లేవనెత్తారు. దానికి ప్రాధాన్యము ఇచ్చాము. దానికి 70, 80 కోట్లు ఖర్చు పెట్టాలి ఊరికే రిపోర్టు వ్రాసి పడేస్తే సరిపోదు. దానిని ఎట్లా శాంక్షన్ చేసుకోగలుగుతున్నది చూడాలి. దానిని మేజరు ప్రాజెక్టుగా తీసుకొంటున్నాము. తర్వాత దానిని ఎంతగానైనా పెంచుకోవచ్చు. ప్రస్తుతం రెండు లక్షల ఎకరాలకు నీరు వచ్చేటట్లు చేసినా, తర్వాత 20 లక్షల ఎకరాలకు నీరు వచ్చేటట్లుగ పెంచటానికి వీలుగా ప్లాను వేశాము. తరువాత దానిని మేజర్ ప్రాజెక్టుగా పెంచుకోవచ్చును. గోదావరిపైన ఒక రిజర్వాయర్ వస్తే ఎవరం ఎందుకు సంతోషించరు? తప్పకుండా సంతోషిస్తాము. గోదావరిపైన రిజర్వాయర్ వస్తే అది మనకు గర్వం కాదా? దాని "ఆంధ్ర-తెలంగాణా" భావంతో ముడిపెట్టటం బావ్యంకాదు. ఆ విధంగా తలిస్తే ఇదివరకు కట్టిన కృష్ణ, గోదావరి ఆనకట్టలను పడగొట్టాలి అన్నమాట. నాగార్జునసాగర్ ఆంధ్రదంటే ఎట్లా? అది ఆంధ్ర తెలంగాణాల కాదా? ప్రతిదానికి ఆంధ్ర, తెలంగాణా అనే దృష్టితో చూస్తే ఎట్లా. ఏ power project కట్టినా within a radius of 200 miles మనం power వాడుకోవాలి. మన దురదృష్టంవల్ల మనకు ఉన్న రెండు ప్రాజెక్టులు మచ్‌ఖండ్, తుంగభద్ర, ఒకటి Mysore state లోను, ఒకటి ఒరిస్సా state లోను ఉన్నాయి. ఈ రెండు lines కలిపే సరికి వందమైళ్ళు stepping down, stepping up, stepping down, stepping up అయి ఎంతో wastage leakage, అయిపోతున్నది. నవంబరు 30 వ తేదీ నాడు నేను, నరసింగరావుగారు, కె. యల్. రావుగారు, వెంకట కృష్ణయ్యగారు, Chief Engineers, ఢిల్లీ నుంచి వచ్చిన వాళ్ళు అందరము నాగార్జునసాగర్ దగ్గర కృష్ణ ఒడ్డున కూర్చుని, ఆనందంగా ఆ వైభవాన్ని చూస్తూ సంతోష పడుతూ. discuss చేశాము. నాగార్జునసాగర్‌కు complete benefits రావాలంటే దానిపైన reservoir కట్టాలని పూర్వమే investigate, చేశారు, సిద్ధేశ్వరం కూడ కట్టాలి అనుకున్నాం. నాగార్జునసాగర్ complete benefits రావాలంటే - power and irrigation- సిద్ధేశ్వరం కట్టినప్పుడే వస్తాయని వాళ్ళు అప్పుడే ఆలోచించారు. నాగార్జునసాగర్ sanction అయినప్పుడే సిద్ధేశ్వరం ప్రాజెక్టుకు మాకు

ఆక్షేపణలేదని ఆ నాడే Hyderabad Government చెప్పింది. కాని ఇప్పుడు మీరు లతో "Madras కు నీళ్ళు తీసుకు పోవాలి. అక్కడికి నీళ్ళు తీసుకు పోవాలి ఇక్కడికి నీళ్లు తీసుకు పోవాలి." అని స్కీములు వేసుకున్నాం నాగార్జునసాగర్ లాంటి బ్రహ్మాండమైన ప్రాజెక్టును పట్టుకుంటున్నాము. రాబోయే 10 ఏళ్ళలో ఏ ప్రాజెక్టు యివ్వాయి. వి చంపాలు, తుంగభద్ర high level channel, పోలవరం 'శ్రీ కొండ ఖర్చుపెట్టి చేసుకోవలసి ఉన్నాయి. ఇవన్నీ 3rd plan లోనో, 4th plan లోనో యింకా 5th plan కు కూడ మిగులుతుందేమో! ఇలాంటప్పుడు దానిని అడిగి లాభంలేదు. నేను ఉపన్యాసాలు చెప్పి సిద్ధేశ్వరం ప్రాజెక్టును సంపాదిస్తానంటే అడిగేందుకు అయినా feasible గా ఉండబడ్డా? So we have decided there, on the banks of Krishna on that day on the spur of the moment. ఇది మనకు వద్దు తీసివేద్దాము. Power Project పెట్టుకుంటాము దానివలన నెల్లూరు ప్రాంతం వరకు, కొద్దిగా రాయలసీమకు నీరు యివ్వవచ్చు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు 25, 26 కోట్లలో పూర్తి చేయడానికి వీలు అవుతుంది. 500,000 కోట్ల power తయారు అవుతుందని యింజనీర్లు కె. ఎల్. రావుగారు, వాళ్ళు ప్రోత్సాహం యిచ్చి report తయారు చేయించండి అంటే దానికి గాను ప్రయత్నం చేశాము ఇది ఒక్క ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన ప్రాజెక్టు మాత్రమే కాదు Power 200 మైళ్ళ లోపున ఉండాలంటే Hyderabad 100 miles లోపలనే ఉన్నది. వరంగల్లు నల్లగొండ తీసుకున్నా కూడ 200 miles కాదు. మిగిలిన political differences ఎన్ని ఉన్నా యిలాంటి వాటికైనా కలిసి ప్రయత్నం చేద్దామని అనుకోకుండా కలహం తెచ్చి పెడితే ఏమి చేసి ఏమి లాభం? "What is all this unnecessary trouble?" అని అనిపిస్తుంది. Now you understand the implication of a project. ఇక మీదటనైనా దయచేసి అవతల మాట్లాడండి. నా కేమీ ఆక్షేపణ లేదు అట్లా కాకుండా ఆ ప్రాజెక్టుకు దుమ్ము చల్లే విధంగా చేస్తే మన State కే ప్రమాదాన్ని కల్పించిన వాళ్ళం అవుతామని నేను చెప్తున్నాను. పోచంపాడుకు డబ్బు ఎందుకు allot చేయలేదు అన్నారు. Central Government's approval వచ్చిన తరువాత కదా డబ్బు allot చేసేది. The report is ready. It is in the press; perhaps it has already been printed. మొన్న American Ambassador వస్తే చూపించాము. చూడండయ్యా మా పోచంపాడు ప్రాజెక్టు ఎంత మంచి ప్రాజెక్టో, మీరు ఏదో కోట్లు ఖర్చు పెడుతున్నాం అంటున్నారు. మా State లో రెండు ప్రాజెక్టులు తీసుకొని చేయండి. రష్యా, భిలాయో ఏదో చేస్తున్నారు గదా! మీరు కూడ అలా తీసుకుని చేయకూడదా? ఎంత మంచి ప్రాజెక్టు పోచంపాడు అని literature యిచ్చాము. We are slowly proceeding పైగా

గోదావరికి shutters పెట్టడానికి provision చేర్పాలు ఉంటాయి ఏ ప్రదేశానా చేర్చామేమో బొటిడ్ ఓరోపరూపు ఇప్పిస్తామని చెబుతున్నారు. వారు ఇంకా మన్నీ చరాలు mention చేశాము. కోటి పాటం ఆ మాట అనగింతా ఆ పేద ఏరియాలో 20, 30, కోట్లు ఖర్చుపెట్టారా గోదావరిమీద కట్టడానికి కూడా "we are prepared to take it up provided the East Godavari and West Godavari people are prepared to give the complete loan of the whole amount" అని అన్నారు. ఆ ప్రదేశ మనుష్యులు అప్పు ఇస్తారా అని అన్నారు. [illegible] కూడా ఏమి ప్రాంతీయాభిమానం అని [illegible] ప్రాంతీయాభిమానం [illegible] ప్రాంతీయాభిమానం వెల్లడి అవుతుందేగాని [illegible] కాదు.

ఈసారి budget speeches చాలా బాగా ఉన్నవి. ప్రత్యేకంగా శ్రీ [illegible] గారు చాలా constructiveగా మాట్లాడారు. I must really thank everybody. అక్కడక్కడ కొంచెం one ounce of substance and one ton of emotion పుద్రేకం ఉన్నా మొత్తంమీద [illegible] level లో మాట్లాడి ఉన్నారు. ఇలాంటివి [illegible] గా కాదు. దేశానికి [illegible] Give complete support in these three projects – Srisailam Hydel-project, Pochampad and fertiliser factory. There can be no difference 302 మంది మెంబర్లు support చేయడానికి సిద్ధంగా ఉన్నాం. అందుచేత ఈ మూడింటిని తీసుకుందాం.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు (నరసాపురం [illegible]): శ్రీశైలం [illegible] చెలవివ్వలేదండి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: దీనికి sanction [illegible] ఉన్నది. Budget లో ఉన్నది. That is a project which we are beginning now. There is no question of Sanction. First stage sanction అయిపోయింది కాబట్టి దాని విషయంలో [illegible] ఎందుకు. Perpetual గా దేశానికి ఉపయోగపడే 3 important major schemes విషయంలో మాలో ఎవరికి భేదాభిప్రాయం లేదు. పార్లమెంటు మెంబర్లతో [illegible]. ఆంధ్రప్రదేశంలో 60, 70 మంది పార్లమెంటు మెంబర్లు ఉన్నారు. 3, 4 నెలలకొకసారి పార్లమెంటు మెంబర్లందరిని [illegible]. [illegible] అని కాకుండా అందరిని పిలుస్తాము. [illegible] rules లో వ్రాసిపెట్టేదు. [illegible] అంతా [illegible] ఉన్నారు కాబట్టి [illegible]. ఇవి National works. ఈ మూడింటి విషయంలో targets పెట్టు [illegible]

రము కలిసి పనిచేసుకుంటే ఏమైన చేయడానికి వీలుఅవుతుంది. Lower level లో corruption ఉన్నదని రావి నారాయణరెడ్డిగారు చెప్పారు. సరిచేయడానికి అందరము కలిసి ఆలోచిద్దాం అన్నాను. ఏమైన మార్గాలు చెపితే అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాను Official level లో కూడ ఆలోచిస్తున్నాం We shall try to consider that.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి: Lower level అని చెప్పలేదు. మొత్తంమీద corruption ఉన్నదని చెప్పాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: వారు చెప్పారో లేదో నేను వినలేదు కాని opposition వారు, democratic వారు కూడ ప్రభుత్వంలో corruption rampant గా ఉన్నాయని చెప్పారు Corruption అని బెజవాడలో తీర్మానం pass చేశారు. దానికి నేను ఏదో సమాధానం చెప్పాననుకొంటి. కాని యిది చాల regrettable. ఏ level లో corruption ఉన్నది? Official level లోనా? Cabinet లోనా It is a serious matter. అంత light గా తీసుకుని ప్రభుత్వం పారేసే వాళ్ళం అనుకున్నారేమో! 200 ఓట్లు majority ఉన్నదని కాదు If there are two people to say that this is bad, I think we must also consider that. ఏ పార్టీ నన్ను support చేస్తున్నదని కాదు. 302 మందిలో 300 మంది support చేసి మిగిలిన యిద్దరు యిలాంటి ఆక్షేపణ ఉన్నదన్నప్పుడు ఏ ముఖ్యమంత్రియైనా సరే, ఎవరైనా సరే తీవ్రంగా ఆలోచించాలి It is a serious matter He does not deserve to stay there a minute more. Majority, minority లకు సంబంధించినది కాదు యిది. రాష్ట్రంయొక్క prestige. మీరు ఎన్నుకున్న Government, మిమ్మల్ని represent చేస్తున్న Government corrupt గా ఉన్నదన్నప్పుడు నాయకుడుగా బాధ్యతతో చెబుతున్నాను. Even Congress men must rebel and say 'these fellows must be kicked out'. దానికి సందేహం లేదు. ఏ level లో ఉన్నదో. ఏ Minister ఎట్లా behave చేశాడో అక్కడెక్కడో తీర్మానాలు pass చేసే బదులు ఎప్పుడయిన ఏ ఒక్క instance అయినా, నా దృష్టికి తెచ్చారా? డిసెంబరు నెలలోనే కదా విడిపోయాం. రెండేళ్లనుంచి కలిసే ఉన్నాం కదా? ఒక్కటూరి అయినా నా దృష్టికి తెచ్చారా? నేను పనికిమాలినవాడిని. నా దృష్టికి తేవద్దు. ఫలానామంత్రి ఫలానా విధంగా ప్రవర్తిస్తున్నాడు అని, యింకా మిగిలిన allegations యివన్నీ నెహ్రూగారికిచ్చిన petition లోగాని, ఢేబర్ గారికి యిచ్చిన petition లోగాని వ్రాసి ఉంటే బాగుండేది కదా? నేను నియంతనే కావచ్చు. నా యిష్టం వచ్చిన వాళ్ళందరిని మంత్రులుగా వేసుకున్నాను. ఈయన కంటా 'yes' men అన్నారు అంటే నేను గర్విస్తున్నాను. రంగారెడ్డిగారిలాంటి

Senior, total sacrifice చేసిన వ్యక్తి కళా వెంకటరావు. నరసింగరావుగారు, వెంకటరెడ్డిగారు మొదలైన పెద్దలందరంకలిసి పనిచేసుకుంటున్నాం అంటే గర్విస్తున్నాను కాని, విచారపడడం లేదు. వీళ్ళందరు co-operate చేస్తున్నారు. Cabinet లో co-operation యివ్వనివాళ్ళనే వేసుకుంటామని అడ్డుతగిలే పుల్లలు పెట్టే వాళ్ళను ఏ Cheif Minister అయినా వేసుకుంటాడా ? నన్ను 'డిక్టేటరు' అనండి, ఏమైనా అనండి, నాకేమీ ఆక్షేపణ లేదు. దానికి సిగ్గుపడవలసిన అవసరం కూడా లేదు. లేక — 'చేయవలసిన పనులను సంజీవరెడ్డి చేయలేదు' అనండి. దానికి సిగ్గుపడటం లేదు. నేనేమైనా సర్వజ్ఞుడనా ? తప్పులు చేసి వుంటాము. చేయవలసింది చేయలేదని గాని, చేసింది తప్పు అనిగాని, ఏమన్నప్పటికి నాకు ఆక్షేపణ లేదు. ఈ విషయం మాత్రం 'మెజారిటీ', 'మైనారిటీ'లపై ఆధారపడినదికాదు. ఓట్లపై లెక్కించబడే విషయంకాదు. ఒక వ్యక్తియొక్క character కు సంబంధించినది. దీనిని గురించి వ్రశ్నించేటప్పుడు ప్రతివాళ్లు — either they must clear up or get out. దీనికి వేరే మార్గం లేదు నేనీ విషయాన్ని కాంగ్రెసు సభ్యులు గుర్తించవలసిందిగా కూడ కోరుతున్నాను. A corrupt man is a corrupt man to whichever party he may belong. Everybody must rebel and see to the State's duty. ఏ లెవెల్ లో corruption వుంది ? క్రింది లెవెల్ లో వుంటే దానిని ఏ విధంగా మనము పరిష్కరించుకోవాలి ? ఇది సాధ్యమయ్యే పనియేనా ? వెంటనే clear-up చేసుకోవలసిన విషయమిది శ్రీ నారాయణరెడ్డిగారు చెప్పదలచారు. ముఖ్యమైన ఈ విషయాన్ని నేను ఆఖరున చర్చించవలయునని పెట్టుకున్నాను. దీనిని ఎలా clear-up చేసుకోవాలి ? దీనికి సంబంధించి ఒక్క instance ను కూడా నా దృష్టికి తీసుకు రాలేదు శ్రీ నారాయణరెడ్డిగారిని వినవలసినదిగా కోరుతున్నాను ఐదారు నెలల క్రిందట శ్రీ ఢేబర్ నాతో మాట్లాడుతూ — "ఎన్నో పెటిషన్లు వచ్చాయి మీ పార్టీల నుంచి కాని యిలాంటి ఛార్జి ఏ పెటిషనులోను లేదు నీ ప్రభుత్వానికి అంతో యింతో గౌరవ ప్రతిష్ఠ నిలుపుకున్నవంటే—అందుకు యిదే కారణం" అని అన్నారు. అది నేను మొత్తం రాష్ట్రానికే గౌరవంగా భావించాను. మిగిలిన రాష్ట్రాలలో పార్టీలు లేవా ? వున్నాయి. దెబ్బలాడుకుంటున్నారు. ఒక మంత్రివర్గం పోయి యింకో మంత్రివర్గం వస్తున్నది. ఎన్నో మార్పులు జరుగుతున్నాయి. మనం ఇక్కడ శాసనసభలో..

మిస్టర్ స్పీకర్ . మంత్రివర్గం corrupt గా వుందని అన్నారా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : మంత్రివర్గం అనలేదు గవర్నమెంటు అన్నారు లెండి.

ఒక విషయం జాగ్రత్తగా ఆలోచించాలి. ఇది మనందరికీ సంబంధించిన విషయం. అందరమూ జాగ్రత్తగా పరిశీలించాలి. ఎంక్వయిరీ జరిపించడానికి ఒక

[illegible] అనుకుంటే Corruption [illegible] high level [illegible] జస్టిసు [illegible] మయిద్దా [illegible]. [illegible] higher level లో వున్న [illegible] వృద్ధేశము [illegible] కోవాలి. చంపాలి. We should not allow it [illegible] న్న [illegible] ఎదుట [illegible] వారు పెద్దలు [illegible] వున్నారు. పార్టీ లీడర్లు, ఒకరిద్దరు [illegible] వారితో [illegible] సహాయము చేయవలెను. దానికి ముందు మనం తేల్చుకోవలసిన [illegible] ఒకటి వుంది Corruption ఏ level లో వుంది? అనేదే అది [illegible] ఈ విధంగా [illegible]

పెరిగిపోతున్న విషయంలో daring steps తీసుకున్నది [illegible] విషయంలో కేంద్రాన్ని గట్టిగా అడగలేదని శ్రీ నరసింగరావు గారు అన్నారు [illegible] ప్రముఖ సహాయము పొందవలసిన [illegible] వ్యవహారాన్ని ముందు [illegible]. అని మరొకసారి [illegible] We shall see that something concrete is done before 1959.

అధ్యక్షా, [illegible] నాపై [illegible] పాలని శ్రీ నెహ్రూ, వినోబాజీ స్థాయిలో [illegible] చెప్పారు, [illegible] political sufferer గా నాకు land ఇచ్చినారనే [illegible] చెప్పాము. దీనిని గురించి ఈ నాడు కాదు జరిగింది, ఎప్పుడో జరిగింది యిది. సంజీవరెడ్డి చీఫ్ మినిస్టర్, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ రాష్ట్ర కాంగ్రెసు ప్రెసిడెంటు, మద్రాసులో మంత్రి [illegible] 1945లో [illegible], శ్రీ కళా వెంకటరావు గారు [illegible] scheme ను [illegible] Unfortunate scheme-- నా కోసమే [illegible] పెట్టారని అంటారు. అప్పుడు నేను మంత్రిని కాదు. I was an ordinary member like any one of you. ఆ రోజున నేను నా నియోజక వర్గమైన [illegible] కాంగ్రెసు వాళ్ళను [illegible]. [illegible] పల్లి అనే చోట 200 ఎకరాల waste land వుంది ఆ ప్రదేశమంతా [illegible] లతో నిండివుంది 200 acres of land untouched by any human hand at any stage. [illegible] 200 ఎకరాలు [illegible] చేశాను ఆ తరువాత నేను చేసిందేమిటి? [illegible] 15 ఎకరాలు [illegible] G. O. But I called all the congress people and told them. 15 ఎకరాల చొప్పున అయితే కొద్ది మందికే వస్తుంది. [illegible] అయిదెకరాల చొప్పున అయితే బాగుంటుంది. Let us have it as a colony అని. సంజీవరెడ్డి ఒక్కడే

యిదంతా తీసుకోలేదు. శ్రీ చిదంబరరెడ్డి, శ్రీ జె. సి. నాయర్, శ్రీ రామాచార్లు శ్రీ వి. రామారావు, యింకొక సబ్-యిన్‌స్పెక్టరు మొదలైన వారంతా. కవబద్ధ వాళ్లందరితో చెప్పానే. సంజీవరెడ్డి ఒక్కడే లక్షలు గడించి భోంచేసే స్కీము కాదది, పన్నెండేళ్ళు దీనిని గురించి ప్రచారం సాగించారు. ఒక్క సంజీవరెడ్డికే కాదు, రాష్ట్రంలో పదివేల మందికి యిచ్చారు. ఆ భూమి అయినా వుపయోగపడిందా ? It is a useles land. బావులు త్రవ్వించడానికి ఎన్ని రూపాయిలు ఖర్చు పెట్టినా దాని గొంతులోకి పోవడమే గాని, ఒక్క చుక్క నీరు రాలేదు. వ్యవసాయం చేద్దామనుకుని విత్తనం వేస్తే ఒక్క మొలక మొలవలేదు. అన్ని ప్రయత్నాలూ వేసి వదిలి పెట్టారు. పాపం రామాచార్లుగారు ఎంతో ఖర్చు పెట్టినారు. పెడుతున్నారు. అప్పు తీసుకొచ్చి దాని మీద పెట్టారు. ఇంకా కొత్త అప్పులు తెస్తున్నారేమో ఆ అప్పు ఎప్పటికి తీరుతుందో !

శ్రీ పి. రామాచార్లు : ఈ జన్మలో తీరేట్లు లేదు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అవును. అట్లాగే వుండి కొనుక్కున్నారు. ఆ భూమిపై వారెంతో ఖర్చు పెట్టినారు. ఇన్ని ఎన్ని అంతా అక్కడే వుంటారు. గనుక ఆ భూమిపై వారెంతో ఖర్చు పెట్టినారు. ఇన్ని ఏళ్ళు అయినతరువాత మరల దీనిని గురించి యీ మధ్య విశాలాంధ్రలో publish చేస్తే నాకు చాలా విచారం కలిగింది విడిచి పెట్టేయవలసింది ఎప్పుడో. విడిచిపెడితే తప్పుచేసినట్లే గదా ! ఎవరో నలుగురు 'మువ్వు గాడిద మీద కూర్చున్నావు' అంటే దానిని భుజం మీద మోసినట్లుగా అవుతుంది. విడిచి పెట్టేయడం పొరపాటు నేనీ విషయం వినోబాభావే గారితో చెప్పాను. 'correct' అన్నారాయన. ఎవరో ఆ భూమి లక్ష రూపాయిలు అవుతుంది అన్నారు. అంతా కాంగ్రెసు వాళ్లే తీసుకోలేదే! Opposition లో కూడా కొంత మందికి పట్టిందే ! నాపని రాళ్లు విరుచుకోడానికి మాత్రమే ఎందుకు వుపయోగించుకోవాలి ? దానికి నాకు ఆక్షేపణ లేదు నా పెద్దతండ్రి తాతలు గడించియిచ్చిన ఆస్తి యిప్పటికి ఏగంహారతి కర్పూరంలా హరించి పోయింది. మంత్రిగావుంటే డబ్బు, యిల్లు, భూములు సంపాదిస్తాడు అనుకోవడం పొరపాటు. నా యింట్లో వచ్చేది, యిక్కడి జీతం— బియ్యం, బేడలు, నెయ్యి ఎప్పుడూ నేను యింటి నుండి తెప్పించు కొంటాము. ఒక్క బొట్టు నెయ్యి యిక్కడ కొనలేదు. ఇవాళ నిన్న కాదు, 10 ఏళ్ల నుండి నేను మంత్రిగా వుంటున్నాను. ఈ పది ఏళ్లలో పదివేల రూపాయిలు saving లేదు. అంతే గాక— 70 ఎకరాల భూమి అమ్మాను. ఇవన్నీ చెప్పడం బాగుండదు. ముఖ్యమంత్రిని అయినాక రహస్యంగా రిజిష్ట్రారును యింటికి పిలుచుకొని ఒక ప్లాటు అమ్మి కో-ఆపరేటివ్ స్టోర్సులో అప్పులు యిచ్చి వచ్చాను. పరొకసారి రిజిష్ట్రారును పిలిచి— నా తమ్ముడు రాజశేఖర్ కు— He may be a Communist, but he is my brother—పనరు పట్టాయిప్పించి దీని అమ్మరా అప్పా! వచ్చే సంవత్సరానికి నాకు కొంత డబ్బు కావలసివస్తుంది.

పెళ్ళిళ్లు పేరంటాలు వున్నాయి" అన్నాను. ఈ అయిదెకరాలు నన్ను రక్షిస్తాయా?
ఎవరో పెద్ద మనిషి వ్రాశాడు

I am making an announcement here. Let him take over this. I will give him Rs 10,000 commission and the other 90,000 it shall not come to me or to my children. It shall go to some public cause Let him come now. డబ్బు మనిషికి గౌరవాన్నిస్తుందా? డబ్బే మనిషికి గౌరవాన్ని యిస్తే యీ అర్ధిసరీ సంజీవరెడ్డిని ముక్కోటి ఆంధ్రుల తరపున ముఖ్యమంత్రిని చేస్తారా! In every village, there are 10 people richer than me. డబ్బుకు తోడు మంచి గుణం వుంటేనే ఆ మనిషి నన్ను ఆకర్షిస్తాడు. Every Congress worker has been coming to me more frequently than the rich in Hyderabad and I am proud of it. ఈ అయిదు ఎకరాలు నన్ను పోషిస్తాయా?

మిస్టర్ స్పీకర్ : అయిదెకరాలా ! పదిహేనెకరాలా !

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అయిదెకరాలేనండి. తప్పు ఏమైనా చేస్తే యిక్కడనే condemn చెయ్యాలి. ఈ రాష్ట్రంలో జరిగేవన్నీ ఢిల్లీ ప్రభుత్వానికి తెలుస్తాయి. వాళ్ళు "ఆంధ్రులు ఎప్పుడూ యింతే. కీచులాడుకోవడమే వాళ్ళ పని" అనుకుంటారు నన్ను చులకన చేస్తే అపవాదాలు వేస్తే ఢిల్లీకి పోయినప్పుడు నేను తల వంచుకుని రావలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. తప్పులు ఏమైనా జరిగితే, యిక్కడనే remove చేయాలి. ఇప్పటికి పది ఏళ్ళ నుండి మంత్రిగా వుంటున్నాను. విసుగు వచ్చింది. మంత్రిగా వుండాలనే ఆసక్తి పోయింది.

మేము మంచి పనులు చేసేటప్పుడు అందరి సహకారం కావాలి. అందరూ సహకారం యివ్వాలి. కాని, ఒకరిపై మరొకరు నిందలు వేసుకోవడం మంచిదికాదు. మన State ను చులకనగా చూడడం మంచిది కాదు. Political గా ఏమైనా లోపాలుంటే చెప్పవచ్చు. Party programme బాగా లేదని కాని, మేము చేసే పని బాగా లేదనికాని, పని inefficient గా జరుగుతున్నది. వీరు inefficient, యోగ్యులుకారు, ఏమీ సరిగా జరగడంలేదు, చేయలేక పోతున్నారు. అని ఇక్కడనే చెప్పవచ్చు కదా? కాని ఢిల్లీ వెళ్ళినప్పుడు యీ House లోని 302 మంది సభ్యులు కూడ ఒక్కటే, మనమంతా ఒక్కటే అనే ధీమాతో support ఇస్తేనే కేంద్రం వారు ఏమైనా మనకు కావలసిన పనులు చేస్తారు. లేకపోతే ఆంధ్ర రాష్ట్రం కూడా ఏదో ఉందిలే అనుకుంటారు. 'One of the horses also ran' అన్నట్లుగా 'Andhra State also ran' అనే అభిప్రాయం వస్తుంది. మాది neglected State కాదు. forgotten state అని నేను Development Commi-

ttee లో చెప్పినాను, నా మాటకు విలువ ఉండాలంటే ఇక్కడి వారు ఇవ్వాలి కదా లేక పోతే నా మాటకు weight ఎట్లా ఉంటుంది? నేను ఏదో పార్టీ దృక్పథంతో, narrow దృక్పథంతో చేస్తుంటే వారు తిట్టినా ఫరవాలేదు కాని నేను ఢిల్లీ వెళ్లినా అక్కడి కమ్యూనిష్టులతో సంప్రదిస్తూ ఉంటాను. ఏ విషయం వచ్చినా ఇక్కడ పార్లమెంటు సభ్యులను కూడా పిలిచి మాట్లాడుతున్నాను ఈలాంటి విషయాలలో అందరి సహకారం కావాలి The State must go on; and the people must prosper. ఇది మన అందరి objective కాబట్టి యీ పనులు చేయడంలో సంపూర్ణమైన, హృదయ పూర్వకమైన సహకారం ఇవ్వవలసి గౌరవ సభ్యులను కోరుతున్నాను I do not expect any soft corner from any quarter మంచి పనులలో సహకారం ఇస్తూ, మన రాష్ట్రం యొక్క ప్రజలను అభివృద్ధి చేస్తారని విశ్వసిస్తున్నాను. మిత్రులందరి సహకారం లభిస్తుందని విశ్వసిస్తూ యీ అవకాశం ఇచ్చిన మీకు నా హృదయ పూర్వకమైన నమస్కారము అర్పిస్తున్నాను.

BUSINESS OF THE HOUSE

Mr. Speaker: I have to announce to the House that I have received the following letter from Mr. Krishnamachari.

> "I have resigned from the Independent group in the Legislature and have joined the Congress Legislature Party."

I have also to announce to the House that I have received a similar letter from Mr. Antayya:

> "I have resigned from the Independent group in the Legislature and have joined the Congress Legislature Party.'

మిస్టర్ స్పీకర్: వారిని మీ పార్టీలో చేర్చు కొన్నారా?

Sri N. Sanjeeva Reddy: Yes.

మిస్టర్ స్పీకర్: వీరిద్దరు మీ పార్టీ నుంచి రాజీనామా ఇచ్చారా శ్రీ గోపాలకృష్ణయ్యగారూ!

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: రాజీనామా ఇచ్చారు అందులో ఒకరి రాజీనామా ధైర్యంగా ఇవ్వలేక ఇంకొకరి ద్వారా పంపించారు.

శ్రీ జి నరసింహామూర్తి: వావిలాల గోపాల కృష్ణయ్యగారిని చూస్తే వారికి అంతభయమా?

GENERAL DISCUSSION ON THE BUDGET FOR 1959-60.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఇది మూడవ బడ్జెట్. మూడు బడ్జెట్లను ముగ్గురు ఆర్థికమంత్రులు ప్రవేశపెట్టిన విషయం మనందరికీ కూడ తెలుసు. ఇంతకు ముందు సంజీవరెడ్డి గారు తమ ఉపన్యాసాన్ని ముగిస్తూ బ్రహ్మాండమైన ప్రాజెక్టులన్నిటికి యావత్ అందరి సహకారంకూడ లభించినట్లయితే ఢిల్లీలో సాధించుకువస్తాము అని చెప్పారు. దానికి నేను ఒకే ఒక విషయం చెబుతున్నాను. మా సహకారం లేకపోవడమనే సమస్య లేదు మా సహకారం తీసుకోమని ఇదివరకు చెప్పాము. ఇప్పుడూ చెబుతున్నాము. ఈ విషయాన్ని వారు దృష్టిలో వుంచుకోవాలి. National Projects విషయంలో గాని, Industries స్థాపించుకొనే విషయంలో గాని opposition లో ఉండే అన్ని పార్టీలుకూడ సహకారం చేస్తాయి, చేయడంలేదనే సమస్యేలేదు; అందుకు సిద్ధంగా ఉన్నాము. ముఖ్యమంత్రిగారికి ఏమీ అనుమానం అక్కరలేదు. Administrative policies లో ఉన్న differences ను బట్టి వాటి విషయములో సహకారం చేసేదికూడ లేదు. ఇప్పుడు యీ బడ్జెట్ విషయం ఒక చిక్కుసమస్యగానే ఉన్నది. నాకు ఇచ్చిన time తక్కువగా ఉన్నది; చెప్పవలసిన విషయాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి అక్కడక్కడ ఉదాహరణగా mention చేస్తూ Pay Committee మీద వివరంగా మాట్లాడదలచుకొన్నాను.

మనం యీనాడు 100 కోట్ల బడ్జెటును ఇక్కడ అమలుచేస్తున్నాము. అందులో ఉన్న deficit 1.61 కోట్లు. Passengers మీద వేయబోయే surcharge ఇందులో include కాలేదు. అది వేస్తే 1.86 కోట్లు ఉంటుంది. ఇదివరకటి బడ్జెటు సమయాలలోకూడ మేము wasteful expenditure గురించి అనేక సూచనలు చేశాము కాని wasteful expenditure అనేది ప్రతి బడ్జెటులోనూ సాంప్రదాయ సిద్ధంగా వస్తూనేఉన్నది. దానిని తగ్గించడానికి ప్రభుత్వం ఎక్కడా పూనుకోవడంలేదు. ఈనాడు జమీందారులకు compensation క్రింద 99 లక్షల రూపాయలు ఇస్తున్నారు. ఇంతకు పూర్వం ఏది 10 నుంచి 20 లక్షలవరకు ఉండేది కాని యీనాడు 99 లక్షలు చేశారు. ఇది సహించరానటువంటి విషయం. ఈనాడు 99 లక్షల రూపాయలను జమీందారులకు compensation రూపంలో యిచ్చే స్థితిలో మన రాష్ట్రంలేదని నేను అనుకొంటున్నాను.

ఈ డబ్బు బాండ్ల రూపంలో ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఉన్నది. ఆ అధికారాన్ని సద్వినియోగం చేయాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ఒక తడవ ప్రశ్నోత్తరాల సందర్భంలో జమీందారులకు ఊరికే ఇస్తున్నాము అన్నట్లుగా ఆర్థికమంత్రిగారు చెప్పినారు. వారికి రెవిన్యూ సమస్యలలో పరిచయం కాని, గ్రిప్ కాని లేకపోవడం వల్ల ఆ విధంగా మాట్లాడినారు. Estates abolition చరిత్ర వారు చదివినట్లయితే ఆ ఎస్టేటు భూములమీద జమీందారులకు ఎట్టి హక్కులేదని పన్నులు వసూలు

చేసుకొనే అధికారానికి గాను ధనం పరిహారం రూపంలో ఇస్తున్నామని [illegible]ది అడుగునా, ఆనాడు బ్రిటిష్‌వారి పెత్తనం ఉన్నరోజుల్లో ఆ రకమైన శాసనం చేశామా లేదా. యీనాడైతే పరిహారం లేకుండా కూడా [illegible] హక్కు మనకు ఉన్నది [illegible] ఆనాడు commit అయినాము కనుక యిప్పుడు bonds రూపంలో [illegible] పోతుందని తెలియజేస్తున్నాను.

Civil Works క్రింద lumpsum provision [illegible] వాటికు సంబంధించినంతవరకు [illegible] accounts మాత్రం [illegible] ఈ మొత్తాన్ని [illegible] Economic [illegible] observe చేయవలెను [illegible] examine [illegible] యాంచాలి. ఈ విషయం ఇదివరకే [illegible] ex[illegible] చేయాలి. వివరాలు [illegible] amounts [illegible] time [illegible] I.C. of Local admini[illegible] 10 [illegible] Multiplication and distribution 50 లక్షలు [illegible] బడ్జటులో [illegible] provide [illegible] provisions [illegible] వారు [illegible] ఉన్నది.

ఈనాడు యూనివర్సిటీలకు grants తగ్గించిన విషయం [illegible] మంత్రి గారు [illegible] బాలా బాగుండేది. ఆంధ్ర యూనివర్సిటీకి 7.16 లక్షలు నుండి 5.16 లక్షలు చేశారు. [illegible] యూనివర్సిటీకి 10 లక్షలనుండి 7.16 లక్షలు చేశారు. 5 లక్షల రూపాయలు తగ్గించుటచే యూనివర్సిటీ [illegible] దెబ్బతింటుందో ఆలోచించాలని కోరుతున్నాను. ఉస్మానియా యూనివర్సిటీకి 57 లక్షల నుండి 52 లక్షలవరకు తగ్గించారు. ఇదివరకు ఉన్న గ్రాంటులను తగ్గించడం వల్ల ఎంత బాధ కలుగుతున్నదో గుర్తించాలని మంత్రివర్గం దృష్టికి తెస్తున్నాను. ఈనాటి బడ్జటు ఉపన్యాసంలో మన స్టేటులో ఉండే పరిస్థితి, కాంగ్రెసుపార్టీయొక్క policies ఏమీకూడ reflect కాలేదు. బడ్జటు మెమోరాండంలో ఉన్న విషయమునే బడ్జట్ స్టేట్‌మెంటులో ఉన్న revenue receipt కు summary గా ఇచ్చారు కాని, అంతకంటె ఏమీలేదు. నాగపూర్ కాంగ్రెసు సమావేశంలో land ceilings

గురించి, development of heavy industries గురించి, co-operative farming గురించి తీర్మానాలు pass చేశారు. ఆ తీర్మానాలు యీ బడ్జట్ ఉపన్యాసంలో reflect కాలేదు. అక్కడ తీర్మానాలు చేయడం అయిన తరువాత శాసనసభ సమావేశం కావడం యిదే మొదటిదగవ కాబట్టి వాటి ప్రతిబింబమును ఇక్కడ పొందుపరచవలసిన అవసరం ఉన్నది. కాని అది యీ బడ్జటులో ఎక్కడాలేదు.

ఇక Agriculture Department లో corruption జరగడంలేదని మంత్రిగారు చెప్పారు. అక్కడ జరిగే corruption ఇంత, అంత కాదని చెబుతున్నాను. బావుల విషయంలో subsidies, అప్పులు ఇవ్వడానికి యీనాడు కొన్ని లక్షల రూపాయలు కేటాయించాము. ఒక్కొక్క దానికి 500 నుంచి 700 రూపాయలవరకు loans ఇస్తున్నాము. తిమ్మారెడ్డిగారు భూమివున్నవాడల్లా భూస్వామేఅని చెబుతున్నారు, ప్రభుత్వం 700 రూపాయల అప్పుయిస్తే, ఇంకొక 700రూపాయలు పెట్టుకోగలిగినవారికి అప్పులు ఇస్తున్నారు. అయితే వందలకొలదీ ఎకరాలున్నవారికే యీ అప్పులు ముట్టేటట్టయితే ప్రజానీకం గతి ఏమికావాలి? కొంతమందికి subsidy రూపంలో ప్రభుత్వం యిచ్చే డబ్బు, వారు ప్రభుత్వానికిచ్చే పన్నుల కంటె ఎక్కువగా ఉంటున్నదని మంత్రివర్గ దృష్టికి తెస్తున్నాను. అయితే corruption నివారించడానికి మార్గాలు ఏమటి అని అడుగుతున్నారు. దీనికి మార్గాలు చెబుతూనే ఉన్నాము. Loans, subsidies యిచ్చే పాలసీలను నిర్ణయించాలి. ఆ డబ్బును ఎవరికిపడితే వారికి ఇవ్వడమేనా? తహశీల్దారుకు యీఅధికారం యిచ్చినట్లయితే యీనాడు (society as such) ఉండే పరిస్థితులలో మంచిదికాదు. అక్కడక్కడ కొంతమంది మంచి తహశీల్దారు లుండవచ్చును. కాని చాలామంది లంచాలు పుచ్చుకొంటున్నట్లు నా దృష్టికి వస్తున్నాయి. ఏ విధమైన సూత్రాలు, నియమాలు లేకుండా తహసీల్దారుకు యీ అధికారం యివ్వడంవల్ల corruption కు అవకాశాలేర్పడుతున్నాయి. లంచాలు పుచ్చుకొంటున్నట్లు రుజావు చేయమంటే అది సాధ్యంకాదు. ఈ నాడు లంచాలు ఇచ్చేవారు చెబుతారా, పుచ్చుకొనేవారు చెబుతారా? 700 రూపాయల loan కోసం 100 రూపాయలు తహసీల్దారుకు ముట్టజెప్పవలసి వుంటుంది. లేకపోతే అప్పుకూడ దొరకడంలేదు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: లంచాలు తీసుకోవడం అనేది ఉన్నదని నేను ఒప్పుకొంటున్నాను నివారించడానికి ఏమి చేయాలి? అదికూడ వారు చెప్పాలికదా!

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు: అందువల్ల యీ loans ఎవరికి ఇవ్వాలనేది నిర్ణయము చేయాలి. ఇన్ని ఎకరాల లోపున వున్న వారికి ఇవ్వాలని ఒక పరిమితి పెట్టండి. అంతే కాని పెద్దభూస్వాములకు బాగా డబ్బున్న వారికి యివ్వనవసరములేదు. దీనిని పరిశీలన చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను. అంతే కాదు; యీ రోజు దుబారా ఖర్చు చేస్తున్నట్లు

Budget Estimates లోనే బాగా కనపడుతుంది. Time లేక పోవడము వల్ల అవన్నీ పొందు పర్చలేక పోయాను. కొన్ని విషయాలు మాత్రము తెలియజేస్తాను. రాజభవన్ improvements కొరకు 1946 సంవత్సరము నుంచి ప్రతి సంవత్సరము అంతులేని ఖర్చు పెట్టబడుచున్నది ఏదో ఒక సంవత్సరమో లేక రెండు సంవత్సరములో repair చేయవచ్చును కాని 1,80 000 రూపాయలు ఒక పద్దు క్రింద, 1,10,000 ఇంకొక పద్దు క్రింద యీ రాజభవనముకై ఎందుకు ఖర్చు పెట్టవలసిన అవసరమున్నది? నాకు గవర్నర్ గారిపైన విపరీతమైన నమ్మకముంది. కాని లక్షల కొలది ఆ భవనానికి ఖర్చు పెట్టినట్లయితే అది దుర్వినియోగమౌతుంది. ఇటులనే దుబారా క్రింద అనేక పద్దులున్నవి. Civil Works క్రింద చూచినట్లయితే మంత్రుల భవనాలకు Electricity charges 50 వేల రూపాయలు యీ పద్దు క్రింద కనబడుచున్నది ఈ Electricity charges క్రింద పద్దును, మంత్రుల ప్రయాణపు ఖర్చుల క్రింద పద్దును తగ్గించక పోవడము చాల విచారకరమైన విషయము వీటిని తగ్గించుకోవలసిన అవసరమున్నదని చెప్పుచున్నాను. దీనితో బాటు ఇంకొక విషయము కూడా ఆర్థిక మంత్రిగారు చెప్పారు. దీనితో పూర్తిగా నేను ఏకీభవిస్తున్నాను ఈ రోజు మనము interest charges 6 కోట్లకు పైగా చెల్లిస్తున్నాము. వచ్చే సంవత్సరము ఇంకొక కోటి రూపాయలవరకు పెరగవచ్చును. కేంద్ర ప్రభుత్వము ఒక ప్రక్కన మన దగ్గర నుంచి interest charges క్రింద 6 లేక 7 కోట్లు వసూలు చేసుకుంటూ మనకు తిరిగి grants యిస్తున్నారంటే అది పెద్ద విశేషము కాదు. సంతానము గారి Finance Commission report లో వారు కొన్ని సూచనలు చేశారు. దానిలో యీ interest charges తగ్గించడానికి మార్గాలు సూచించారు. మన ఆర్థిక మంత్రిగారు కూడా వాటిని తగ్గించవలసిన అవసరమున్నదని తెలియ జేశారు. దానిని పూర్తిగా మేము కూడా బలపరుస్తున్నాము. తగ్గించడానికి మనము తప్పని సరిగా కేంద్ర ప్రభుత్వము మీద ఒత్తిడి చేయవలసిన అవసరమున్నదని విజ్ఞప్తి చేస్తున్నాను. తర్వాత రెండవ plan విషయంలో కొన్ని విషయాలు చెప్పవలసిన అవసరమున్నది. రెండవ ప్లాన్‌లో ఇంతవరకు కొంత ఖర్చు పెట్టినాము. మొత్తము మీద చూచినట్లయితే యీ ఏడాది నిరుటి కంటె ఎక్కువ ఖర్చు పెట్టబోవుచున్నాము. ఆర్థిక మంత్రిగారు కూడా వారి ఉపన్యాసములో revenue position చాల satisfactory గా వుందని తెలియజేశారు. మనమింతవరకు రెండవ plan క్రింద 90 కోట్లు ఖర్చు పెట్టామనుకుంటాను. ఇప్పుడు మూడు సంవత్సరాలలో 90 కోట్లు ఖర్చు పెట్టుతూ వచ్చాము. ఈ మొత్తము ఖర్చు పెట్టినపుడు మన State income కూడా పెరుగుతూ వచ్చిందని లెక్క వేస్తూ వచ్చాము. ఐతే మన ఆదాయము పెంచుకొనటానికి అదనంగా శిస్తులు వేసుకొనటానికి మాత్రము పూనుకోవలసి వచ్చింది కాని యీ existing taxation

ఎల్ల ఇంకా [illegible] ఆదాయము రాకపోవుచున్నది. ఎందుకు రాలేదని పరిశీలన చేయుటానికి మాత్రిము మంత్రి గారు కూడా [illegible]. [illegible] మనము స్పష్టంగా [illegible] అర్థంగా [illegible] ఈ భూమిపై [illegible] ఎక్కువగా [illegible] కాని మిగిలిన [illegible] ఎక్కువ రాబడి [illegible] సృష్టికి ఈ [illegible] మనమిందరా ఎక్కువ ఖర్చు పెట్టినాము [illegible] ఎక్కువగా [illegible] ఆదాయము పెరగడమే [illegible] దీనికి ఉదాహరణ [illegible] income [illegible]. రెండవ ప్లాన్ లో [illegible] రెండవ plan లో ఖర్చుపెట్టిన మొత్తాలను చూచినట్లయితే 1958-59 [illegible] 1957-58 [illegible] ఖర్చు పెట్టాము [illegible] మంత్రిగారు చెప్పారు [illegible] సృష్టికి [illegible] రాబట్టుకున్నాము [illegible] ఖర్చు పెట్టి proposition [illegible] ఎంత ఖర్చుపెట్టినారు [illegible] proportion to [illegible] మాత్రిము మంత్రి [illegible] 35 [illegible] రూపాయలు ఖర్చు చేయవలసిన [illegible] 17 [illegible] 74 [illegible] మాత్రము [illegible] మొత్తము [illegible] 14 [illegible] 45 [illegible] నెలలలో ఖర్చు [illegible] disproportion [illegible] ఖర్చు పెట్టుచున్నారో మీరే [illegible] Sanctions [illegible] estimates [illegible] staff [illegible]. మిగుతు staff [illegible] అప్పుడు 17 [illegible] 75 [illegible] ఖర్చు పెట్టగా [illegible] మిగిలిన 10 నెలలలో [illegible] 11 [illegible] 45 [illegible] ఖర్చు పెట్ట బోతున్నారు? ఇది సక్రమమైన [illegible] దుర్వినియోగం [illegible] సక్రమంగా ఖర్చు కాకుండునే విషయాన్ని [illegible] ఆర్థికమంత్రిగారిని అడుగుచున్నాను. ఈ defect మొదటి నుండి మన plan లో ఉంటూనే ఉన్నది. మొదటి సంవత్సరములోనే ఆదంతా మనకు క్రొత్త అని అనిపిస్తున్నది. ఇది అలవాటు క్రింద తయారై పోవుచున్నది. 1957-58 మొదటి 9 నెలలో 45% ఖర్చు అయితే 59% అయినదని వ్రాస్తున్నారు. ఇది డబ్బు వాడి దుర్వినియోగము కావడానికి మార్గము తప్ప మరేమి కాదు. ఒక్క విషయము చెప్పి తర్వాత Pay Committee విషయానికి వస్తాను. ఇక social welfare విషయములో చూచినట్లయితే 1957-58 సంవత్సరము 1958-59 సంవత్సరము పోల్చిచూచిన 58-59 లో Plan Provision లో తక్కువ

percentage ఖర్చు పెట్టబడినది 1957-58 లో 47.5%, ఖర్చు ఐతే 1958-59 లోని amount చూచి నట్లయితే 43.7% ఖర్చు ఐంది. అంటే ఎక్కువ పద్దు ఖర్చు ఐందని చెప్పడానికి అవకాశములేదు. 50% మనము ఖర్చు పెట్టలేకుండా పోవు చున్నాము. Social welfare కు గాను ఇంత తక్కువ ఖర్చు ఎందుకు పెట్టుంచో ఒకసారి పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది. అదే విధంగా minor irrigation కు కూడా చాల తక్కువ ఖర్చు పెట్టుందని నేను తీసుకొన్న లెక్కల ప్రకారము బుజువౌతుంది. Minor irrigation కు మొత్తము 63.0% ఖర్చు అయితే medium and major irrigation కు 50.9% మాత్రము ఖర్చు పౌతుంది. ఈ విధంగా minor irrigation కు plan provision లో ఎంత వున్నదో అంత కూడా ఖర్చు పెట్టలేకుండా పోతున్నారనే దావిషయము మనకు స్పష్టంగా బోధపడుతుంది.

Pay Committee విషయము చర్చించేందుకుముందు State Trading Corporation గురించి చెప్పవలసివుంది. ఈ విషయాన్ని గురించి మన బడ్జటు ఉపన్యాసములో ఎక్కడా mention చేయలేదు. ఈరోజున మనము ఇతర రాష్ట్రాలకు 40 లక్షల టన్నుల ధాన్యములో 10 లక్షల టన్నులు పంపించుటకు అవకాశమువుంది అని చెప్పుతున్నాము. క్రిందటి సంవత్సరము నవంబరు నెలలో ఒక్క కేరళ రాష్ట్రానికే 5 వేల టన్నుల ధాన్యము ఇచ్చినాము. బస్తాకు 40 రూ॥ల చొ॥న దానిపైన బస్తాకు 5 1/2 అణాలు యాతర ఖర్చులువేసుకొని అమ్మినాము. కాని ఆనాడు వున్న రేటు రు. 37-0 ల కంటె ఎక్కువలేదు. ఇంతకంటె ఎక్కువగా అంటే బస్తా 41 రూ॥లకు అమ్మడము న్యాయమా, అన్యాయమా అనేవిషయము నకు వెళ్ళను. కాని బస్తాకు 4 రూ॥లు చొ॥న ఏన State కు రావలసింది, అటువారికి పోతుందా. రైతుకురావలసింది మధ్య మిల్లర్లకు పోయింది. ఈ 10 లక్షల రూ॥లు ఒక పదిమంది మిల్లర్లకు మన ప్రభుత్వము చేకూర్చిపెట్టినందుకు విచారించవలసి వస్తోంది. కేరళరాష్ట్రాన్ని దోచి, ప్రజలనుపీల్చి పిప్పిచేసే ఈ మిల్లర్లకు దోచిపెట్టినారు. దీనిని మన State కు అయినా వచ్చుటకు ఎందుకు ప్రయత్నించలేదో నాకు అర్థము కాకుండావుంది. ఇక Pay కమిటీ విషయము ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఏమి చెపుతారో అనే దానిని మాట్లాడమన్నాను. Public ఉపన్యాసములో చెప్పినది, నేను పత్రికలలో చదివినవే వారు ఇప్పుడు చెప్పారు. కమ్యూనిష్టులు ఈ వుద్యమాన్ని లేవదీయుచున్నారనే వార్త పత్రికలలో చదివాను. నాకు ఆశ్చర్యము వేసింది. కమ్యూనిష్టులు ఈ వుద్యమము విషయము ఆలోచించకుండానే వారు అంతా ఆందోళనచేయడము D-Day observe చేయడం చేశారు. అలాంటప్పుడు ఇంత తమవటాయిగా మాట్లాడినారు. ఇలాంటి ఓపెన బయట మాట్లాడేటప్పుడు దీనిలో వుందోవంతు ప్రతిబింబించిన ఈ రకముగా మాట్లాడివుండరనే అభిప్రాయము నాకు

కలిగినవి అనకంటె ఎక్కువ చదువుకొన్నవారు ఆ వుద్యోగస్థులలో వుంటారు. వారు మేముచెప్పేమాటలు విని వీధులలోనికి వచ్చేస్తిని వస్తే చాలసంతోషం కమ్యూనిస్టు పార్టీకి ఈ రోజున అలాంటి బలముచేదనే బాధ. కమ్యూనిస్టులు రెచ్చగొట్టి నందువల్ల వారు వీధులలోనికి వచ్చారని అనడము పొరపాటు పదికోట్లు పంచిపెట్ట మంటే పంచిపెట్టడానికి సిద్ధంగా వున్నాము. Opposition వారిని confidence లోనికి తీసుకొన్న State ఏదయినావుందా అని వారు అడిగారు అదే ప్రశ్న నేనువేస్తున్నాను. Opposition leader Confidenceలోని తీసుకొన్నారు. దానిలోచెప్పినదానికి వారుసంతకముపెట్టారు. అది కాదని నేను అనడములేదు ఒక విషయము మీరుగుర్తించండి. మీరు దానిమీద ఆమోదిస్తున్నారు ? అంత రొందరగా ఎందుకు ప్రకటనచేశారు ? వారు చేయకపోతే మేమేరాత్నవేళాయని చెప్తున్నారు ఖమ్మం సభలో దానిలోవిషయాలను పరిశీలనచేసి తీర్మానము చేసింది దాని లోనిలోపాలను పురస్కరించుకొని ప్రభుత్వదృష్టికి తీసుకొని రావడానికి తీర్మానము చేసింది. ఆ తీర్మానము మా సుందరయ్యగారి ఆమోదముతోనే తీసుకొన్నాము దీని లోని లోపాలను వివరించకపోతే చాల ఆందోళనవస్తుంది అనే ఆలోచనతో ఆనిర్ణయముచేసినాము. అన్నివిషయాలలో ఎవ్వరము సమగ్రమైన విజ్ఞానులముకాము. అన్నివిషయాలు మనకేతెలుసును అని అనుకోవడము పొరపాటు. ఒకసారి Finance Ministerచేయడమువల్ల వచ్చిన అనుభవముచాలదు. బ్రహ్మానంద రెడ్డిగారిని personal గా అంటున్నానని అనుకోవద్దు Central Pay Committee, High Court Judges తోను, పెద్ద అనుభవము వున్నవారితోను వున్నది. కేరళ ప్రభుత్వము, మద్రాసు ప్రభుత్వము, అనుభవముకలిగిన జడ్జీలను ఎందుకు ఈ కమిటీలోవేసింది. దానికి ఒక్కటే కారణము అన్నీమనమే ఆలోచించి సరిదిద్దగలం అని అనుకోవడము పొరపాటు

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: కేరళ ప్రభుత్వం ఇచ్చిన scales ను వారు సమర్థిస్తున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: కొంచెం అధ్యక్షులవారు time ఇస్తే అంతాచెబుతాము, దానికి సమాధానముచెప్పి మీకమిటీలోని లోటులను బయటపెట్టగలము ఇప్పటికైనాసరే Pay కమిటీని discuss చేయడానికి రెండు రోజులు కావాలంటాము అంటే ఎందువల్ల మీరు అంగీకరించలేదు. ఇది అంతా మానెత్తిమీద రుద్దడానికి తప్ప మరేమీలేదు

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఒకసారి చూశాముగా ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: ఇంకొకతడవ కూడ చూడండి. ముఖ్య మంత్రిగారు చెప్పుతూ 6 కోట్లు ఖర్చుపెడుతున్నామని చెప్పారు ఇంకా ఇలాంటి

లెక్కలు ఎవ్వరు చెపుతున్నారో నాకు అర్థము కావడములేదు. N.G.O లు ఈ revised scales వల్ల మాకు లాభములేదు, మాకు అక్కరలేదు అంటూంటే ముఖ్యమంత్రిగారికి ఈ లెక్కలు ఎవరు ఇస్తున్నారో అర్థము కావడములేదు బడ్జెటులో 3 కోట్లు అని వ్రాసినారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అర్థము చేసుకొనకుండా మాట్లాడితే ఎట్లా : ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డ తరువాత 1-11-1956 నుంచి 5 కోట్లు అయినవని ముఖ్యమంత్రిగారు చెప్పారు. బడ్జెటులో 3 కోట్లు కేటాయించామని మనవి చేశాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : కొంచెము ఓపికగా వుంటే అన్నీ చెప్తాను. దీనికిగాను రెండు రోజులు కేటాయించమని కోరుతున్నాను. కొన్ని instances ఇస్తాను కేరళ scales ను సమర్థిస్తారా అని అడుగుతున్నారు, కేరళలో class IV employees కి మీరు సూచించిన దానికంటె మంచి scales నే ఇచ్చినారు House rent వుంది, D.A. ఎక్కువగా వుంది అనేక pay కమిటీ రిపోర్టులను చూశాము. చదివాము. కాని మీరు మీ కమిటీ రిపోర్టునే చదివివుంటారు. కేరళ పేకమిటీ రిపోర్టువుంది, అది చదివితే దానిలోని విషయాలు బోధపడుతవి. Central Pay కమిటీ రిపోర్టుకూడ ఒకసారి చదవండి. నందిగామలోవున్న ఉద్యోగస్తునికి హైదరాబాదులో వున్న ఉద్యోగస్థునికి ఇంటిఅద్దె ఒకే విధముగా వుంటుందా ? City Allowance విషయము ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, నేను interfere కావడములేదు. House rent విషయము ఎక్కడయినా వుందా అని అన్నారు. ఈ సందర్భములో ఒక విషయము చెపుతాను కమ్యూనిస్టు నాయకులు ఈ House rent ను pay లో merge చేస్తేమంచిదని చేసిన వివాదముమీదనే ఆ నిర్ణయమునకువచ్చితిమి అని నేను ఇప్పుడు చెపుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, కమిటీలోని విషయాలను బయటపెట్టదలచుకొంటే ఇక్కడ సుందరయ్యగారు వుంటే ఇంకా ఎక్కువ బయట పెట్టగలిగేవారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అందుకనే ఇంతవరకు బయటపెట్టలేదు.

శ్రీ జి. లచ్చన్న: పూర్తి వివేచనను సభఎదుట చర్చకు పెడితే బాగుంటుందని, పూర్తిగా తెలుసుకొనడానికి వీలువుంటుంది అని నా మనవి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : దానికి కావలసిన points ఇస్తామంటే చించిపారేస్తాము అన్నారట. అందుచే మీ ద్వారా ఇస్తాను ఇది ఒకసారి చదువు

కోమని చెప్పండి. తెలంగాణా teachers వి, N.G.O.లవి వారు ఇందులో వేశారు. ఇప్పటికైనా సరే దానిని కేవిల్‌మీద పెడితే బాగుంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : నా వద్ద వున్నవి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : తమరు చదివివుంటరు. వారు politicians గా వున్నారా, సమ్మె చేయడము ప్రపంచములో ఎక్కడయినా వుందా అన్నారు. దానిమీద నిలబడదలచుకొన్నారా ?

మిస్టర్ స్పీకర్ : శ్రీ వెంకటేశ్వర్లుగారూ, తమరు వారిని direct గా అడగటముతోటే జవాబులు చెప్పవలసివస్తుంది. ఆ విధముగా చేయడం మంచిది కాదు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Impersonal 'you' అని ఒకటి వుంది. ముఖ్యమంత్రిగారు ఇక్కడ లేరుకాని అక్కడ కూర్చొని బహుశాః వింటూనే వుంటారు. అందువల్ల చెపుతున్నాను. ఒక విషయము చెపుతాను. P&T employees strike చేసినపుడు నెహ్రూగారు వారికి interview ఇచ్చి వారు వారి కోర్కెలను తీర్చినా తీర్చకపోయినా మాట్లాడినారు. ఇక్కడ మీరు రావడానికి వీలులేదు. పోలీసులను పిలుస్తామని ఏమీ అనలేదు. Chief Secretary గారిని చూశారా, లేదా, అనే technical point తీసుకొని రావడం జరిగింది. చీఫ్ సెక్రటరీని కూడా వారు చూసారు. 3 కోట్లమందికి ప్రాతినిధ్యం వహిస్తున్నామనే ప్రభుత్వము ఆ మూడు కోట్లలో ఈ N.G.Os. రెండు లక్షలమంది కూడా భాగస్తులనే విషయాన్ని మరచి పోతోందా? వీరు మాకు ఈ కష్టాలు, ఇబ్బందులు ఉన్నాయి చెప్పుకొంటాము వినండని అడిగితే ముఖ్యమంత్రి ఎందువల్ల తిరస్కరించారు? Technical objections ఏమి వచ్చాయి. How can it be a technical matter? దానిలో technicality ఎక్కడయినా ఉన్నదా? ఎక్కడా లేదనే చెప్పాలి. ఇంగ్లాండు, పశ్చిమ జర్మనీ మొదలైన దేశాలలో ప్రభుత్వోద్యోగులు సమ్మెలుచేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. సెక్రెటేరియట్‌లో రు. 60/- లేక రు. 90/- లకు 1st class graduate గుమాస్తాగా రావాలంటే ఎవరు వస్తారు. ప్రక్కనున్న private compani.s లో 1st class graduates కు మంచి జీతాలు లభిస్తున్నాయి. Secretariat లో Rs. 90/-కి 1st class graduates కావాలి, తీరా promotion వచ్చే సమయానికి ఇంకొకరిని తీసుకొని వచ్చి పెడతారు. You have dealt the whole report in most unscientific manner. House rent ను జీతంతో కలిపివేశారు. దీనివల్ల ప్రభుత్వానికి ఎంత కలిపివస్తోందో చెప్పలేదు. Financial commitment సందర్భంలో కేంద్రప్రభుత్వంనుంచి మనకు దాదాపు రు. 2 కోట్లు లభిస్తున్నాయి. దీనిని కూడా

ఈ సందర్భంలో పేర్కొనలేదు. వీటన్నిటినీ వదలివేసి మొత్తం రు. 4 కోట్లు N G O.s క్రింద ఖర్చవుతుందని చెప్పడం న్యాయంకాదు

మద్రాసు ప్రభుత్వం వారు రు 17/- తమ ఉద్యోగులందరికీ జీతాలు పెంచారు. ఇంచుమించు వారికీ, మనకూ ఒకే రకమైన staff ఉంది. ఉద్యోగుల జీతాల విషయంలో ఈ రకంగా చేసిన ప్రభుత్వం మరొకటి లేదు. కొంతమంది జీతాలు తగ్గిన పరిస్థితులు కూడా ఉన్నాయి, తెలంగాణా జీతాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఎక్కువ జీతాలను తీసుకొనేవారి సంబర్భంలో తగ్గించినా బాధలేదు. కాని వారి జీతాలు తగ్గించడానికి మనకెవ్వరికీ అధికారంలేదు. తెలంగాణాలో రు. 45/- teachers కు ఇస్తున్నారంటే. అది ఎక్కువ జీతమని ఎవరైనా అనగలరా? ఉపాధ్యాయులు అదనంగా training పొందవలసి ఉన్నది. గనుక వారి యొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించి, హెచ్చు జీతాలు నిర్ణయించాలి. B. A B. Ed pass అయినవారి విలువలను మనం గుర్తించ లేకుండా ఉన్నాము. యూనివర్శిటీ ప్రొఫెసర్లకు ఎక్కువ జీతాలు ఇవ్వండి. మేము మీకు సహాయం చేస్తామని యూనివర్శిటీ గ్రాంట్సు కమీషన్ చెబుతున్నా మనం నిరాకరిస్తున్నాము. ఈ రోజు మంత్రుల జీతలు తగ్గి వాలని కాని. M. L. A. లకు జీతాలు తగ్గించాలని కాని మనం ఎప్పుడైనా ఆలోచించామా? లేదు. కానీ తక్కువ జీతాల వల్ల జీవనం గడపటమే దుర్లభంగా ఉన్న N. G. Os. teachers జీతాలను పెంచడానికి బదులు, తగ్గించడం ఏమి న్యాయమని అడుగుతున్నాను.

Weightage విషయంలో Central Pay Committee 3 సంవత్సరాలకు ఒకటి ఇస్తే, మన Pay Committee 5 సంవత్సరాలకు ఒకటి నిర్ణయించింది దీనిలో కూడా మొత్తం Service ను లెక్కలోకి తీసుకోకుండా, ప్రస్తుతం ఉన్న post లోకి (ప్రమోషన్ అయిన తర్వాత) వచ్చి ఎన్ని సంవత్సరాలైనదో దానినే లెక్కలోకి తీసుకోవాలన్నారు. దీనివల్ల 5 సంవత్సరాలకు ఇచ్చే ఒక weightage కూడా నిరుపయోగమవుతోంది. House Rent, City allowance విషయంలో చాలా అన్యాయం జరిగింది.

ఆనాడు కరంత్ కమిటీ cost of living index 160 pointsలో seal అయిపోతుందని పేర్కొనడం జరిగింది. కానీ దానికి విరుద్ధంగా ఈ నాడు 400 points వరకూ కూడా పెరిగింది. ఆ కరంత్ కమిటీనే ఆధారంగా చేసుకొని ఈ Pay Committee తన కార్యక్రమాన్ని సాగించి, మళ్లీ bungle చేసింది. The whole committee is nothing but bungling.

*Sri A V. Bhanoji Rao (Visakhapatnam) Mr. Speaker' Sir, I congratulate the hon. Finance Minister for presenting a 'surplus' budget: I call it a 'surplus' budget, because, on the 'revenue' side, it is 'surplus', and if we take the 'capital account' also, it is 'surplus'. But I do not think it is a proper way of looking at it. Anyhow, it has been the usual thing, I think, for the last 18 years that I have been attending the presentation of the budget being a legislator, for a deficit budget to be presented Of course, there are certain reasons why it should be a deficit budget. As Municipal Chairman also for 16 years or 18 years or whatever period it is, we had always had a deficit budget, the reason being that if we show a surplus and if we ask the Government for a grant or a loan, they will say "You have got a surplus budget. We do not think we will be able to give you anything First, utilise your surplus and then, of course, we will see about it". So, that is one of the reasons why even economists always say' 'Please show some sort of a deficit budget: thereby, you will gain the sympathy of either the Centre or the people".

There is one little thing. The hon. Finance Minister did not observe the democratic methods: rather, he forgot. Budget, as we all know is a very important thing, and a most important thing in the Legislature. It comes once a year. By it we cater to the needs of the people - more than 3 crores and odd of them I expected the hon. Finance Minister—why I say, he did not observe the democratic convention, is - he should have come, when he presented the budget, with a huchkan and shuridar and a bag As soon as he got down from the car, there must be photographers to click his photograph That is a democratic convention. In that big bag, he might be carrying scorpions or flowers: scorpions to sting, of course, for raising sales-tax or imposing a fresh or additional tax,— and flowers, to give relief to the ratepayers So, it is always kept in suspense, until the Finance Minister came with a big bag. I think Sri Gopala Reddy, for the last 3 or 2 budgets that he presented-I do not remember—always wore neatly a huchakan and came and presented the budget. I hope, next year the hon. Finance Minister will do the same thing. At the same time I would like, of course, on an important occasion like that this, the Treasury Benches must be streamlined: everybody must be neat and alert.

Well, Sir, Visakhapatnam, as you know, is a very important place. Everybody knows that. All the Ministers come there and very often too. But still the city is lacking in certain things. With greatest difficulty I was able to secure from the Centre, as a special case, one crore of rupees. As a special case, they gave it to me. Of course, I did not trouble the State Government, because they have no finances: I went straight to the Central Government and got one crore of rupees as a loan for the watersupply of Visakapatnam. Last year or year before that, there was some difficulty about that, but I think this year they must have rectified it and I think we will be able to get very good water for Visakhapatnam.

But there is one thing about which Visakhapatnam is troubled; it is about drainage. The scheme is ready. It is in the pigeon-holes of the Municipal office. It costs about nearly a crore of rupees. I do not know whether the Central Government will again come forward with another dole as a special case for Visakhapatnam. But I think it is time that the State Government should take interest in developing Visakhapatnam. It is the only outlet for the whole State and I wish the Government should pay special attention for the improvement of Visakhapatnam town.

Now I come to the Pay Committee Report. There has been a lot of criticism about the Pay Committee report. Being a member of the said Pay Committee, I think it is my duty to place a few facts before the hon. Members. When the pay committee was constituted, the most difficult problem we were faced with when we went into the question was that we had about 500 and odd categories of scales. With the greatest difficulty we had to reduce it to 43 categories. There was criticism again about the pay-scales, and another problem that we had to face was the difference of pay between Telangana and Andhra regions. As far as possible we tried to bring uniformity between the pay-scales of Telangana and the pay-scale of Andhra. We very well realised that the Andhra Pay-scales are very low, but we have taken the over-all structure of the whole thing, i. e., the finances of the State. If we could have our own way, we would certainly have met all the demands of the N. G. Os. Of course, we did, to a certain extent, so far as the finances of the State permitted.

In the terms of reference, we were asked to find out ways and means. That is, when we send our recommendations, we have to find ways and means to find money to implement our recommendations; and that was also a hurdle for us

In this context and against this background, I could say that out of 500 and odd categories, with great difficulty, we brought them to 38 categories; and in these 38 categories, we had to fit in the various previous grades. In this task of ours, I may say there are anomalies, which we also knew. but these anomalies, we know, could and should not block our report, because we promised to present the report by a certain date. Had we a little more time, and if we were not pressed hard for it, we would have at least reviewed those anomalies that existed I admit that there are anomalies and we thought we could represent these anomalies to the Government. As a matter of fact, I told the Chief Minister. After the report was presented, we discussed about it, and I pointed out to the Chief Minister saying 'Sir, there are some anomalies which the Government have to rectify, because the matter has passed out of our hands. Kindly rectify those things".

Not only that: we compared the figures with the figures of the Kerala, Madras and other States: we examined their report, their approach to the problem, and we considered as to how best we could implement our work. I am sure we have gave a little more in almost all cases and only a little less, may be in a few cases. So we cannot be blamed that we have not gone into the problem fully. This is so far as the scales of pay of a peon goes.

Then, Sir, it has been said that about 70 thousand teachers of District Boards have been provided and have been brought on par with the pay-scales of teachers in Government service. It is true the teachers are getting a meagre pay, whether working in aided or in unaided or District Board schools and their low pay is very pathetic. So the first thing that we had to do was to take up the case of No. 4 category, peons, and give them sufficient pay to live. That is the first thing we devoted ourselves to. Then we took up the case of teachers. Their lot, as I said just now was bad. There were 75,000 teachers in Andhra Pradesh. We brought in their salaries to

Government level. You could see how much it cost to the Government- that alone It would come to 4 crores, while others said that it is not so. But I can give the correct figures.

Sir, whenever we want to fix the salaries, to come to the calculated cost, we must take the averages before we could arrive at any particular thing. So we took the averages ; it comes to like this :

Salaries of Govt employees .. Rs. 1,85,00,000,

Dearness allowance etc ... Rs. 1,00,00,000.

Salaries of teachers in

District Boards ... Rs 1,19,00,000.

Dearness allowance ... Rs. 8,00,000.

That is the over-all picture of the whole thing. If we take the immediate cost of our recommendations, it costs Government, taking 60 per cent as the average cost. on salaries, exactly Rs 1,20,00,000 and 70 lakhs for teachers and D. A to Government employees and House Rent Allowance, Rs 70,00,000 and D. A. of teachers in District Boards is 5 lakhs. The immediate cost is roughly Rs. 2,65,00,000. They say, it may be 1 1/2 crores or one crore and even less than that. But that is not quite correct. The correct figure, as I said, is Rs. 2,65,00,000 to be spent by the Government in the course of the year. It is said that out of these 3 crores of rupees. Government of India would be paying about 2 crores. It is not a fact. Out of 3 crores, 60 lakhs is paid by the Government of India, the other amount the State Government itself has to bear. So that is also not a fact.

I do not wish to take much time of the House except of course to compare a few things. Taking into consideration the present pay of a peon, in a city he gets Rs. 53 before the recommendations, while after the recommendations he gets Rs 56/-. In District Headquarters he gets Rs. 47, while in Taluk Headquarters, he gets Rs. 45/-. Thus the increase in the first case is by Rs. 3/-, in the second case, by Rs. 9 and in the third case by Rs. 11/-, more than what each gets in the city, muffasil and Taluk headquarters respectively. Can it be said then, Sir, that the Pay Com-

mittee did not take into consideration all things You must accept one thing: and that is, that the Committee has to look into the state's finances and see how far the State can bear. On that basis only we have to base our recommendations Take for instance the case of L D Cs. There is one anomaly which we have to admit About the L D Cs in the city, they did not get much benefit That we have realised and we wanted to point that to the Government But it passed out of our hands We request that the Government should consider about these anomalies I think I have reported this matter, with the concurrence of the Finance Minister, to the Chief Minister. There are certain anomalies and I reqest that the Government should take up this matter and see that these anomalies are rectified so that we may satisfy the N G. Os

I will not take much time, Sir, except to say that we had done our very best We devoted much thought and time in coming to these recommendations and preparing the pay-scales. It is not possible to satisfy the whole lot, unless we have got enough money I am only sorry for one thing I have no personal contact with Sri Ravi Narayana Reddy, the present leader of the Opposition Party But to Mr. Sundarayya, I must congratulate and pay him encomiums for the way in which he co-operated with us in the Committee Differences of opinion, if any, were all thrashed out after a thorough discussion for two or three days and the Committee came to unanimous decisions So, I was surprised when the members of the opposition walked out yesterday The report was unanimous Of course, if the Opposition had at least pointed out the anamolies, I would have been glad. But it is not right, in my humble opinion, that they should walk out as a protest against the recommendations of the Committee especially when the Leader of the Opposition was a member of that Committee

Well, Sir, these are the few points which I wished to bring to the notice of the House. I could not discuss the other points as I did not have sufficient time.

Thank you.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): అధ్యక్షా, ఈ బడ్జెట్టు ప్రతిపాదనమీద మాట్లాడుటకు నాకీ అవకాశమిచ్చినందులకు మీకు నా ధన్యవాదాలు సమర్పిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీ గ్రూపులో నుంచి ఒక్కొక్కరే పోతున్నారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య : ఈ సందర్భంలో నాకు ఒక విషయం జ్ఞాపకము వస్తున్నది. ధర్మరాజుగారి స్వర్గారోహణంలోవలె ఒక్కొక్కరే జారి పోతున్నారు. ఎంత మంది పోతుంది లెక్క వేసుకోకుండా ముందుకు పోవడం నా పాపం. నేను మాత్రం నా భావాలతోటి నిలబడి ఉంటాను. నా దగ్గరకు వస్తే దేవాలయం. ఇంకొకరి దగ్గరకు పోతే విష్ణాలయం. కాంగ్రెసులోకి పోతే ఉద్యోగంగా ఉంటుంది. నా వెంట ఉంటే అవస్థలు పడవలసినదే. అందువల్ల సహజముగా విష్ణాలయానికి వెళ్తుంటారు. శివాలయానికి వెళ్ళరు. నా నియోజక వర్గానికి ప్రక్కన ఉన్న నియోజక వర్గం, నా పాత నియోజక వర్గంలో భాగం, ఆయన ప్రాంతానికి ప్రతినిధి అయిన శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఈ బడ్జెటు ప్రతిపాదించడం నాకు చాలా సంతోషదాయకంగా ఉంది. మన పంచవర్ష ప్రణాళికలు సక్రమంగా సాగవలెనంటే ప్రభుత్వ యంత్రాంగం బాగుగా పనిచేయాలి. మోటారు కారులో ఒక గాలన్ పెట్రోలు పోస్తే 20 మైళ్లు పరుగెత్తుతుంది. గాలను పెట్రోలు ఖరీదు రు.0 నుంచి రు. 5 లు అయినదని అరగాలన్ పెట్రోలు మాత్రమే పోస్తే కారు 10 మైళ్ళు మాత్రమే వెళ్ళి ఆగిపోతుంది. వస్తువుల ధరలు పెరిగిపోతే ఉద్యోగస్థులు సగం తింటే సగమే పని చేస్తారు. అందువల్ల పంచవర్ష ప్రణాళిక కుంటుపడుతుంది. జీతములను పెంచమని ఎన్. జి. ఓ. లు ఎంతో వినయ విధేయతలతో కోరారు. వారు మొదట పే కమిటీని వేయమన్నారు. వెంటనే ప్రభుత్వం ఆ విధంగా చేయక పోయినా తరువాత పే కమిటీని వేశారు. అయితే దానిలో ఎవరెవరు ఉన్నారన్నది సమస్య కాదు. మనము 300 మంది కలసి చేసినప్పటికి అడవిలో ఉన్న ఉద్యోగస్థునికి అన్నము దొరకకపోతే మాడిపోతాడనేది గుర్తించాలి. 600 పేజీల పుస్తకం ప్రచురించినా వారికి రెండు మెతుకులు లేకపోగా ఉన్న నాలుగు మెతుకులు పోతే, అయ్యా ఈ రిపోర్టులో ఈ లోపాలున్నాయి. వాటిని సవరించండి. మా కోరికలివి అని చెప్పుకున్నారు. కాని ప్రభుత్వం వినలేదు. ఒక రోజు పనిలోకి వెళ్లము అని చెప్పారు. అప్పటికి ప్రభుత్వానికి గుర్తుకు వచ్చింది. లెక్కలన్నీ చూచుకున్నారు. తప్పులున్నాయని అనుకొన్నారు. వాటిని సరిచేసుకుంటే బాగుంటుందనుకున్నారు. ఆ రోజున ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు ఆలోచించారు. ఆర్థిక మంత్రి గారు ఉద్యోగస్థులను వారి కార్యక్రమం నుంచి విరమించుకోమన్నారు, మేము ఆలోచిస్తాము అని అన్నారు. "మేము ఆఫీసులకు వస్తాము" అని ఉద్యోగస్థులు అన్నారు. వాళ్ళు చాలా ఉదారంగా ప్రవర్తించారు. అయితే ఉద్యోగస్థులకు న్యాయం చేకూర్చామనేదానికి ఇండికేటరు ఏమిటి ? ప్రథమ పంచవర్ష ప్రణాళిక ఆఖరు అయ్యే వరకి ప్రజల జీవన ప్రమాణం నూటికి 25 వంతులు పెరగవలెనన్నారు. ఆ విధంగా ఎన్. జి. ఓ.ల ఆదాయం పెరిగినదా ? అని ప్రశ్నిస్తున్నాను. అంచమును

[illegible] ...లోనే వారిలో నేను కూడా ఒకడను. ప్రభు
త్వం [illegible] ... ఎత్తుకొని పోలిసి వస్తుంది.
[illegible] ... కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు
కూడా [illegible] ... నెహ్రూగారు ఒక ఆర్డినెన్సును
[illegible] ... ఏమేమి సమస్యలు చేయ
[illegible] ... సమ్మె చేయలేదు. నిన్నటి
[illegible] ... విధేయులుగానే
[illegible] ... మంత్రిగారు కూడా వారి
[illegible] ...

[illegible] ... ఆర్థిక మంత్రిగారు
చెప్పినట్లుగా విన్నాను.

శ్రీ [illegible] గోపాలకృష్ణయ్య: ఆ మాట ఆర్థిక మంత్రిగారిని చెప్ప
మనండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: నేను ఏమన్నా ... వెంటాను.

శ్రీ [illegible] గోపాలకృష్ణయ్య: ఎన్. జి. ఓ. లు విధేయులతో
ప్రవర్తించి ..., వారి సమస్యలు గురించి పరిశీలిస్తామని చెప్పినందుకు మంత్రి
గారికి [illegible] ... విషయాలను ... పోయి, కోపపడకుండా ప్రభు
త్వం, [illegible] ఒక కుటుంబములో వారిగా మెలగవలెనని కోరుచున్నాను.
[illegible] ... ఏ విధంగా వున్నారో దృష్టిలో పెట్టుకొని ఎన్.జి.ఓ.ల
జీత భత్యాల [illegible] ... పరిశీలనం చేయవలెనని కోరుతున్నాను.

[illegible] ప్రాజెక్టుల విషయంలో శ్రీ సంజీవరెడ్డిగారు తీసుకుం
టున్న శ్రద్ధను నేను అభినందిస్తున్నాను. రాజకీయంగా ఎటువంటి భేదాభిప్రాయ
మున్నప్పటికీ ప్రాజెక్టులకు సంబంధించినంత వరకు ఎట్టి భేదాలు లేవు. అయితే
ఒక్క దిగులు మాత్రం వున్నది. ఇక్కడ జరిగిన అన్ని విషయములను గురించి
కేంద్ర ప్రభుత్వానికి గాని లేదా రాష్ట్ర ప్రభుత్వాధినేతలకు గాని చెబుతున్నారా
అనే సందేహం కలుగుతున్నది. వంశధారకు సంబంధించి శ్రీ మెహతాబ్ గారికి
ఏమీ వ్రాయలేదని వారన్నారు. అయితే వ్రాసారా లేదా అని మంత్రిగారిని అడిగితే
వ్రాయలేదని వారు చెప్పారు. ముఖ్యమంత్రిగారి మీద మాకు విశ్వాసమున్నది.
పోచంపాడు ప్రాజెక్టుకుగాని శ్రీశైలం ప్రాజెక్టుకుగాని, తుంగభద్ర ప్రాజెక్టుకుగాని
వ్యతిరేకత తెలిపే ఆంధ్రుడెవడు ఉండడు. ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రాని
కంతకు నాయకుడు. ప్రాజెక్టుల విషయంలో రాజకీయాల ప్రసక్తి లేకుండా అన్నిటిని
అమలు పరచేటట్లు చేయవలెనని కోరుతున్నాను. మనము ఎన్నో ప్రణాళికలను,

అమలు చేయదలచాం. అంతే ఈ కార్యక్రమాలను అమలు జరిపే యంత్రాంగము చాలా వర్ధకుల పైన ఆధారపడి ఉన్నది. ఇప్పటికి ఉద్యోగాలు [illegible] పోయినట్లయితే పనులు కొంచెంగా సాగవు. ఎందుచేత ఈ హైలెవెల్ కమిటీ వేయాలి ప్రభుత్వము తీర్చేవారిని వేయాలన్నది. వైసా [illegible] స్థితిత్వం వారు [illegible] వేస్తే లయిన చాలా సర్వీసెస్ గాగా [illegible] ఆ విధంగా కాకుండా సర్వోపయుక్తమైన సలహాలు ఇచ్చే వారిని హైపవర్ కమిటీలో సభ్యులుగా వేయాలి [illegible] సలహాలను బట్టి ఏమైనా తప్పులుంటే దిద్దుకోవాలి. మనము ఎన్నో కోట్ల రూపాయలను దేశపునర్నిర్మాణానికి ఖర్చు పెడుతున్నాము [illegible] దుర్వ్యయంలో కొన్ని కోట్ల రూపాయలు దండుగ అయినా బాధలేదు.

ఎవరు ఎన్ని మాటలు చెప్పినప్పటికినీ, ఎవరి పార్టీవారు ఎవరమికొంచెద మనేది ప్రతివారికి ఉంటుంది. ఒక్కొక్కటి నలుగురు కలిసేటప్పటికల్లా ఎవరు బలమెంత ఉన్నదని చూసుకొంటాడు. తమ అనుయాయులను పెంచుకోవడానికి ప్రజలమైన ప్రయత్నం చేస్తారు. సదాలోచన ఎవరైనా ఉంటే వదలిపెడతారేమో గాని, రాజకీయంగా ప్రతివారు [illegible] చేస్తారని నేను అనుకొంటున్నాను. కాని రాష్ట్రానికి ప్రజలకు సంబంధించిన విషయం ఏ ఉద్యమంలోనైనా గాని [illegible] ఇది నాది ఇది వారిది [illegible] అనే భావనతో unanimous గా ఉండవలసిన అవసరమున్నది [illegible] మెజారిటీ [illegible] చేయలేకపోయినట్లైతే, తమ జవాబుదారీ సరిగా [illegible] చెప్పుకొనవలసి ఉంటుంది. అది ఒకవేళ వారి మనస్సుకు కష్టమే అయినప్పటికీ, నేను మొఖమాటము పడవలసిన అవసరంలేదు. ఆ ప్రదేశములో ఉన్నటువంటి potentialities ఇంక ఏ రాష్ట్రంలోను లేవు. కాని ఈ వేళ ఏడు వారిన సొంత మెంతో ఉన్నది. ఒకప్పుడు రాజగోపాలచారిగారు మీకు తలకాయ లేదు అన్నాడు. కాని తెలంగాణాలోనూ విశాలాంధ్ర ఏర్పడినప్పుడు మాకు తలకాయ వచ్చిందని అనుకొన్నాము. విశాలాంధ్ర నిర్మాణంకొరకు అన్ని పార్టీల వారు ఇందుకు వచ్చి కృషి చేసినాము. మనకు అనేక పార్టీలు ఉన్నాయి. అనేక పార్టీలు, రాజకీయ తగాదాలు లేకపోయినట్లయితే జీవితంలేదు Sri S.K. Dey గారు గుంటూరు జిల్లాకు వచ్చినప్పుడు "కమ్యూనిటీ development గురించి నేను ఏమో అనుకొన్నాను. గుంటూరు జిల్లాలో ఏవేవో పార్టీలు పెట్టుకొని తగాదాలు పడుతున్నారని అంటే, నిజమే అనుకొన్నాను కాని ఇక్కడికి వచ్చిన తరువాత అదేమిటో అర్థమైందని" అన్నారు. ఆ ఊరిలో ఎన్నో పార్టీలు ఎన్ని తగాదాలు ఉన్నాయో అవన్నీ competitive గా ఉన్నాయని, నేను ఈ పని చేస్తానంటే, నేను చేస్తానని, నేను ఈ పనికి పదివేలు ఇస్తానంటే, నేను 20 వేలు ఇస్తానని ఈ విధంగా ప్రజలకొరకు ఒక competitive spirit తో work చేస్తున్నాయని, ఈ విధంగా ఉండడం చాలా అవసరమని అనుకొంటాను అని ఆయన అన్నారు. ఈ మాత్రం conflict

ఉన్నప్పుడేగాని సజీవంగా ఆంధ్రదేశం ఉండదని అందువల్ల నాకు సంతోషంగా ఉన్నదని అన్నారు. అందువల్ల మొత్తం ఉన్నటువంటి పరిస్థితిని ఆలోచించి, ఏపార్టీ వారైనా, ఎవరైనాసరే constructive suggestions ఇచ్చినట్లయితే, ఆ points తీసుకొని వాటిని consider చేసి తగువిధంగా చేయవలసిన అవసరమున్నదని ముఖ్యమంత్రిగారికిమనవిచేస్తున్నాను. తిలక్‌గారు responsive co-operation అని అన్నారు. Responsive Co-operation అంటే, అందరు కలుసుకొని చేస్తామని అనుకొన్నటువంటి పనిని అందరు కలిసి నెరవేర్చడమే దాని అర్థము. అంతేగాని నేను చేస్తామనుకొన్న పనిని మీరు చేయడంగాని, లేక మీరు చేస్తామనుకొన్న పనిని నేనుచేయడంగాని కాదు. అందువల్ల ఈ బడ్జెటు అంత ఉత్సాహకరమైనటువంటి బడ్జెటు కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. యస్. రాజలింగం (పెంచెర్ల) : అధ్యక్షా, ఈ దినము Pay Committee report గురించి చర్చించుటకు ప్రత్యేకించబడిందని చెప్పబడింది. అందువలన ఆ విషయం గురించి నేను సంక్షిప్తముగా చెప్పదలచుకొన్నాను. ఈ Pay Committee ఏ ఉద్దేశ్యంతో, ఏ principles మీద అయితే పెట్టబడిందో, దానిమీద కొన్ని fundamentals, కొన్నిముఖ్యమైన విషయాలను ఈ సభముందు ఉంచారని అనుకొంటున్నాను. అవి పరిష్కారమైతే, మిగతా చిన్న చిన్న విషయాలు ఎన్నైనా మనం పరిష్కారం చేసుకోవచ్చునని నాకు నమ్మకమున్నది. మొదటిది, సుందరయ్యగారు Communist Party Leader గా కాక అసెంబ్లీలో ఆ పార్టీలో ఉండేటటువంటి section కు leader గా వారు కమిటీలో ఉన్నారు. ఆ కమిటీలో వారు చెప్పినటువంటి విషయాలు ఏవైతే ఉన్నవో అవి ఆ కూటమికి ప్రతిబింబంగా తీసుకోవాలా, అవి అధికారయుక్తంగా ఉన్నవా లేవా అనే విషయం తేల్చుకుంటే మిగతా గ్రూపులకు కూడా అదే principle వర్తిస్తుంది. ఈ విషయం గనుక స్పష్టం అయినట్లయితే, భవిష్యత్తులో కాంగ్రెసు తరపున ఉండేటటువంటి representatives కూడా ఆ విషయంలో వ్యక్తిగతమైన బాధ్యతతో చెప్పినట్లు అవుతుంది గాని ruling party తరపున వారి అభిప్రాయాన్ని అక్కడ పెట్టినట్లుగా భావించేటటువంటి అవకాశం ఉండదు. ఇది ఒక ముఖ్యమైనటువంటి point. ఈ విషయాన్ని ఈ సభలో నాయకులనుకొనేవాళ్లు తేల్చుకోవలసిన అవసరమున్నదని అనుకొంటున్నాను. నా వరకు నేను ఏ పార్టీనుంచి అయినా బాధ్యతగల leader ఉండేటటువంటి పక్షంలో దాదాపు ఆ party యొక్క reflections లేక వారి నిర్ణయమే దాంట్లో ఉంటుందని అనుకొంటాను. ఒకవేళ ఆ leader యొక్క నిర్ణయాలు తరువాత వాటిని ఆ పార్టీకి నచ్చచెప్పలేకపోయినట్లయితే, విమర్శ వస్తుంది. వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లు కంభం conference లో మేము దానిని విమర్శిస్తున్నాము. దాంట్లో ఉండేటటువంటి లోపభాగాలు మళ్లీ సర్దుబాటు చేయాలని అనుకొం

టున్నాము అంటె అది బహుశా function of the democracy కాదేమో, at least of the Assembly అని నేను అనుకొంటున్నాను. అందువలన ఆవిషయంలో మన మనస్సు చాలా clear గా ఉండాలి. లేకపోతే అనేక కమిటీలలో ఆశ పెట్టుకొన్నటువంటి ప్రజానీకాన్ని తప్పుదారిలో తీసుకొనిపోయినవాళ్ళం అవుతామేమోనని భయపడుతున్నాను. కనుక ఆ విషయములో కాస్త శ్రద్ధ ఉంచాలి. కొన్నిపార్టీల విషయంలో మొదటనుంచి అనుమానమే ఉంటుంది. హైదరాబాదులో land ceilings పెట్టినప్పుడు, 16 acres wet ఉండాలని ఈ రోజులలో చెప్పితే, 12 ఎకరాల కన్నా ఎక్కువ ఉండకూడదని కొన్ని పార్టీలు వాదించాయి. ఆ పార్టీలే మళ్ళీ election వచ్చేటప్పటికి, 20 ఎకరాలు ఉండాలని general electionsలో ఒక manifesto ఇచ్చేటప్పటికి, ఏమో ప్రజలను misguide చేస్తున్నారా అనేటటువంటి అనుమానం వచ్చింది. ముఖ్యంగా కొన్ని పార్టీలు, వారి చర్యలనుబట్టిగాని, లేక వారి అనుభవాలనుబట్టిగాని, misguide చేస్తాయి అనేటటువంటి అభిప్రాయాలు ఉన్నాయి. కనుక ఈ విషయంలో చాలా జాగ్రత్తపడవలసిన అవసరమున్నదని నేను అనుకొంటున్నాను. అంతే కాకుండా, ప్రజాస్వామ్యం ముందుకుపోతున్నకొద్దీ బహుశా పార్టీ moves ఏవైతే ఉన్నాయో, అవి ఎక్కువ అయిపోతున్నాయి మనం కోరుకున్నా, కోరుకోకపోయినా. దేశంలో trends ఉన్నాయి. కేవలం ఒక్క కాంగ్రెసు ఇదివరకు ఉన్నటువంటి పద్ధతిలో, అంతా నేనే నడిపిస్తాననేటటువంటి దశలో ఇప్పుడు లేదేమో అనుకొంటాను. కాలము నడుస్తున్నకొద్దీ, మనకు Independence వచ్చినరోజు దూరముఅవుతున్నకొద్దీ practical problems చాలా అయిపోతున్నాయి. అందుకోసం కలయిక దగ్గరకు వస్తూ ఉంటుంది. అందువలన నేను చెప్పుతున్నటువంటి ఈ point మనకు స్పష్టంకావాలి. మన బాధ్యతలో కూడా మనం ఎంతవరకు దేశాన్ని guide చేస్తున్నాము అనేది స్పష్టంలేకపోయినట్లయితే మనం చాలా చిక్కులలో పడతామని అనుకొంటున్నాను. వెంకటేశ్వర్లు గారు house rent విషయంలో స్పష్టంగా లేదని అంటే దానికి బ్రహ్మానందరెడ్డి గారు లేచి అసలు దానిని consolidated pay లో కలిపామని అన్నారు. అవి బహుశా details of the Pay Committee కావచ్చు, అవి ఇక్కడ చర్చకు రాకపోవచ్చు కాని వచ్చినప్పుడు, నా position ఏమిటి, నేను ఏది నమ్మాలి అనేటటువంటి question వస్తుంది ఆ విధంగా సభ్యులు చిక్కులలో పడతారు. కనుక ఏ విషయాలు అస్పష్టంగా ఉన్నాయో అవి ఇక్కడ చర్చకు తీసుకురాకుండానైనా ఉండాలి. తీసుకువస్తే, ఆ వివరాలు చర్చించడానికి అవకాశం ఉండాలని కోరుకుంటున్నాను. రెండవది గవర్నమెంటు services అనేటటువంటి ముఖ్యమైన సమస్య వచ్చింది. Services personnel నేను చూడనని ముఖ్యమంత్రిగారు అన్నారని అన్నారు. అదే వారిమీద ఉన్నటువంటి ఆరోపణ ఆ మాట అన్నారా లేదా అనే విష

యంలోనికి నేను వెళ్ళదలచుకోలేదు. Normal course లో Chief Minister services personnal ను చూడవలసిన అవసరంలేదు. అది చూడడం administration కూడా కాదు, అనడంలో అభిప్రాయభేదంలేదనిఅనుకొంటాను. అయినా, మన ఈ situation లో నేను Congress Member అయినప్పటికి, ఇంతో అంతో labour minded గా ఉండడంవలన నేను కూడా వారిని ప్రశ్నించాను. ఏమండి మీరు చూడను అని అన్నారా అని. ఈ విషయం మా పార్టీలోనేవ దీసిన నప్పుడు. Chief Minister గారు "Please come through the Chief Secretary" అని అన్నానని చెప్పారు. దానినిబట్టి నేను ఈ విధంగా అను కొన్నాను Chief Secretary is the representative head of the services అని. రెండవది as Chief Secretary, Cabinet ను guide చేయవలసిన పనికూడా అతనికి ఉన్నదని ఈ రెండు points ను సమన్వయం చేసు కొని వారు ఆ మాట అన్నారేమోనని అనుకొంటాను కాని ఆ పార్టీలో వారు అదే సమాధానం చెప్పారు కాని ఈ employees విషయాలు సరిగా అర్థంచేసుకోకుండా చాలా misguide అయి చాలా చిక్కులలో పడ్డారేమోనని అనుకొంటున్నాను ఇంకొకటి. జవహర్ లాల్ నెహ్రూ విషయంలో కూడా quote చేశారు. ఏ సమస్య అయినా political level కు వెళ్ళినప్పుడు Government Services యొక్క హద్దు దాటినవుతుంది. ఇది ruling party యొక్క politics, plus ఇతర పార్టీలయొక్క politics అయిపోయింది గనుక వచ్చేటటువంటి solution political సంబంధం అవుతుంది Consequences political అవుతాయి. Interference political అవుతుందని నేను మనవి చేస్తున్నాను Dealings political అయిపోయి, interference political అయిపోయి, consequences political అయిపోయే పక్షములో ప్రజాస్వామ్యము దేశములో వర్ధిల్లడానికి అవకాశములేదని మనవి చేస్తున్నాను. ఎప్పుడైతే election time లో ballot boxes తన స్వాధీనములో ఉన్నటువంటి ఆ N.G.O. మాకు ఏ పార్టీ గవర్నమెంటు నాలుగు రూపాయలు ఎక్కువచేయరో, ఆ పార్టీ ballot box ను తల్లక్రిందులు చేస్తాను అనే mind గనుక develop చేసినట్లయితే, ఈ democracy సక్రమంగా నడవదని మనవిచేస్తున్నాను. అందుకోసం, ముఖ్యంగా ఈ points లో కూడా వారు పొరబాటు పడినారేమో అనుకొంటాను. అసలు వాళ్ళది correct approach కాదేమో అనుకొంటాను. నాకు అందులో అంతcomplicated cases కన్పడలేదు. దాంట్లో anomalies ఏవైనా ఉంటే, వాళ్ళ Unions ద్వారా Chief Secretaryకి చెప్పుకోవచ్చు. అందుకు అభ్యంతరంఏమీ ఉండదు. అంతే కాకుండా. ఆ report study చేసిన తరువాత. details either from the Government, as Members of the Assembly

or details from public తీసుకొని పరిశీలించినట్లయితే దానిమీద further details కూడా ఇచ్చే అవకాశం ఉన్నది అదంతా చర్చించిన తరువాత anomalies ఏమైనా ఉంటే వాటిని దిద్దవచ్చు ఆ విషయం గురించి నిన్న చర్చించిన తరువాత బ్రహ్మానందరెడ్డిగారు anomalies ఏమైనా ఉంటే వాటిని దిద్దేందుకు సిద్ధంగా ఉన్నామని వారుకూడా అన్నారు. అందుకోసం anomaliesవిషయంలో complication రావడంలేదు. అయితే చీఫ్ మినిష్టరుగారు interview యివ్వలేదని ఒక Point. ఆంధ్రదేశంలో movements అన్నీ, personal movements గా నడతదలచుకొన్నారా అని అడుగుతున్నాను సంజీవరెడ్డిగారు యిట్లాఅన్నారు, వారు అట్లాఅన్నారు—అని దీనిమీదనే movements ను develop చేయదలచుకున్నారా ? Movement ను individual మీద build up చేస్తే, దేశం బాగుపడదు, నాశనం అయిపోతుంది. N G Os. చాలా misguide అయినారు. వారే anomalies point out చేయుట ఒకటి. రెండవదేమంటే మిగతా స్టేట్సులో services కు expenditure ఏ proportion లో ఉన్నదో, ఆ proportion ఆంధ్రలో యిచ్చారా, లేదా, ఇవ్వకపోతే ఎంత margin ఉన్నది? ఒకవేళ యివ్వకపోవటానికి బలవత్తర కారణాలుఉన్నవా ? ఈ basis మీద వారు ఆలోచించి case put up చేసినట్లయితే, movement ను lead చేసిన వారుకూడా ఆ basis మీద lead చేసినట్లయితే చాలా successful గా ఉండేది. ఈ గొడవలు లేకుండపోయేవి. ఇప్పుడు statements, counter-statements జరిగినవి. ఉపసంహరణ యీ షరతులమీదచేశామని unions joint committee వారు చేస్తారో, లేదో, తెలియదుగాని నావద్ద ఒక కాపీ *వారి సంతకాలతో, ఉన్నది. నేను అది స్పీకరుగారికి అందజేస్తున్నాను. ఇది authentic అవునో కాదో నాకుతెలియదు. దీనిని ప్రభుత్వం contradict చేస్తుంది. దీనికి logical consequences ఏమిటి ? అసలు విషయం ఎగిరిపోయింది, Telangana Services personnel integration, seniority వగైరా problems, దానికి కేంద్ర ప్రభుత్వఆఫీసరును పిలిపించుకొని, ఆలోచించుకొని, proper method లో ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నం జరిగితేఆ problems వెనక్కువెళ్ళాయి. Pay Committeeలో ఉండే anomaliesను దిద్దేవ్యవహారం వెనక్కుపడిపోయింది. Wrong statements, తెలిసో, తెలియకో యివ్వడం జరిగింది. అయితే ఒకవిషయం. ఒక Agriculturist కు Agricultural economy కోసం Cooperative farming నేర్పడంలో, అతనుచేసే పొరపాట్లను మనం ఎట్లా క్షమిస్తున్నామో అట్లాగే labour minded Welfare State లక్ష్యంగా పెట్టుకొని, యీ డెమాక్రసీకి మనం ఎట్లా తయారవుతున్నామో (మనకుఉన్నది పరి

*printed as appendix to the proceedings.

పక్వమైన డెమాక్రసీరాదు) అట్లాగే N. G. O. లను కూడ train up చేయవలసిన అవసరం ఉన్నది. They are in the process of training. ఆ బాధ్యతకూడ ప్రభుత్వంమీదవున్నది. అందుకోసం వారు ఫలానాలోపంచేశారని, వారికి right point చెప్పి, నచ్చచెప్పవలసియున్నది. కాని వారిమీదకత్తికట్టడం అనేది, పెద్ద గవర్నమెంటుకు సరైనమాటకాదని నేను అనుకొంటున్నాను. అయితే ఈ మాట నేనుచెప్పేందుకు యిది సమయముకాదు అనేదానిలో భేదాభిప్రాయము ఉన్నది. అనవసరంగా confusion create చేసిన వారిని punish చేయాలా, వద్దా, అంటే, అది వేరేవిషయం. Punish చేయకుండా ఒప్పించబడేందుకోసం — realization of the fact కావాలి. కేంద్రప్రభుత్వంలో కూడ P & T విషయంలో ఆ చేకసాధ్య జరిగింది. ఈ ప్రభుత్వంకూడ ఆ వైఖరిలో పోతుందని ఆశిస్తున్నాను. మనకు ఏ little bit of strength ఉన్నా, ఆ direction లో ఉండాలని అనుకొంటున్నాను. ఈ line of action తో N. G. Os. ను ముందుకు తీసుకుపోతే చాలాబాగుంటుందని మనవిచేస్తూ, ఇంతటితో ముగిస్తున్నాను.

(Smt T. Lakshmikanthamma in the Chair)

డాక్టర్ యమ్. చెన్నారెడ్డి (వికారాబాదు-జనరల్). అధ్యక్షా, వరుసగా ఐదు దినములనుంచి జరుగుతున్న యీ బడ్జెటు జనరల్ డిస్కషన్‌లో చాలమంది సభ్యులు పాల్గొన్నారు. ఈ నాడు question hour కూడ వదిలివేసి, వివిధసభ్యులకు అవకాశము యివ్వదామనే ఆలోచనలో మీరు యీ చర్చలకు ఇంతప్రాధాన్యం ఇచ్చినారు. తరువాత ఎంతోసేపు చాల గంభీరంగా ముఖ్యమంత్రిగారు, కన్వెన్షన్‌కు వ్యతిరేకం అనుకొన్నా (అనవసరమని నా ఉద్దేశంకాదు) యీ డిబేట్‌లో జోక్యం కల్పించుకొని చెప్పారు. ఇప్పుడు నేను చెప్పదలచుకొన్న విషయాలన్నింటిమీద 40 నిమిషములలో చెప్పవలెనంటే కష్టము అనిపించినా వీలైనంత తొందరలో ముగించుటకు ప్రయత్నము చేస్తాను

ఇది లోటు బడ్జెటా, సర్‌ప్లస్ బడ్జెటా అనేది academic interest విషయాలు కావచ్చు కాని, practical గా insignificant. ఈనాడు స్కార్‌లెన్సు పెట్టుకొని ఖానోజిరావుగారు లోపమని సూచించినట్లు అరకన్ను తొడుక్కొని, మంత్రిగారు క్రొత్తది లేకపోతే పాతఫోటోలు పత్రికలలో వేసుకునే కాలం పోయింది. వారు ఆ కన్వెన్షన్ కావాలంటున్నారు గాని ఈ బడ్జెటుకు ఆ విధమైన ప్రాధాన్యతలేదు. పెద్ద పెద్ద షాహుకార్లు గ్యాలరీలలో కూర్చొని ఏ టాక్సు వేస్తారో ఆ సరుకు కొనేసి, టాక్సులతో లాభం సంపాదించుకునే కాలముకూడ దాటిపోయింది. అందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువాటు బడ్జెటు సమయములో టాక్సుల ప్రతిపాదనల్ని లేకుండ, సంవత్సరం పొడుగునా టాక్సులు వేసే ధోరణిలో ఉన్నప్పుడు,—'మేము బడ్జెటులో టాక్సులు పెట్టుటలేదని, సంతోషపడమని చెప్పడములో ఏ మాత్రము అర్థం కనబడుటలేదు. ఉదాహరణకు 1597-58 బడ్జెటు అంకెలు చూస్తే తెలుస్తుంది. రు. 32

కోట్లు ఆంధ్రలో, రు. 20 కోట్ల 92 లక్షలు తెలంగాణాలో estimated budget అయితే, అకౌంట్సు వచ్చేవరకు రు. 32 కోట్లు పోయి 38 కోట్లు, రు. 23 కోట్లు పోయి 24 కోట్లు అయినది బడ్జెటు తయారుచేయుటలో లోపములున్నవి. బడ్జెటులో taxes proposals లేకుండా, సంవత్సరం పొడుగునా taxes వేయుట పరిపాటయి పోయినది. కాబట్టి ఈ బడ్జెటులో క్రొత్త taxes వేయుటలేదని, అందుకు సంతోషపడాలని చెబితే అర్థము ఉండదు. ఖర్చు విషయం చూస్తే 1957-58లో ఆంధ్రలో రు. 34 కోట్లు ఖర్చుఅవుతుందని అంచనావేస్తే 37 కోట్లు, తెలంగాణాలో రు. 23 కోట్లు అనుకుంటే 18 కోట్లు అయినది. ఈ మాటలు చెబుతుంటే ఒక బాధ నాకు ఉన్నది. ముఖ్యమంత్రిగారికి కోపము వస్తుందా అని అనుమానముగా ఉన్నది. 'ఈయన మళ్లీ తెలంగాణా అంటున్నారే, ఈయన డెమొక్రటిక్ పార్టీకి లీడరుగా మొత్తము అన్ని మాటలు చెప్పాలికదా ?' 'నర్సింగరావు కంటే, అనుభవంలేదు గాని, చెన్నారెడ్డి కొన్నాళ్ళు మంత్రిగా ఉన్నాడుకదా ? ఈయన ఎట్లా చెబుతున్నారు ?' అని ఈ ముఖ్యమంత్రిగారు చెప్పేది పరిపాటి అయిపోయింది ఇది సరైన ధోరణి కాదని మనవి చేస్తున్నాను. ఏ ప్రాంతానికి ఏ విధంగా ఖర్చుపెట్టారో చూడాలి. తెలంగాణాకు safeguards పెట్టుకొని, తెలంగాణా ప్రజలకు ఉండే వాతావరణములో—'మీకు సరైన సంతృప్తి కలిగిస్తాము, సంపూర్ణ రక్షణ కలిగిస్తాము, అనే మాటలు ఉన్నప్పుడు, యీ మాటలను ఎత్తిపొడవడానికి ఉపయోగించకూడదు. ఇది సరైన పార్లమెంటరీ ధోరణిగాని, administrative ధోరణిగాని, స్టేట్స్‌మన్ లక్షణాలు గాని కావని మనవిచేస్తున్నాను. ఈనాడు వివిధ ప్రాంతాలకు చెందిన ఈ లెక్కలు చూచి చెబుతున్నప్పుడు, ఒక ప్రాంతముమీద అభిమానముతో, ఇంకొక ప్రాంతంమీద దురభిమానంతో చెప్పే విషయాలు కావు. యథార్థ విషయాలు సమగ్రంగా ఆలోచించి చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నవి. రు. 23 కోట్లు ఖర్చుపెడతామని తెలంగాణాకు బడ్జెటు; 20 కోట్లు ఆదాయం. కాని రు. 24 కోట్లు ఆదాయం వస్తే ఖర్చు 18 కోట్లకు తగ్గిపోయింది. ఇది అన్యాయం. తెలంగాణాకు అన్యాయం జరుగుటలేదని అవుతూయున్న resign చేస్తారని challenge లు బహిరంగవేదికలపైన చెప్పవచ్చును; గాని అది యదార్థముకాదని మనవిచేస్తున్నాను. వెనకటి కాలములో ఏమి పనులు చేశారని, సర్ అక్బర్ హైదరీ కాలంలో గాని, రామకృష్ణరావుగారి కాలంలోగాని, సంయుక్త మద్రాసులో రాజగోపాలాచారిగారు గాని ఏమి పనులు చేశారు ?—మేము పనులు చేస్తున్నాం అనే ధోరణిలో మాట్లాడితే అది యదార్థంకాదు. అర్థము లేకుండా ఉంటుంది, ఆనాడు 1956-57 లో మొత్తం హైదరాబాదు స్టేటు—తెలంగాణా, మహారాష్ట్ర, కర్ణాటకం కలిసి—బడ్జెటులో 26 కోట్లు ఆదాయం ఉంటే, యీనాడు 1959-60లో తెలంగాణాకు estimated ఆదాయం 26 కోట్లు అని అంకెఉన్నది. ఆనాడు పనులు చేయలేదంటూ—స్కూల్సు కట్టి

వక్రమైన డెమాక్రసీకాదు. అల్లాగే N. G. O. లను కూడ train up చేయవలసిన అవసరం ఉన్నది. They are in the process of training. ఆ బాధ్యతకూడ ప్రభుత్వంమీదవున్నది. అందుకోసం వారు ఫలానాలోపంచేశారని, వారికి right point చెప్పి, నచ్చచెప్పవలసియున్నది. కాని వారిమీదకత్తి కట్టడం అనేది, పెద్ద గవర్నమెంటుకు సరైనమాటకాదని నేను అనుకొంటున్నాను. అయితే ఈ మాట నేనుచెప్పేందుకు యిది సమయముకాదు అనేదానికో భేదాభిప్రాయము ఉన్నది అనవసరంగా confusion create చేసిన వారిని punish చేయాలా, వద్దా, అంటే, అది వేరేవిషయం. Punish చేయకుండా ఉండబడేందుకోసం — realization of the fact కావాలి కేంద్రప్రభుత్వంలో కూడ P & T విషయంలో అనేకసార్లు జరిగింది. ఈ ప్రభుత్వంకూడ ఆ వైఖరిలో పోతుందని ఆశిస్తున్నాను. మనకు ఏ little bit of strength ఉన్నా, ఆ direction లో ఉండాలని అనుకొంటున్నాను. ఈ line of action లో N. G. Os. ను ముందుకు తీస్కుపోతే చాలాబాగుంటుందని మనవిచేస్తూ, ఇంతటితో ముగిస్తున్నాను.

(Smt. T. Lakshmikanthamma in the Chair)

డాక్టర్ యమ్. చెన్నారెడ్డి (వికారాబాదు-జనరల్): అధ్యక్షా, వరుసగా ఐదు దినములనుంచి జరుగుతున్న యీ బడ్జెటు జనరల్ డిస్కషన్‌లో చాలమంది సభ్యులు పాల్గొన్నారు. ఈ నాడు question hour కూడ వదిలివేసి, వివిధపక్షాలకు అవకాశముఇద్దామనే ఆలోచనలో మీరు యీ చర్చలకు ఇంత ప్రాధాన్యం ఇచ్చినారు. తరువాత ఎంతోసేపు చాల గంభీరంగా ముఖ్యమంత్రిగారు, అపోజిషన్‌కు వ్యతిరేకం అనుకొన్నా (అనవసరమని నా ఉద్దేశంకాదు) యీ డిబేట్‌లో జోక్యం కల్పించుకొని చెప్పారు. ఇప్పుడు నేను చెప్పదలచుకొన్న విషయాలన్నింటిమీద 40 నిమిషములలో చెప్పవలెనంటే కష్టము అనిపించినా వీలైనంత తొందరలో ముగించుటకు ప్రయత్నము చేస్తాను.

ఇది లోటు బడ్జెటా, సర్‌ప్లస్ బడ్జెటా అనేది academic interest విషయాలు కావచ్చు కాని, practical గా insignificant. ఈనాడు స్కార్‌లెన్సు పెట్టుకొని ఖానోజీరావుగారు లోపమని సూచించినట్లు అచకన్ను తొడుక్కొని, మంత్రిగారు క్రొత్తది లేకపోతే పాతఫోటోలు పత్రికలలో వేసుకునే కాలం పోయింది. వారు ఆ కన్వెన్షన్ కావాలంటున్నారు గాని ఈ బడ్జెటుకు ఆ విధమైన ప్రాధాన్యతలేదు. పెద్ద పెద్ద షావుకార్లు గ్యాలరీలలో కూర్చొని ఏ టాక్సు వేస్తారో ఆ సరుకు కొనేసి, టాక్సులతో లాభం సంపాదించుకునే కాలముకూడ దాటిపోయింది. అందులో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమువారు బడ్జెటు సమయములో టాక్సుల ప్రపోజల్సు లేకుండ, సంవత్సరం పొడుగునా టాక్సులు వేసే ధోరణిలో ఉన్నప్పుడు,—'మేము బడ్జెటులో టాక్సులు పెట్టుటలేదని, సంతోషపడమని చెప్పడములో ఏ మాత్రము అర్థం కనబడుటలేదు. ఉదాహరణకు 1597–58 బడ్జెటు అంకెలు చూస్తే తెలుస్తుంది. రు. 32

కోట్లు ఆంధ్రలో, రు. 20 కోట్ల 92 లక్షలు తెలంగాణాలో estimated budget అయితే, అక్కౌంట్సు వచ్చేవరకు రు. 32 కోట్లు పోయి 38 కోట్లు, రు. 20 కోట్లు పోయి 24 కోట్లు అయినది బడ్జెటు తయారుచేయుటలో లోపములున్నవి. బడ్జెటులో taxes proposals లేకుండా, సంవత్సరం పొడుగునా taxes వేయుట పరిపాటయి పోయినది. కాబట్టి ఈ బడ్జెటులో క్రొత్త taxes వేయుటలేదని అందుకు సంతోషపడాలని చెబితే అర్థము ఉండదు. ఖర్చు విషయం చూస్తే 1957-58లో ఆంధ్రలో రు. 34 కోట్లు ఖర్చుఅవుతుందని అంచనావేస్తే 37 కోట్లు, తెలంగాణాలో రు. 23 కోట్లు అనుకుంటే 18 కోట్లు అయినది. ఈ మాటలు చెబుతుంటే ఒక బాధ నాకు ఉన్నది. ముఖ్యమంత్రిగారికి కోపము వస్తుందా అని అనుమానముగా ఉన్నది. 'ఈయన మళ్లీ తెలంగాణా అంటున్నారే, ఈయన డెమాక్రటిక్ పార్టీకి లీడరుగా మొత్తము అన్ని మాటలు చెప్పారికదా ?' 'నర్సింగరావు గంటే, అనుభవంలేదు గాని, చెన్నారెడ్డి కొన్నాళ్ళు మంత్రిగా ఉన్నాడుకదా ? ఈయన ఎట్లా చెబుతున్నాడు ?' అని ఈ ముఖ్యమంత్రిగారు చెప్పేది పరిపాటి అయిపోయింది ఇది సరైన ధోరణి కాదని మనవి చేస్తున్నాను. ఏ ప్రాంతానికి ఏ విధంగా ఖర్చుపెట్టాలో చూడాలి తెలంగాణాకు safeguards పెట్టుకొని, తెలంగాణా ప్రజలకు ఉండే వాతావరణములో—'మీకు సరైన సంతృప్తి కలిగిస్తాము, సంపూర్ణ రక్షణ కలిగిస్తాము, అనే మాటలు ఉన్నప్పుడు, యీ మాటలను ఎత్తిపొడవడానికి ఉపయోగించకూడదు. ఇది సరైన పార్లమెంటరీ ధోరణిగాని, administrative ధోరణిగాని, స్టేట్స్మన్ లక్షణాలు గాని కావని మనవిచేస్తున్నాను. ఈనాడు వివిధ ప్రాంతాలకు చెందిన ఈ లెక్కలు చూచి చెబుతున్నప్పుడు, ఒక ప్రాంతముమీద అభిమానముతో, ఇంకొక ప్రాంతంమీద దురభిమానంతో చెప్పే విషయాలు కావు. యదార్థ విషయాలు సమగ్రంగా ఆలోచించి చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. రు. 23 కోట్లు ఖర్చుపెడతామని తెలంగాణాకు బడ్జెటు; 20 కోట్లు ఆదాయం. కాని రు. 24 కోట్లు ఆదాయం వస్తే? ఖర్చు 18 కోట్లకు తగ్గిపోయింది. ఇది అన్యాయం. తెలంగాణాకు అన్యాయం జరుగుటలేదని అవుతూయున్న resign చేస్తారని challenge లు బహిరంగవేదికలపైన చెప్పవచ్చును; గాని అది యదార్థముకాదని మనవిచేస్తున్నాను. వెనకటి కాలములో ఏమి పనులు చేశారని, సర్ అక్బర్ హైదరీ కాలంలో గాని, రామకృష్ణరావుగారి కాలంలోగాని, సంయుక్త మద్రాసులో రాజగోపాలాచారిగారు గాని ఏమి పనులు చేశారు ?—మేము పనులు చేస్తున్నాం అనే ధోరణిలో మాట్లాడితే అది యదార్థంకాదు. అర్థము లేకుండా ఉంటుంది. ఆనాడు 1956-57 లో మొత్తం హైదరాబాదు స్టేటు—తెలంగాణా, మహారాష్ట్ర, కర్ణాటకం కలిసి—బడ్జెటులో 26 కోట్లు ఆదాయం ఉంటే, యీనాడు 1959-60లో తెలంగాణాకు estimated ఆదాయం 26 కోట్లు అని అంకెఉన్నది. ఆనాడు పనులు చేయలేదంటూ—స్కూల్సు కట్టి

లేదు, రోడ్లువేయలేదు, మేము కట్టిస్తున్నాం—అని చెప్పడం సరైనది కాదు. ఇది కాల ప్రవాహంవల్ల వచ్చింది ఆదాయం పెంచుకొని వ్యవహారం జరుపుతూంటే అభివృద్ధికి సంబంధించిన పనులు చేయగలుగుతున్నారు కర్మాన్నిబట్టి, పరిస్థితులను బట్టి ఎవరో ఒకరు పనులు చేయవలసి వచ్చినంతమాత్రాన మేము చేస్తున్నాం, మేము చేసినవాటి సరైనవాటి కాదని చెప్పడం సరైనది కాదు. మనము ముఖ్యంగా లెక్క చేయవలసినది quantity కాదు, quality కూడా కావాలి ప్రజలను ఏ విధంగా సంతృప్తి పరుస్తున్నాము, ఏ భావన కలుగజేస్తున్నాము, నిస్పృహ తొలగించి సంతృప్తి కలిగించే కార్యక్రమం చేస్తున్నామా? ప్రజాస్వామ్యంమీద విశ్వాసం పెరగడానికి సహాయపడుతున్నామా? అనేది చూడాలి. ఒక చిన్న కాలువ త్రవ్వినా, ప్రాజెక్టు కట్టినా, Irrigation tank ను మరమ్మతు చేసినా, దానిలో ఆ భావం ప్రతిబింబించేటట్లు చేయవలసినబాధ్యత, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత ఈ ప్రభుత్వం యొక్క, కాంగ్రెసుపార్టీకి, మిగతా వారందరికి ఉన్నదని మరిచిపోకూడదు. ఆనాడు ఉండే నిజాంప్రభుత్వం దివ్యమైన విశ్వవిద్యాలయ కళా భవనం కట్టారు. అది చూసి ఎవరూ సంతోషపడరు. అట్లానే ఈనాడు ఉండే ప్రాజెక్టులు—ప్రాజెక్టులు అవసరంలేదని కాదు ఆంధ్రదేశంలో ప్రాజెక్టులు కట్టకూడదనే వారు భారతదేశంలో ఎవరు ఉంటారు? గోపాలకృష్ణయ్యగారు ఇప్పుడే చెప్పారు—శ్రీశైలం వద్దని నర్సింగరావుగారుగాని, ఎవరూగాని అనడంలేదు. ఆంధ్రలో ఏవి కట్టినా మంచిదే. భారతదేశంలో ఏ మూలనైనా సరే. అటువంటివి తప్పుఅని అనడు. మనం కొన్ని ప్రాంతాలలో ప్రాజెక్టులు ఎందుకు కట్టలేదని మాటవరుసకుచెప్పారు అంతేగాని, మరొక సంకుచితభావము నర్సింగరావుగారికిగాని మరొకరికిగాని లేదని నేను సవినయముగా స్పష్టపర్చదలచుకొన్నాను. రెండవ పంచవర్ష ప్రణాళికలో ఎప్పుడో ఏర్పాటు చేసినటువంటి దేవనూర్ ప్రాజెక్టును ఇప్పటికీ ప్రారంభించలేదు. మంత్రిగారు ఒకమాట చెబుతూంటే, ఛీఫ్ఇంజనీర్లు మరొకమాట చెబుతున్నారు. ఒకప్రక్క అది పవర్ ప్రాజెక్టుఅని, మరొకప్రక్క ఇరిగేషన్ ప్రాజెక్టు అని చెబుతూ కాలయాపన చేస్తున్నారేగాని, ఇప్పటికి మూడు సంవత్సరాలు గడచినా ఇంతవరకు దేవనూర్ ప్రాజెక్టును ఎందువల్ల కట్టలేదో తెలియదు. నేను యీ విషయాన్ని ప్రాంతీయ అభిమానంతో చెప్పటంలేదు మనము యీ విధముగా ఎందుకు ప్లానును మారుస్తున్నాము? ప్లానుకు ఉన్న scarcity ని మర్చిపోతున్నామా? అని అడుగుతున్నాను. కొందరు డిస్ట్రిక్ట్ ఎం.ఎల్.ఏలయొక్క సంతకం తీసుకొని, యీనాడు మనము ప్లానులోని ఐటమ్స్ను మార్చటానికిపూనుకొంటే, చాలా ప్రమాదానికి దారితీస్తుందని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాను. ప్లానులో కొత్తఐటమ్స్చేరిస్తే ఎవరికి నష్టంలేదు కొత్తఐటమ్స్ను తప్పకుండా చేర్చాలి. తెలంగాణా ప్రాంతంలో పోచంపాడు, శ్రీకాకుళం, విశాఖ ప్రాంతంలో వంశధార ప్రాజెక్టులు కట్టటానికి

యీ బడ్జెటులో డబ్బు కేటాయించాల్సి ఉన్నది. ప్రభుత్వం బడ్జెటుస్పీచ్‌లో, గోదావరి ఆనకట్టకొరకు token గ్రాంటుఅయినా ఇచ్చారు. దానికి డబ్బు ఉండవచ్చు. దానిని కట్టే పరిస్థితులు ఉండవచ్చు. ఆ టోకన్‌గ్రాంటుఅయినా, పోచంపాడుకుగాని, నంశధారకుగాని ఎందుకు ఇవ్వలేదనే ఆలోచన సభ్యులకు కలిగటం తప్పకాదు. ఈనాడు టాక్సేషన్ బాగా పెరిగిపోయింది. 1956వ సంవత్సరంలో, ఆంధ్రలో ప్రభుత్వముయొక్క ఆదాయము 27 కోట్ల రూపాయిలు ఉండగా, 1959-60లో 44 కోట్ల రూపాయల ఆదాయము ఉన్నది. ప్రతి సంవత్సరం ఆదాయము పరుసగా పెరుగుతోందిగాని తరుగటంలేదు. మూడు సంవత్సరాలు వరుసగా ఆదాయము పెరుగటం జరిగింది. ప్రభుత్వముయొక్క ఆదాయము 27 కోట్లనుంచి 44 కోట్లవరకు పెరిగినపుడు, ప్రభుత్వము తప్పనిసరిగా ప్రజలకు ఇంకా ఎక్కువ పనులు చేయవలసి ఉన్నది. ఎక్కువ పన్నులు వేయటముద్వారా ప్రభుత్వఆదాయము పెరిగినప్పుడు ప్రజలకు మరింత అభివృద్ధి కార్యక్రమాలు, వసతులు కలుగజేసే అవకాశం, శక్తి ప్రభుత్వానికి ఉంటుంది. "అయితే ఎవరు ఇంతగా పన్నులు భరించగలుగుతారు? ఈ పన్నులు భరించటం ప్రజలకు సాధ్యమా? మనం ఇంకా పన్నులు పెంచటానికి వీలుంటుందా?" అనే ఆర్థికదృష్టితో, విషయాలను విచక్షణచేసి, తగు నిర్ణయాలు తీసుకోవలసిన సమయము వచ్చింది. మనం టాక్సేషన్ నూటికినూటికి పెంచుకొంటూ వ్యవహారాలు చేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుండి, యీ మూడు సంవత్సరాలలో ఆంధ్రలో 17 కోట్ల రూపాయలు, తెలంగాణాలో 8 కోట్లరూపాయలు ఆదాయం పెరుగుతుండటం మనమిందరము గమనించవలసిన విషయము.

Ways & Means గురించి మంత్రిగారి స్పీచ్‌లో చాలా స్పష్టంగా చెప్పబడింది. ఇప్పుడు వచ్చిన ఆదాయాలను బట్టి మేము వేస్ అండ్ మీన్స్ పొజిషన్ చక్కగా చేశామని, అందుకు సంతోషపడాలని మన ఆర్థిక మంత్రిగారు చెప్పారు. టాక్సులు బాగా పెంచిన తరువాత ఆదాయం పెరిగింది గాని, ఖర్చులు తగ్గటంవల్ల ఆదాయం పెరగలేదు. ఇందుకు మనం నిజంగా సంతోషపడవలసి ఉన్నదా అనేది ఆలోచించాలి

ఆంధ్ర తెలంగాణా లెక్కలు వేరువేరుగా పెడతామని ఇదివరకు ఆర్థికమంత్రి గారు హామి ఇచ్చారు. కాని ఆంధ్ర తెలంగాణా లెక్కలు ఇప్పటికీ వేరువేరుగా పెట్టలేదు. మేము అనేక సబ్-కమిటీలలో "ఈ లెక్కలు వేరువేరుగా ఉన్నాయా" అని అడుగుతూంటే, దానికి వారు ఏమి చెప్పారో ఫైనాన్స్ సెక్రెటరీ యొక్క మెమోరాండం 12వ పేజీని చూడండి, "అవన్నీ ఎప్రాక్సిమేట్ ఫిగర్స్" అన్నారు. ఎకౌంటెంట్ జనరల్ ఇప్పటికీ ఆంధ్ర తెలంగాణా లెక్కలు వేరువేరుగా పెట్టటానికి తయారు కాలేదు. ఇప్పటికీ వారికి ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. వీటిని ఒక విధంగా కూర్చి చెప్పటం తప్ప మరొకటి జరగటంలేదు. బాగా టాక్సులు

పెంచటంచేత ఆదాయం పెరిగింది గనుక ట్యాంక్ నుండి ఓవర్ డ్రాఫ్ట్ చేసుకోవడం తగ్గింది. వాగా ఆదాయం పెరిగింది గనుక ఓవర్ డ్రాఫ్ట్ చేసుకోవటం తగ్గింది కాబట్టి ఓవర్ డ్రాఫ్ట్ చేసుకోవడం అనేది తగ్గటం సహజం తప్ప మరొకటి కాదు అయితే ప్రజల అవసరాలు తీర్చకుండా వ్యవహారాలు జరుపుతూ ఉండటం సరైనది కాదు. ప్రజలపై పెట్టే ఖర్చును తగ్గించకుండా చూచుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. రీజినల్ కమిటీలో "గత సంవత్సరం తెలంగాణాలో రెండున్నర కోట్ల రూపాయలు సర్ప్లస్ ఉన్నది, దానిని ఏమి చేస్తున్నారు?" అని ప్రశ్న అడిగినపుడు కొన్నాళ్ళ తర్వాత మూడు కోట్ల రూపాయలు అదనంగా తెలంగాణాలో ఖర్చు పెడతామని చెప్పి, ఒక సర్క్యులర్ ఇచ్చారు. కాని, తర్వాత, తెలంగాణా ప్లానులో ఇదివరకు ఉంచిన, 55 కోట్లనే ఉంచుటకు, దానిలోపలే ఖర్చు పెట్టటానికి పూను కొన్నారు తప్ప, 55 కోట్లకు మించి ఖర్చు పెట్టటానికి పూనుకోలేదు అనేది సబ్ కమిటీవారు ఆలోచన చేసినపుడు కనబడ్డది. చివరకు ఆ మూడు కోట్లు అదనంగా ఖర్చు పెట్టబడలేదు. ఒక సంవత్సరం మాత్రం అదనంగా ఖర్చు పెట్టటానికి పూను కొన్నారు. అసలు 55 కోట్ల లోనే మిగులు బాటుగా ఉంచి, నాన్ కమిటెడ్ ఎక్స్పెండిచర్ లో, నాన్ ప్లాన్ ఐటమ్స్ లో ఖర్చు కాకుండా మిగిలి ఉన్న డబ్బును మనం ఈ నాడు ఖర్చు పెట్ట లేకుండా ఉన్నాము. నేను అధ్యక్షుల వారికి ఒక సంగతి మనవి చేయదలచుకొన్నాను. రీజినల్ కమిటీవారి సబ్-కమిటీ రిపోర్టులన్నీ అందరికి తెలియుటకు వీలుగా మన అసెంబ్లీ ముందుకు తేబడే అవకాశం కలిగించాలని నేను సలహా చెబుతున్నాను. కాబట్టి అధ్యక్షులవారు దీనిపైన ఆలోచన చేసి రీజినల్ కమిటీ, సబ్ కమిటీ రిపోర్టులను అసెంబ్లీ ముందుకు వచ్చునట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. ప్లానింగ్ సబ్-కమిటీ రిపోర్టులో ఏమి ఉన్నదో, తెలంగాణాలో ఎక్కడెక్కడ ఎంత ఖర్చుపెట్టారో, ఆ ఫిగర్స్ అన్నీ చెప్పి నేను ఎక్కువ కాలాన్ని తీసుకోదలచలేదు. ఒక్కొక్క చోట, కో-ఆపరేటివ్ డిపార్టుమెంటులో 3 పర్సెంట్ ఎక్స్పెండిచర్ కూడా కాలేదు. పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటులో పాయింట్ త్రి పర్సెంట్ ఎక్స్పెండిచర్ కూడా కాలేదు ఇటువంటి స్టార్ట్లింగ్ ఫిగర్స్, (Startling figures) ఎమేజింగ్ ఫిగర్స్ (Amaging figures) మీకు ఎన్నైనా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాను, వాటికి సంబంధించిన రిపోర్టులున్నవి. గవర్నమెంట్ రిపోర్టులున్నవి; ఇవన్నీ దృష్టిలో పెట్టుకొన్నప్పుడు "మా పెర్ఫార్మెన్స్ బాగా ఉన్నది. మేము టార్గెట్స్ అన్నీ ఎచీవ్ చేస్తున్నాము; మొత్తం భారత దేశంలో మన స్టేటు ప్రధానమైన స్టేటుగా ఉన్నది" అని చెబితే, ఇది ఏ విధంగా సరిపోతుందో, ఏ విధంగా న్యాయంగా ఉంటుందో, ఆలోచించాలని కోరుతున్నాను. ఈ నాడు Public Debt బాగా పెరిగిపోతున్నది. ఆర్థిక మంత్రిగారు చెప్పినట్లు మనం సంవత్సరానికి 6 కోట్ల

రూపాయిలు ఇంటరెస్ట్ ఇచ్చుకోవలసివస్తున్నది. మొత్తం 187 కోట్ల రూపాయల అప్పు అవుతున్నది. వచ్చే ఐదు సంవత్సరాలలో, సంవత్సరానికి 18.20 కోట్ల రూపాయిలు అప్పు పెరిగితే (10) కోట్లు వరకు వడ్డీ పెరుగుతుందేమోనని అనిపిస్తున్నది. ప్రభుత్వం వారు ఎక్స్‌పర్ట్స్‌తో ఆలోచించి, దీనిపైన తగు విధంగా వ్యవహారం చేయాలని కోరుతూఉన్నాను. ఇవాళ, ముఖ్యమంత్రిగారు ఉపన్యాసం ఇచ్చినంత సేపూ, ఎంతో చక్కగా ఉపన్యాసము ఇవ్వగలిగారు అని అనిపించింది నాకు. వారు చాలా చక్కటి ఉపన్యాసము ఇచ్చారు. వారి చక్కటి ఉపన్యాసం వల్ల 'విషయాలు ఎట్లు వున్న ఏ విధంగా మనం చక్కగా చెప్పగలుగుతాము' అన్న సంగతి నేను బాగా అర్థం చేసుకోగలిగాను. అందుకని, నేను తప్పకుండా వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. "ఈ విధముగా చేసి, అందరిని కలుపుకుపోయే పద్ధతితో నేను వ్యవహారము చేయదలచుకొన్నాను. ఒకరి విశ్వాసము కూడా లేకున్నా: నేను అధికారంలో ఉండదలచుకోలేదు" అని చెప్పేంత గంభీరమైన ప్రజాస్వామిక సూత్రాన్ని ఈ నాడు వారు చెప్పారు. ఈ విధంగా వారు చెప్పిన వాటిల్లో ఏ ఒక అంశమైనా ఖచ్చితంగా ఆచరణలో పెట్టటానికి వారు ప్రయత్నిస్తే, వారు చిరస్థాయిగా, ఈ రాష్ట్రానికే గాక, మొత్తం భారత దేశానికి చివరకు ప్రపంచానికంతా ముఖ్యమంత్రిగా అవుతారని చెబుతూ, వారు ప్రపంచానికంతా ముఖ్యమంత్రిగా అయినప్పటికీ నేను బాధపడనని మాత్రం వారికి హామీ ఇవ్వదలచుకొన్నాను. కాని, దురదృష్టమువ, వారు చెప్పే మాటలు చాలా చక్కగా ఉంటాయి. వారు చక్కగా చెప్పే మాటలన్నీ నిజంగా ఆచరణలో పెడతారని, నేను మొదట్లో అనుకొన్నాను. కాని రానురాను, కలిగిన అనుభవమును బట్టి చూస్తే, వారు ఎంత చక్కగా చెబుతారో, అంత చక్కగా ఆచరణలో పెట్టరనేది అర్థం అవుతున్నది వారు చెబుతున్నది ఏమిటి? ఆచరణలో జరుగుతున్నది ఏమిటి? నేను ఇంకేమీ రాజకీయ విషయాలు చెప్పను. ఆ కథ వేరు. ఆ విషయాలు చెప్పే వేదిక వేరు. ఆ విషయాలు నేను ఈ వేదికపై చెప్పదలచుకోలేదు. ప్రభుత్వానికి సంబంధించి, ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి చాలా ముఖ్యమైన అనుభవాలు నాకు కలిగినాయని ఈ నాడు ఖచ్చితంగా చెప్పటానికి సంసిద్ధంగా ఉన్నాను పార్టీలకు పార్టీలకు మధ్య, గ్రూపుల గ్రూపులకు మధ్య, వ్యక్తులకు వ్యక్తులకు మధ్య. అసెంబ్లీ సభ్యులకు మిగతా వారికి మధ్య, డిస్‌క్రిమినేషన్ జరుగుతున్నది. నేను ఒక ఉదాహరణ చెబుతాను. నేను ఎప్పుడూ కూడా వారి వద్దకు వెళ్లి "ఈ ఎడ్మినిస్ట్రేషన్ వ్యవహారంలో మీరు ఈ విధంగా చేయండి; ఈ విధంగా సహాయం చేయండి" అని రిప్రిజెంట్ చేసే అవకాశం కలగలేదు, ఒకసారి మాత్రం ఆ అవకాశం కలిగినపుడు, నాకు ఒక పెద్ద అనుభవము కలిగినది. బోధన్‌లో షుగర్ కేన్ గ్రోయర్స్ ఎసోసియేషన్ కొన్ని సంవత్సరాల నుండి పని చేస్తున్నది. ఆ ఎసోసియేషన్‌కు నేను అధ్యక్షుణ్ణి. మిత్రులు,

గౌరవ సభ్యులు అయిన ఓబులరెడ్డిగారు ఉపాధ్యక్షులు, శాసన సభ్యులు శ్రీనివాసరావు గారు దానికి సెక్రిటరీ. నాలుగు సంవత్సరాల నుండి అక్కడ షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంటు వారు, రైతుల కివ్వవలసిన బోనసు ఇవ్వటంలేదు. ఇదివరకు రామకృష్ణరావుగారి ప్రభుత్వంలో ఇటువంటి ఇబ్బంది ఏర్పడ్డప్పుడు వారికి బోనసు ఇప్పించబడింది. ఒక్కొక్క రైతుకు మణుగు ఒకటికి రు. 0-6-3 చొప్పున ప్రభుత్వం తన శక్తిని (గుడ్‌ఆఫీసెస్‌ను) ఉపయోగించి ఇప్పించగలిగింది. కాని ఈ ప్రభుత్వం, రైతు ప్రభుత్వం, పెద్ద ప్రభుత్వం (ఇంతెనోకా పెద్ద పేర్లు మంత్రులు అక్కడకు పోయి చెప్పుకొన్నారు) అక్కడ దీని కొరకు ఉద్యమం కూడా చేస్తుందనే అనుకొన్నాము "ఒకసారి ముఖ్యమంత్రిగారికి వ్రాస్తే బాగుంటుంది దీనిని పరిష్కారము చేయించ గలుగుతారు, వారు ఇండస్ట్రీస్ మినిస్టర్, షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్ ఇప్పుడు గవర్నమెంట్ చేతిలోకి వచ్చింది. కనుక వారు తప్పకుండా చేయించగలుగుతారు"—అనే ఆశతో వారికి ఉత్తరం వ్రాశాను. ఎంతో సమయానికి ఇంటర్వ్యూ ఏర్పాటయినప్పుడు. డిస్కస్ చేసినపుడు, Management మరియు Association వారిని కలిపి ఒక సమిష్టి మీటింగ్ పెడతామన్నారు. ఆ సమిష్టి మీటింగ్ ఇన్‌ఫర్మేషన్ మొదట అక్కడ ఉండే జిల్లా కాంగ్రెస్, తాలూకా కాంగ్రెస్ ప్రెసిడెంట్స్‌కు, మాజీ ప్రెసిడెంట్స్ బహుశా ముందు కాబోయే ప్రెసిడెంట్స్‌కు అందరికీ తెలియ జేయబడింది. వాళ్లందరికి ఆ ఇన్‌ఫర్మేషన్ పోయి అక్కడ నుంచి 50, 60 మందిని పిలిపించిన తరువాత. రేపు మీటింగ్ అన్నప్పుడు. ఆ ఇన్‌ఫర్మేషన్ మాకూ ఓబులరెడ్డిగారికి తెలిసింది. ఆ ఎసోసియేషన్‌కు మేము అధ్యక్ష ఉపాధ్యక్షులము. ఆ ఎసోసియేషన్ పక్షాన వారికి రిప్రజెంట్ చేశాము, కాని రేపు మీటింగ్ అనగా, ఆ ఇన్‌ఫర్మేషన్ మాకు తెలుస్తుంది. ఇదీ జరిగే పద్ధతి. ఆ 60 మంది వచ్చిన తరువాత ఫ్యాక్టరీ management నుంచి బోనసు మిగిలిపోరే రైతులు బాగుపడితే సంతోషపడతాము అని అనుకున్నాం. అందువలన అనాడు మాకు ఏమి బాధ అనిపించలేదు. అక్టోబరు మాసంనుండి ఈ విధంగా జరుగుతూఉంటే యిప్పటికీ అది తేలలేదు. అగ్రికల్చరల్ మినిష్టరుగారు రైతుల రక్షణకొరకు పెద్ద పెద్ద ఉపన్యాసాలు యిస్తారు. జవహర్‌లాల్ నెహ్రూను ధిక్కరించే ధైర్యం చూపిస్తూ ఉంటారు. ఆయన చేతికి అప్పగించి ఆయన చేయిస్తాడు అనే ఆశతో ఉంటే ఆయనకూడ యిప్పటికింకా కదిలినట్లు మెదిలినట్లు లేదు. వారు పట్టించుకొని వ్యవహారం చేసినట్లుగా నాకు కనబడడంలేదు. ఈ విధంగా జరుగుతూ ఉన్నది. Pay Committee వ్యవహారం Non-Gazitted Officer లకు చెందినది. నిన్న, మొన్నటివరకు తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్ల గురించి ఎంతో శ్రద్ధగా పనిచేసే శ్రీ రాజలింగంగారు ఈ మధ్యన అమెరికానుంచి తిరిగివచ్చి బొంబాయిలో దిగగానే బోగట్టా అంతా సేకరించుకొని పంత్‌గారికి వ్రాశారు.

Regional Committee లో administration వ్యవహారంలో Specialist లనిపించుకొని ఎంతో సమర్థతతో పనిచేశారు. అయితే ఈనాడు Officer లకు M. L. As తో సంబంధం ఉండాలాలేదా అనే విషయంపైన 10 నిముషాలు ఉపన్యాసం యిచ్చి మాకు కొన్ని ఉపదేశాలు చేశారు. ఆనాడు వారు అసెంబ్లీ సభ్యులు వారా కాంగ్రెసు పార్టీలో చేరలేదా? N.G.Os గాక వేరే మరెవరైన Politicians ఈ N. G. O. ల విషయం అందచేశారా? అప్పుడు ఎవరైనది ల convention అని నేను వారిని సవినయంగా అడుగుతున్నాను ఈనాడు ముఖ్యమంత్రిగారు చెప్పిన భావాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. అయూబ్‌ఖాన్ మనదేశానికి రాకూడదు అయూబ్‌ఖాన్‌ను రాకుండా చేయాలనే మేమందరం తాపత్రియ పడుతున్నాం. అని నేను ఈ వేదికపైన స్పష్టంగా చెబుతున్నాను. అందుకనే ఎన్ని కష్టాలున్నాసరే, ఎటువంటి పరిస్థితులు ఉన్నాసరే ఎదుర్కొని రాజకీయ జీవితంలో వ్యవహారం చేయడానికి పూనుకున్నామని నేను మనవి చేస్తున్నాను. ఈనాడు N.G O. లను ఈవిధంగా రాజకీయాలలోకి దింపి రాజకీయ చిక్కులలో పడవేసినది ఎవరు? ఇదంతా చేసినది మేమేనంటారా? ఇలాంటి constitution అంత పొరపాటు మరొకటి ఉండదు. ఏమి [illegible] సిద్ధముచేసి ఆచరణలో పెట్టవలసినటువంటి ఆర్థిక మంత్రి Planning Minister ను వెంబడి పెట్టుకొని ఈ విధంగా కమిటీని ఏర్పాటు చేయడమంత అన్యాయం మరొకటి లేదని నేను మీతో స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఈదేశంలోని ఏ రాష్ట్రంలోను, ప్రపంచంలోని ఏదేశంలోనుకూడ యిటువంటి వ్యవహారం జరగలేదనికూడ చెప్పదలచుకున్నాను. High Court జడ్జితోను, Supreme Court Judge తోను experts తో ఒక కమిషన్ వేసి ఈ వ్యవహారాన్ని తేల్చండి. మన మందరం ప్రభుత్వాన్ని నడిపించే యజమానులం. Democracy కి బాధ్యులం. మనం ఈ స్వరూపం యిచ్చేవాళ్ళం N.G.O లు కారు. కాని వారికి దీనితో ఏమి సంబంధం లేదని చెప్పడంకూడ పొరపాటు. అయితే వారు ఏమి బదులుగా నిర్ణయాలు చేస్తారనికాదు. నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను వారికి ఈనాడు Government తో సంబంధం లేనేలేదు. ఈ యంత్రాంగం అంతా పనికిరాదు మేము నడిపించినట్లుగా machine లాగా నడవాలని ఏ ప్రజాస్వామిక నాయకులైన అనుకుంటె అది అధినేతత్వం తప్ప మరొకటి కాదనికూడ తెలుసుకోవలసి ఉంటుంది. అందువల్లనే యిటువంటి కమిటీని ఏర్పాటు చేయడం పొరపాటు. రాజకీయంగా ఎన్ని ఉన్నా యిటువంటి వ్యవహారాలలో అనుభవం కలిగి, ఆర్థికశాస్త్రంలో అనుభవం కలిగిన వాళ్ళనే కమిటీలో వేయాలి అనేకమంది మంత్రులు ఆర్థిక మంత్రిగా రావాలంటే ఆలోచనచేసి వెనకముందు పడుతూ ఉంటారు. అందుకనే సంజీవరెడ్డిగారుకూడ తప్పనిసరిగా గోపాలరెడ్డిగారినే పెట్టు

కోవలసి వచ్చినది లేకపోతే కళా వెంకటరావుగారిని పెట్టుకోవలసి వచ్చినది అయితే బ్రహ్మానందరెడ్డిగారికి ఏమి తెలియదనికాదు. బ్రహ్మానందరెడ్డిగారి సంగతి నాకు తెలియకపోవచ్చు. Planning Minister గారిని గురించి నాకు బాగా తెలుసు. వారు expert అయినా రాజకీయాలు అడ్డువస్తూ ఉంటాయి ఈనాడు 2 లక్షలమంది N.G.Os, Class IV employees బజారులో మా (30 మంది) పక్షాన వ్యవహారం చేస్తూఉన్న నాయకుని తిడుతూఉంటే మమ్మల్ని తిట్టినట్లేనని భావిస్తాము. మమ్మల్ని తిడితే ముఖ్యమంత్రిగారిని తిట్టినట్టు కాదు కాని వారిని తిడితే మమ్మల్ని తిట్టినట్లేనని మేము భావిస్తాం. అందుకనే వాళ్ళందరు ఒట్టసండా ఉండే ఆలోచన చేయడానికి మేము తయారుగా ఉన్నాం. కాని, వారిని రచ్చకెక్కించారు Interview అడిగితే యివ్వలేదు Prime Minister గారిని Postal and Telegraph employees అడిగినప్పుడు interview యిచ్చారు. 18వ డిశంబరున అడిగి 31 డిశంబరునాడు అక్కడికిపోతే వారి Private Secretary ఉత్తరం అందిస్తాడు గాని ఈ association ను గౌరవించలేదు. ఒక non-gazetted officer కాదు. Gazetted officer అయినాసరే. I.A.S., I.C.S. officer ఎవరైన సరె తన స్వంత case కొరకు మంత్రులదగ్గరకు వచ్చినట్లయితే తప్పకుండా ఆక్షేపణను తీసుకోవాలి. Association కు ఒక ప్రతిపత్తిని, ఒక status ను యిచ్చాం ఆ status ను దృష్టిలో పెట్టుకున్నప్పుడు Association President వచ్చి అడిగిన మాటలను యింత నిర్లక్ష్యంగా చూడడానికి వీలులేదని నేను మనవి చేస్తున్నాను. Chief Secretary ఏమిచేశాడు? తీరా రిపోర్టు సిద్ధమవుతూ ఉండేటటువంటి సమయాన Finance Minister ను N. G. Os Association వారు interview అడిగితే వాళ్ళకు అవకాశ మివ్వలేదు. పిల్లినికూడ గదిలోపెట్టి కొడుతూఉంటె, చివరికొస్తే అది మెడమీదపడి కరుస్తుందనే సంగతి మరచిపోకూడదు అనవసరంగా వారిని రచ్చకెక్కించారు వాళ్ళు సభలు పెట్టుకుంటే తిట్టేవాళ్ళంతా పోయి ఉపన్యాసాలు యిస్తాము అంటారు. మంత్రులు చేసే ఉపన్యాసాలు యింకా ఏమైన ఉంటే యిపుడు వారు అంతా తిడుతున్నారని చెప్పడానికి సాధ్యమవుతుంది. మామూలుగా meeting లలో తిట్టే అలవాటు ఉన్నవారు తిట్టే meeting పెట్టినప్పుడు అక్కడకుపోయి ఎవరైన తిడుతూ ఉంటే ఎందుకయ్యా బాధ? అని నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ఈనాడు N. G. O. ల పట్ల యిలాంటి ధోరణి అవలంభించడం ధర్మంకాదు. జరిగిందేదో జరిగిపోయింది. 27th నాడు leave యివ్వము అన్నారు. అదికూడ సరిపోయింది. గట్టితనం కావాలి. కాని ఎక్కడ గట్టితనం చూపించాలి. ఏవిధంగా చూపించాలి, అనేవిచక్షణలేకపోతే ప్రమాదానికిదారితీస్తుంది. ఆర్థికమంత్రిగారియింటికివారువెళ్ళారా.

వీరుపిలిపించారా అనేసంగతి వేరు. Chief Secretary గారు రాత్రి $1\frac{1}{2}$ వరకు మాట్లాడారు అకధంతా వదలివేయండి. వారి strike విజయవంతముగా జరిగినది. ఆనాడుదయము మనమంతా చూచినాము. Strike fail అవుతుందని, అంత pretext తో ఎట్లాగైనా సరే మేము తప్పించుకుంటాం మేము బయట పడుతున్నాం అని చెప్పడానికి వారు ఆ statement యిచ్చారని ఎవరు అనుకోడానికి వీలులేదు. వారు యథార్థంగా నమ్మారు. ఆర్థికమంత్రిగారు చక్కగా ఎంతో అభిమానంతో మాట్లాడి ఉండవచ్చు. వారి మెత్తదనముతో ఒకసారి మేమే బోల్తాపడుతూ ఉంటే, పాపం ఆ N. G. Os. కు ఏమి తెలుస్తుంది వీళ్ళ సంగతి? దీనిని assurance అనుకోవాలా, లేదా? అనుకోకపోతే ఆనాయకులు పిచ్చిపనిచేశారనినేనుకూడ అంటాను. ఖండించడానికి తయారుగా ఉన్నాను. Finance Minister గారిని వారు సరిగా అర్థం చేసుకోలేదేమో. Assurance అని యిచ్చారు. అది పొరపాటు చేశారు. Association వారు యిచ్చిన cyclostyled circular letter ఒకదానిలో Chief Secretary అని,ఇంకొకదానిలోChief Minister అనిఉన్నది. Chief Minister తో కలువనే లేదని దీనిపైనే పెద్ద issue చేసి press communication వస్తుంది. Chief Secretary అన్న సైక్లోస్టయిల్ ఉత్తరం ఈనాడు అందరి ఎదురుగనున్నది. ఈcyclostyle mistake నుకొందంతగాచేయడముతప్పమరేమీ కనబడదు. ఇవన్నీజరుగుతున్నప్పుడే దీనిపైవసాయంత్రం press communique రావడం, assurance యివ్వలేదనడం, యిదంతారెచ్చగొట్టడానికితప్ప, లౌకికమైనధోరణిలో వ్యవహారంజరగలేదని మాత్రం ఈఅసెంబ్లీతప్పకుండా గుర్తిస్తుందని నేను మనవిచేస్తున్నాను. ఇది అసెంబ్లీకి సంబంధించిన సమస్య. వ్యక్తిగతముగా ఆర్థికమంత్రిగారికి ముఖ్యమంత్రిగారికి సంబంధించిన సమస్యకాదు. ఇది మాఅందరికీ సంబంధించిన సమస్యగా మేము భావిస్తూ ఈ ధోరణిపైన మేము తీవ్రమైన ఆక్షేపణను చేయదలచుకొన్నాం. Association వారు చేసేది ఆక్షేపణకరమై ప్రభుత్వంవారు చేసేది ఆక్షేపణ కరమై ఉభయులు కలిసి అయూబ్‌ఖానును తెస్తామంటే మేము సహించమని కూడ నేను చెప్పదలచుకున్నాను. మాకు కూడ సంపూర్ణమైన అధికారం ఉన్నది. ఈ ప్రభుత్వాన్ని సరైన పద్ధతిలో నడిపించడానికి, నడుస్తూ ఉండేటట్లు చూడడానికి మాకు బాధ్యత ఉన్నది. మాకు అధికారం ఉన్నది. అందుకని ఈ Pay Committee వ్యవహారాలను ప్రభుత్వంవారు కట్టిపెట్టాలి. భానోజిరావుగారు అంటారు 'అసలు Central Government నుంచి aid ఉన్నదా లేదా?' అని. 55వ పేజీలో 1,93 లక్షల రూపాయలు కేంద్రానికి ఏర్పాటు జరిగింది అని ఉన్నది. ఒకసారి వారు తిరిగిచూసుకోవాలని నేను కోరుతున్నాను.

Sri A. V. Bhanoji Rao : On a point of order, Madam.

Dr. M. Chenna Reddy: I am sorry, Madam, I am not going to give in for any body.

Sri A. V. Bhanoji Rao: I am rising on a point of order, Madam. I said Rs. 60 lakhs comes under the whole amount of Rs. 1.4 crores and odd. Only a ... .

Sri R. Narayan Reddy: It is no point of order, Madam.

Dr. M. Chenna Reddy: There is no point of order, Mr. Chairman. I am sure the hon. Member has made a pretext of raising a point of order.

డాక్టర్ యం. చెన్నారెడ్డి: Pay Committee వ్యవహారాన్ని మూడు రోజులలో తేల్చుతామని హామీ యిచ్చారు. అనవసరంగా రెచ్చగొట్టే పరిస్థితిని ఏర్పాటుచేస్తూ, బాధ్యతే వారిపైన పెడుతుంది అని అనుకొని కూర్చోడానికి మేము తయారుగా లేము. మాకుకూడ ఈ దేశంలో బాధ్యత ఉన్నది. మూడు రోజులలో ఈ వ్యవహారాన్ని తేల్చాలని, యిది శాసనసభ ఆదేశంగా భావించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి: చెన్నారెడ్డిగారికి ఒక information యిస్తున్నాను. శాసనసభ ఆదేశం అయితే 3 గంటలలో చేస్తాము. కాని వారు చెప్పినంత మాత్రినే శాసనసభ ఆదేశం కాదని చెబుతున్నాను.

డాక్టర్ యం. చెన్నారెడ్డి: ఆ ఆదేశం ఏమిటో, ఏవిధంగా జరుగుతుందో యిప్పుడు కాకపోతే ముందు తెలుస్తుందని మనవి చేస్తున్నాను. (హర్షధ్వానాలు)

పంచవర్షప్రణాళికలనుగురించి తెలిపేముందు ఒక ముఖ్యవిషయం ప్రభుత్వానికి తెలుపవలసియున్నది. ముఖ్యమంత్రిగారు తమ ఉపన్యాసములో Administration interference గురించి తెలిపారు. అయితే మంత్రులు, ఒక్కొక్క జిల్లాను ఎందుకు పంచుకొన్నారో చెప్పాలి. శ్రీ సంజీవరెడ్డిగారు ఖమ్మంలో యిచ్చిన ఉపన్యాసము వలన Officers లో security లేకుండా పోయిందని వారు తెలుసుకోవాలని కోరుతున్నాను. Officers తో మాట్లాడి తెలుసుకోండి" అని వారు తెలిపారు. అనేకసార్లు రహస్యంగా మేము అనేక విషయాలు తెలుసుకున్నాము. సమయము వస్తే వారు బయటకు వచ్చి చెప్పుకునే పరిస్థితి వస్తుంది. ఏ విషయంలోనైనా ప్రభుత్వం interfere అవుతున్నదా? అని అడుగుతున్నాను. అందుకు ఒకవుదాహరణ పేర్కొంటాను. చిత్తూరు జిల్లాలో సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకు ఎన్నికలు ఏ విధంగా జరిగాయి? ప్రెసిడెంటు ఎన్నిక జరిగేముందు ఉదయం 10 గంటల సమయంలో ఒక Order వెడుతుంటే దానిని 12 గంటలకు ఆపి, దానిని supercede

ష్టే ఆర్డరు పంపించారా? లేదా? కో ఆపరేటివ్ డిపార్టుమెంటుయొక్క రికార్డు ఒక సారి చూసుకో వలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాము. ఇటువంటివి చాలా వున్నాయి.

ఇక corruption ను సంబంధించి మంత్రిగారు individual గా డబ్బు తీసుకొంటున్నారా? యీ మొదలైన ప్రశ్నలు వేశారు. డబ్బు తీసుకుంటున్నారు. ఇందుకు సలహా చెప్పమని కూడా ముఖ్యమంత్రిగారు కోరారు. ముందు పొలిటికల్ కరప్షన్ మానుకోండి అని నేను సలహా చెబుతున్నాను. ఈ ప్రభుత్వం వుంటుందా? ఈమంత్రివర్గం వుంటుందా? అనే ఆలోచనలు మానుకొని వ్యవహరించాలి. "మా తహసీల్దారును మేము చెప్పింది వినేట్లు చేయండి మీ పార్టీలోకే వస్తాము" అని కొంత మంది బాధ్యతగలిగిన సభ్యులే బాధ్యత లేనివిధముగా వ్యవహరిస్తున్నారు. ఇది political corruption. ఆపద్ధతి అవలంబించకండి. అప్పుడే దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది.

ఒక విషయానికి ముఖ్యమంత్రిగారిని అభినందించాలి. "ఏమైనాసరే యీ విషయాన్ని తేల్చుకుందాము. రుజువు పర్చడానికి పూనుకోవాలి" అన్నారు. మరియు "దానిని ఏవిధంగా సర్దుబాటు చేసుకోవాలి? స్పీకరుగారియెదుట మనమంతా కూర్చుని ఆలోచించుకుందామా? లేక judicial enquiry పెడదామా "అని గంభీరంగా" ప్రశ్నించారు. వారి భావాలను ఆనందిస్తున్నాను. ఆవిధంగా కాదు ఆలోచించడం ప్రజాస్వామ్యమునకు మెరుగని నేను భావిస్తున్నాను. వారు ఆవిధంగా చేయడానికి పూనుకొని, తప్పక ఆచరణలో పెట్టి చూచి తీసుకొనవలయునని కోరుతున్నాను. తదితర ప్రతిపక్ష నాయకులతో నేను యింకా వివరంగా సంప్రదించడానికి అవకాశం లేకపోయింది. మేము యీవిషయాన్ని ఆలోచించి దానికొక స్వరూపమిచ్చి తెలుపుతాము. నిజానికి ప్రజాస్వామ్యములో ఏ పార్టీవ్యక్తికైనా, ప్రతినిధికైనా గౌరవముండాలి. మంత్రుల పట్ల, శాసనసభ్యులపట్ల సరియైన గౌరవము చూపడముమంచిది. లేక "అయూబ్ ఖాన్ మేలు" అనే మనస్తత్వం దేశంలో వచ్చుట మంచిదిగాదు. అది ప్రమాదాలకు దారితీస్తుంది. ముఖ్యమంత్రిగారు తెలిపిన అభిప్రాయాలకు మేము స్వాగత మిస్తున్నాము. రాజకీయబాధితులకు భూములు ఏవిధంగా పంచబడ్డాయి? అనే విషయానికి సంబంధించిన మంచిచెడ్డలన్నీ ఆలోచించి మనం వ్యవహరించుకొనవచ్చును.

ఇప్పుడున్న శాసనసభను సంబంధించి అదనంగా నేనేమీ యిప్పుడు తెలుపను. ఇప్పుడున్న [illegible] చేయుట ఎప్పటికైనా మంచిదే. ఆవిధంగా చేయవలయునని మేము అనేకసారులు చెప్పినాము. అయితే అందులో discrimination [illegible]

కూడదు ఒకప్రాంతములో జాతీయము చేయవలయుననుకొని ఒకరూట్‌ను తీసుకొని మరొకరూట్‌ను వదలివేయరాదు. Discrimination వలన చేయదలచుకున్న మంచిపనికూడ చెడ్డది అవుతుందనే వుద్దేశముతో నేనీ మాటలుచెబుతున్నాను. జాతీయం చేసేముందు ప్రభుత్వముయొక్క Plan ను announce చేయాలి. ఈవిషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. మేముకూడ ఆలోచిస్తాం ఒక సరియైన స్వరూపాన్ని నిర్ణయించుకుందాం.

కేంద్రప్రభుత్వానికి. శ్రీ ధేబర్‌కు ఏమేమివ్రాశామో—ఆ కథంతా 1500 పేజీలుగా ఒక గ్రంథంగావున్నది. దానిలో విషయాలు తెలుపుటకు యిదివేదికకాదు. ఇప్పుడు సమయంతీసుకోవడం మంచిదికాదు. సమయం వచ్చినప్పుడు తప్పక చెబుతాను. దానినిగురించి తొందరపడవలసిన అవసరంలేదు బహూశా 20, 30 సంవత్సరాలవరకు యిప్పటి పెద్దమనుష్యులంతా వుంటారు. వారి రాజకీయ జీవితములో హామీ తూమీలు ప్రజలముందుకుపోయి తేల్చుకొనే సమయం వస్తుంది దానినిగురించి యిప్పుడే వులిక్కిపడనవసరంలేదు.

Prohibition కు సంబంధించి రెండు మాటలుచెబుతాను. శ్రీ కళా వెంకట్రావుగారు ఎంతటిత్యాగమునైనాచేయగల ధీరోదాత్తులు. వారంటే నాకెంతో గౌరవం. వారినిమొదలు చూసినదగ్గరనుండి వారియందు నాకుగౌరవమేర్పడింది. అవసరమైతే ఎంతటి త్యాగాన్నిచేయుటకైనా వెనుకాడనివారు. ప్రొహిబిషన్‌కు సంబంధించి వారెంతో గట్టిగాచెప్పారు ఏమైనాసరే తాము మంత్రిగావున్నంతవరకు యిదివుంటుందని తెలిపారు. అయితే 1960 వ సంవత్సరము తరువాత తాము మంత్రిగావుండననికూడ వారు చెప్పినారు. అయితే ఆతరువాత Prohibition పోతే ఫర్వాలేదని అనుకుంటున్నారా అని నాకు అనుమానంకలుగుతున్నది. అలా చేయకూడదని నేను సలహాచెబుతున్నాను. ఈనాడు Prohibition Officers సీరా సొసైటీలలో అనేక లంచాలుతింటూ అవినీతికి పాల్పడడం జరుగుతున్నది Prohibition విషయంలో శ్రీ కళావెంకటరావుగారు గట్టిశ్రద్ధతీసుకుంటారని నాకు దృఢవిశ్వాసముంది. వారు చాలా సమర్థులుఅని విన్నాను. ఎంతో గంభీరంగా అన్నివిషయాలు తెలుపుతారు. తాము వెళ్ళిపోయినతరువాత ప్రొహిబిషన్ లేకపోయినా ఫర్వాలేదని వారి అభిప్రాయమేమో! అప్పుడు Prohibition వుండకుండా చేయడానికనే దాని నిర్వహణ యింతదుర్భరముగా చేసివేస్తున్నారేమో? ఆవిధముగా వారిమాటలలో అంతరార్థమేమైనావుందేమో గమనించవలెనని మంత్రివర్గమునకు నేను సూచిస్తున్నాను

ఎంతమంచి సిద్ధాంతమునైనా ఆచరణలో పెట్టక—అది మంచిసిద్ధాంతమని సంతోషపడడమువలన లాభములేదు. రామమూర్తికమిటీవారి సిఫార్సుప్రకారం Prohibition తీసివేయాలి. అందరికి త్రాగడానికి అవకాశం యివ్వాలనిగాదు

చెప్పేది. రామమూర్తి కమిటీ సిఫార్సులను అదృష్టితో ఆలోచించవలయునని సూచిస్తున్నాను.

Economy Committee ఈమధ్య ఏర్పడింది. ఆకమిటీ ప్రతిదీ తగ్గించడానికే ప్రయత్నిస్తున్నట్లు కనబడుతున్నది. Development Block కు సంబంధించిన officers ను appoint చేయుట జరుగుటలేదు జిల్లా కలెక్టర్లకు పరిపోయినంత staff లేకపోవడము మన Plan items కు ఆటంకముగా ఉన్నది. Economy Committee సరియైన ధోరణిని అవలంబించాలి. Economy అంటే—తగ్గించడమనికాదు. అవసరమైనచోట్ల పెంచి, staff efficiency ని, quality ని పెంచువారముగా వ్యవహరించాలి. ఈవిషయాన్ని Economy Committee దృష్టిలోకి తీసికొనవలయునని కోరుచున్నాను.

Fertiliser Plant గురించి చెబుతాను. ఆంధ్రప్రదేశ్ రైతులదేశం. Fertiliser Plant కావాలని మేము హైదరాబాదు మంత్రివర్గములో నున్నప్పుడు కేంద్రమును కోరుటజరిగింది. కొత్తగూడెములో ఒకఫ్యాక్టరీ స్థాపనకు ప్రయత్నాలు జరిగాయి. "దానితరువాత వచ్చేదానికియిస్తాము—యిప్పుడు మిగతావాటికి యిస్తున్నాం" అనేవిధముగా సమాధానము వచ్చింది. "ఈనాడు మేము ఒకఫ్యాక్టరీని స్థాపించబోతున్నాం" అంటే చాలామంది సంతోషించారు. కొంతమంది అభినందించారుకూడ. నేను అభినందించాలో, లేక ఏమిచేయాలో అర్థంకావడంలేదు. నిజానికి వారు చెప్పిన దానిలో ప్లానులోని 20 కోట్లరూపాయలలో సగం మొత్తము. Foreign Exchange కిసంబంధించినది. ఆ Foreign Exchange కొరకుఎంత కష్టపడాలో తెలియదు. ఇప్పటి బడ్జెటులో 20 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించారు. వచ్చే సంవత్సరం యీసభలో నేను, ఆర్థికశాఖామాత్యులుకూడ వుంటాము. ఈ యిరువై లక్షలు ఖర్చుకాక మిగులుతాయో, లేదో అప్పుడుచెబుతాను. ఈ సందర్భంలో ఒక ఉర్దూ సామెత గుర్తుకువస్తున్నది. "ఒక గుర్రపు నాడా దొరికింది, యింకా మూడు నాడాలు ఒక గుర్రము మాత్రము కావలసివుంది" అని. Fertiliser factory కి సంబంధించి వారేమి కృషిచేయగలరో అనుభవంకలిగినవారెవరికీ నమ్మకంలేదు. అయితే దీనికి సంబంధించి కేంద్రమునుండి హామీలేమయినా వచ్చాయేమో నాకు తెలియదు. దానినిగురించి వివరంగా చెప్పడానికి నేను తయారుగాలేను.

అనేకచోట్ల బహిరంగముగా మంత్రులుచేసిన ఉపన్యాసాలగురించి రెండు మూడు privilege motions వచ్చాయి. ఇది ఈసారేకాదు. ప్రతిసమావేశములోను యీవిధముగా వస్తున్నాయి. మంత్రులు తమఉపన్యాసములలో ఆవిధముగా చెప్పడము బాగుండదు. privilege motion గా యీవిషయమురాజాలదని మీరిచ్చిన రూలింగు, చాలా సహేతుకమైనది. Constitutional ఇబ్బందులునిజమైనవే-కాని

యీ ఉపన్యాసముల సందర్భమున ఇక్కడ సభ్యులు ప్రకటించిన resentment మంత్రులు మరియు ఈ House గమనించవలసియుంటుంది. ఈ విధముగా వ్యవహరించడమువలన కాంగ్రెసుకుకూడ ఒళ్లు రావని నేను మనవిచేస్తున్నాను. ఒళ్లురావడానికి యిదికాదుమార్గం. మనమంతా స్నేహితులముగనుక ఒకమంచి సలహా ఇవ్వవలయునని వుద్దేశముతో నేనీవిధంగా సలహా చెబుతున్నాను. అయితే నేను వారిందరూ కలిసినప్పటికికూడ ఓడిస్తాం అని ముఖ్యమంత్రిగారు ఛాలెంజీ చేసినారు 1952 వ సంవత్సరం సంగతి వారింకా మరిచిపోలేదు అనుకుంటాను. 1955 లో ఏమైనదో, ఎవరెవరుకలిశారో, ఎవరెవరికలిస్తే ఏవిధముగా ఓడటము గెలవడమూ జరిగిందో వారు మరిచిపోయినారా ? 1962 నాటికి ఏవిధముగా పరిస్థితులు పరిణమించునో చూడడానికి ఓపికపట్టమని వారికి నాసలహా — ఆసంగతి తెలియడానికి బహుశా ఎక్కువకాలం పట్టకపోవచ్చు. ఇప్పుడే యీప్రభుత్వాన్ని కూల్చగొట్టాలనే తొందరమాకులేదు. "అప్పుడు మీరు ఓటుఇవ్వకపోయినా, సమయానికి అసెంబ్లీకి రాకపోతే ఈ యసెంబ్లీ యుండదు Dissolve అయిపోతుంది అని బాహాటంగా బయట ప్రచారం జరుగుతున్నది ఎన్నడైనాసరే — ఒక alternative Government వచ్చేపరిస్థితిలోనే యీప్రభుత్వాన్ని కూల్చగొడతామని మనవి చేస్తున్నాను. ఆవిషయం తెలుసుకోవాలి అసెంబ్లీసభ్యులను యీవిధంగా మభ్య పెట్టడానికి ప్రయత్నించరాదు. ఎన్నికలు తప్పకుండా జరుగుతాయి. 1962 ఎన్నికలలో ప్రజలు ఎవరెవరికి బలంయిస్తారో తేల్చుకునేంతవరకు ఓపిక మాకువుందని ప్రతిపక్షం తరపున సవినయంగా మనవిచేస్తున్నాను. దానికి తొందరపడవలసిన అవసరంకూడాలేదు వీటినిసమగ్రంగా ఆలోచించి వ్యవహరించాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, ఇక్కడ Budget పై general discussion కు మీరు 5 రోజులు కేటాయించడంవల్ల, ప్రతిరోజూ ఉపన్యాసాలకు ఎక్కువ గంటల అవకాశం ఇవ్వడంవల్ల ముఖ్యమంత్రిగారుకాక 74 మందిసభ్యులు మాట్లాడడానికి అవకాశం దొరికింది. ఇందుకు మేమంతా సంతోషిస్తున్నాము ముఖ్యమంత్రిగారు కొన్ని ముఖ్యమైన విషయాలపైన దాదాపు ఒక గంటసేపు గంభీరమైన ఉపన్యాసం చేయగా మనమందరము విన్నాము. అందువల్ల బహుశః నా జవాబులో ఎక్కువగా చెప్పవలసిన బాధ్యత కొంత తగ్గిందని నేను ఊహిస్తున్నాను పలువురు గౌరవసభ్యులు కాంగ్రెసు బెంచీలనుంచీ, ప్రతిపక్షంనుండీకూడ మాట్లాడడంలో ఒక్కొక్కప్పుడు ప్రశంసిస్తే నాకు ఎంతో సంతోషంకలిగింది. అట్లాగే న్యాయమైన విమర్శలు చేసినప్పుడు కూడ సంతోషం కలిగింది; కొంచెం వివేకంకూడా కలిగింది. కాని, కొంతమంది ఒక్కొక్క సమయంలో కొత్తపద్ధతిలో, అర్థాటంగా అర్థరహితంగాకూడా మాట్లాడారు. వారు అట్లా మాట్లాడారని నేనుకూడ (as Finance

Minister of the State) అదే ఫోరంలో మాట్లాడడం న్యాయం కాదను కొంటున్నాను. ఏమైనా, మొత్తం పైన మన బడ్జటు ప్రతిపాదన దానిపై గౌరవసభ్యులు చేసిన విమర్శలు, ఉపన్యాసాలు కూడ ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా చాలా గౌరవప్రదంగా ఉన్నాయి. అక్కడక్కడ కొందరు అతిక్రమించినప్పటికీ మొత్తంపైన చాలా గౌరవప్రదంగానే యీ వ్యవహారం ఉన్నదని మనవిచేస్తున్నాను. మన బడ్జట్ ప్రతిపాదనలు వెలువడిన వెంటనే ఇక్కడ ఉన్నటువంటి స్థానిక పత్రికలు, South India లో ఉన్నటువంటి leading papers, హిందు, ఎక్సుప్రెస్, మెయిల్, ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక— అన్ని పేపరులుకూడ బాగా comment చేసినందుకు వారికి నా ప్రత్యేకాభివందనలు చెప్పుకొంటున్నాను.

శాసనసభ్యులు వారి వారి మనోస్థితినిబట్టి యీ బడ్జటును చిత్రించారు. మొత్తంపైన ఎవ్వరుకూడ ఘాటుగా చిత్రించలేదు; అది నాకు చాలసంతోషమును కలిగించినది. Acting leader of the opposition party గారు ఇది unsatisfactory గా ఉన్నదన్నారు అది చాలా mild పదమే. Opposition వారు unsatisfactoryఅంటే నేను కోపపడవలసిన అవసరంలేదు అందులోముఖ్యంగా యీ రోజుల్లో ఎదో కాంగ్రెసువారు satisfactory budget అంటే వారి Leader పోయినప్పటికీ deputy leader కూడ ఆశారేమోనన్న భయం ఉంటే ఉండవచ్చు అది నాకు సంబంధించిన విషయంకాదు, మిత్రుడు, రామకృష్ణారెడ్డిగారు దీనిని ఒక blank cheque అన్నారు. మరి budget కున్నూ blank cheque కున్నూ ఉన్న సంబంధమేమిటో నాకు తెలియలేదు. ఈ రెండు పదాలకు మొదటి అక్షరం 'B', అంతకంటే వేరే ఇంకొక సంబంధమున్నట్లు నాకు కనిపించలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మంత్రిగారి పేరు, రామకృష్ణారెడ్డి గారి ఇంటిపేరుకూడా 'B'తోనే ప్రారంభమౌతాయి. (నవ్వులు)

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి : అ తకంటే మరేమీ సంబంధంలేదు.

మనకు ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పటినుంచీ బడ్జటు చాలా లోటుగా ఉండడం chronic revenue deficit ఉండడం, Reserve Bank లో over draft ఉండడం అందరకూ తెలిసినదే. Over draft ఒక్కొక్కప్పుడు 13 కోట్లు దాటిపోవడం, Reserve Bank వారు మనలను పదేపదే హెచ్చరించుతూ ఉండడం జరుగుతూండేది. కర్నూలులో ఉండగాగాని. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాతగాని మనం చేసిన కార్యక్రమంవల్ల మనకు financial stability' sound financial position వచ్చిందని చెప్పుకోడానికి నేను గర్వపడుతున్నాను. మన రాష్ట్రాన్ని అభివృద్ధిచేసుకోవడంలో రాష్ట్రంలోని ప్రజలకందరికీ అనేకమైన సౌకర్యాలు కలుగజేయాలనే వుద్దేశంతో మనమంతా ఉన్నాము.

పన్నులు ఎక్కువవేసి ఆదాయము ఎక్కువ చేస్తున్నారని కొంతమందిసభ్యులు అంటున్నారు. డబ్బు ఎక్కువచేసినంతమాత్రాన దేశానికి ఏదో లోపం వస్తుందనుకోవడం న్యాయంకాదు. ఏ ప్రభుత్వమైనా—కేంద్ర ప్రభుత్వమైనా. ఏ రాష్ట్రప్రభుత్వమైనా ఆర్థికాభివృద్ధికి మార్గాలను చూడకోవలసి ఉన్నది కొత్తపన్నులు వేసుకోవాలి. లేకపోతే ఇదివరకు వేసినటువంటిపన్నులు leakage లేకుండా ప్రభుత్వానికిరావడానికి తగిన కట్టుదిట్టములు చేసి వసూలుచేసుకోవలసియున్నది. పన్నులు వసూలుచేసుకొని తీరాలి ఇది నిస్సందేహమైన విషయం. ఉపన్యాసాలు చెప్పి ప్రయోజనం లేదు పన్నులు వేయకుండా మాటిమాటికీ అభివృద్ధి కార్యక్రమాలు జరపాలి, ఆ పనులు చేయాలి, యీ పనులు చేయాలి అని చెప్పడంమాత్రే అది responsibility తో చెప్పే మాటలు కాదని అనుకోవలసియుంటుంది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత 17 కోట్ల రూపాయల పన్నులు పెంచారని చెప్పారు. అది చాల పొరబాటు వారు సరిగా ఆలోచించలేదు. పన్నుల కార్యక్రమం ఆంధ్రరాష్ట్రంలోనే జరుపబడింది. అక్కడనే అనేకపన్నులకు సంబంధించి చట్టాలు చేయబడినాయి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ప్రత్యేకంగా పన్నుల శాసనం ఏమీచేయలేదు. Sales Tax Act ను integrate చేసుకున్నాము. Motor Vechicle Act కు సంబంధించిన integration వల్ల 4,5 లక్షలు ఎక్స్ట్రా వచ్చియుండవచ్చు; లేకపోతే లేదు. ఇటువంటి వేవో కొన్ని చేశాము తప్ప ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత పెద్ద పన్నుల కార్యక్రమం ఏమీచేయలేదు. ఇక్కడ ఏమిచేసినా, చేయకపోయినా — గౌరవసభ్యులు లచ్చన్నగారు మంత్రిగా ఉన్న రోజులలో ఇప్పటి మన ముఖ్యమంత్రిగారు మంత్రిగా ఉన్నరోజులలోనే 1955–56 సంవత్సరములోనే చాలా కార్యక్రమాలు జరిగినాయి. దానికి నేనేమీ నిందించడం లేదు. లచ్చన్నగారిని, ఆప్పటి ఆంధ్ర ప్రభుత్వాన్ని, ఆప్పటి ముఖ్యమంత్రిగారినీ అభినందిస్తూనేఉన్నాను. ఎవరైనా సరే బాధ్యతను గుర్తించినట్లయితే మన రాష్ట్రం యొక్క అభ్యుదయాన్ని కాంక్షించినట్లయితే యీ కార్యక్రమం జరుపుకోవాలి. ఇది తప్పనిసరిగా చేయవలసిన అవసరం వుంది.

1953–54 లో ఆంధ్రప్రాంతానికి ఉన్న revenue receipts 11 కోట్ల 29 లక్షలు, ఖర్చు 12 కోట్ల 48 లక్షలు. 1954–55లో 19 కోట్ల 82 లక్షలు : ఖర్చు 25 కోట్లు.

(Mr. Speaker in the Chair)

55–56 లో ఆంధ్ర రాష్ట్రానికి ఆదాయము 40 కోట్ల 42 లక్షలు, ఖర్చు 47 కోట్ల 41 లక్షలు, 53–54 లో 6 నెలలకు 11 కోట్ల 29 లక్షలతో మొదలు పెట్టినది 55–56 కు 40 కోట్ల 42 లక్షల ఆదాయము. 47 కోట్ల 40 లక్షలు ఖర్చు అంటే సుమారు 7 కోట్లు లోటన్న మాట. ఇది Revenue expenditure, revenue

receipts మనవి చేశాను. Capital expenditure మనవి చేయడము లేదు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత 57-58 లో 67.కోట్ల 32 లక్షలకు పెరిగింది. ఖర్చు 55 కోట్లు ఐంది. మనకు surplus 7 కోట్లపై చిల్లర వుండినది. 58-59 లో ఆదాయము 68 కోట్లు 23 లక్షలు. ఖర్చు 64 కోట్ల 79 లక్షలు. అంటే మిగులు 3 కోట్ల 43 లక్షలు. 59-60 అంచనాలు మీరిదివరకే గమనించారు. ఆదాయము 71 కోట్ల 29 లక్షలు, ఖర్చు 71 కోట్ల 66 లక్షలు. నేనెందుకీ figures యిస్తున్నానంటే ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత నేను Budget speech లోనే చెప్పాను Second Plan లో ఇంత ఖర్చు చేస్తామని మొట్ట మొదట ఒప్పుకొన్న దానిలో మనము ఎంత ఖర్చు పెట్టాము. మన రాష్ట్ర resources ను బట్టి మనమెంత ఖర్చు పెట్టుకుంటున్నాము అని నా ప్రసంగము లోనే తమకు మనవి చేశాను. మరల దానిని గురించి చెప్పవలసినటువంటి అవసరము లేదు. కొంత మంది సభ్యులు బడ్జెట్ అంతా అంకెలతో నింపిపోయిందన్నారు. ఆ విమర్శ కూడా నాకు అర్థం కావడములేదు. అధ్యక్షా! బడ్జెట్ ప్రసంగము చేసినపుడు మన పరిస్థితి ఏమిటి? 1957-58 actuals ఏమిటి? 1958-59 అంచనా ఏమిటి, Revised అంచనా లేమిటి. 1959-60 లో వచ్చే ఆదాయమెంత! దానికి ఎంత ఖర్చు పెట్ట బడుతుంది. అవి చెప్పక నేను ఊరక గాలి మాటలు చెప్పితే సరిపోతుందా అధ్యక్షా. ఇవి Budget proposals అవుతాయా? Budget proposals అన్నప్పుడు అన్ని facts and figures శాసనసభ ముందు నివేదించవలసిన అవసరముంది. మన ఖర్చెంత మన ఆదాయమెంత; మనకిదివరకు ఖర్చు ఎంత— ఈ figures అన్నీ ఇవ్వక పోతే నేనిదివరకు చెప్పినట్లు కబుర్లు అవుతాయి కాని Budget అనిపించు కొనదు. It is a financial statement. I must give figures. I have not seen budget proposals of any Governmet where figures are not given. It is most extraordinary to consider that way. This is my submission, Sir.

Sri R. Narayana Reddy : It is not only a financial statement, but the budget speech is a policy statement also.

Sri K. Brahmananda Reddy: Let the Member, please have some patience. తర్వాత Public debt విపరీతంగా పెరిగిపోతుంది. చెప్పారు. నేను మీకు మనవి చేశాను. 1959 మార్చి నాటికి మనకు 169 కోట్లపై చిల్లర public debt వుంటుందని. 31-3-60 నాటికి సుమారు ఎంత public debt వుంటుందో అది కూడా మనవి చేశాను. ఇదేమిటి రాష్ట్రము ఋణగ్రస్తమై పోయిందని పలువురు సభ్యులు చెప్పడము కూడా సరియైనటువంటిది కాదు. న్యాయమైనది కూడా కాదు. మీరితర రాష్ట్రాలలోని కార్యక్రమము చూచినట్లయితే

ఉత్తర ప్రదేశ్‌లో 31-3-59 నాటికి 317 కోట్లు 1960 మార్చి 31వ తేదికి వారు anticipate చేసినది 378 కోట్లు వరకు పెరిగిపోతుంది. అంటే 60 కోట్లపై చిల్లర ఒక సంవత్సరములోనే ఉత్తర ప్రదేశ్‌లో అప్పు పెరుగుతుందన్న మాట. ఆ విధంగానే మైసూరుకు 90 కోట్లు, మద్రాసుకు 100 కోట్లపై చిల్లర, బొంబాయికి కూడా రెండు వందల కోట్లపై చిల్లర. నేనెందుకు మనవి చేస్తున్నానంటే మన ఆంధ్ర రాష్ట్రమేర్పడినపుడు కూడా నాగార్జున సాగర్‌కు అనేక అప్పులు తీసుకుంటున్నాము కె సి కెనాల్‌కు తీసుకొన్నాము. ఆంధ్రరాష్ట్రం ఏర్పడినపుడు కర్నూలులో వున్నప్పుడు ప్రత్యేకమైన అప్పులు కూడా తీసుకొన్నాము. అనేక కార్యక్రమాలకు గాను ఈ అప్పులను తీసుకొంటున్నాము. దీనిలో ఎక్కువ భాగము 100కి 80-90 పాళ్ల కేంద్ర ప్రభుత్వము నుంచే తీసుకొన్నాము కాని వ్యక్తుల దగ్గర తీసుకున్న అప్పు కాదని నేను మనవి చేస్తున్నాను. ఈ సందర్భములోనే ఇంకొక విషయము కూడ చెప్పవలసిన అవసరమున్నది. మనము 6 కోట్ల పైచిలుకు వడ్డీ క్రింద యివ్వవలసి వస్తుంది 11 కోట్లు బాకీ (తీరుగడ) క్రింద కూడా ఇవ్వవలసివస్తుంది. ఈ విషయాన్ని గమనించి second Finance Commission వారు ఈ భారము ఎక్కువగా వుందని, అందుకని consolidation of loans విషయంలో కొన్ని సిఫార్సులు చేశారు మొట్ట మొదట కేంద్ర ప్రభుత్వము వాటిని అంగీకరించినది. కేంద్ర ప్రభుత్వము ఈ Second Finance Commission recomendations ఒక award గా భావిస్తున్నామని మొట్టమొదట చెప్పారు. కాని తర్వాత వారు మరల ఇది award కాదంటూ "మేము సర్దుబాటు చేస్తున్నాము" అని చెప్పారు. అప్పుడే మన రాష్ట్రమే కాదు. ఇతర రాష్ట్రాలు కూడా కేంద్రానికి నివేదించినవి Second Finance Commission సిఫార్సులను award గా భావించారు కనుక ఆ ప్రకారంగనే ఆ నిర్ణయాలను అమలులోనికి తీసుక రావాలని లేకపోతే plan కార్యక్రమానికి రాష్ట్ర resources ను సమకూర్చుకోడానికి తగిన౦త Elbow room space వుండదని కేంద్ర ప్రభుత్వానికి represent చేయబడినది ఈ రాష్ట్ర ప్రభుత్వము కూడా represent చేసినది. నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు కూడా అక్కడున్న డాక్టర్ గోపాలరెడ్డిగారితోనే కాకుండా అక్కడున్న Finance Minister గారితో కూడా మాట్లాడాను. కేంద్ర ప్రభుత్వము individual గా states తో సంప్రదించ బోవుచున్నామని హామీ ఇచ్చారు. అది ఇంతవరకు జరుగలేదు కొద్ది రోజులలో కేంద్రప్రభుత్వమువారు ఆ కార్యక్రమమును ఆలోచిస్తారని నా ఉపన్యాసములోనే తమకు మనవి చేశాను. ఈ సందర్భంలోనే ఇంకొక విషయము Revenue receipts and expenditure లో నుండి ఒక్క development కార్యక్రమానికి దాదాపు 68% మనము ఖర్చు పెట్టబోవుచున్నామని సగర్వంగా మనవి చేస్తున్నాను. బహుశా ప్రక్కనున్న ఇతర

రాష్ట్రాలలో ఆ percent కూడా ఖర్చు చేయడం లేదంటే అది అతిశయోక్తి కాదని మనవి చేస్తున్నాను. Capital expenditure లో 97% development activities క్రింద ఖర్చు పెట్టినామని చెప్పు చున్నాను. కాబట్టి మనము development కార్యక్రమము క్రింద వెచ్చించిన డబ్బు కంటే ఎక్కువగనే పెట్టుకుంటున్నాము. ఇంకా ఎక్కువ పెట్టాలనే కోరికను speech లో తెలియజేశాను.

1959-60 సం॥ పికి మన ప్రభుత్వము. కేంద్ర ప్రభుత్వము 37 కోట్లు ఖర్చు పెట్టుటకు ఒప్పుకొన్నవి. అయినప్పటికి చివరి సంవత్సరము ఎక్కువ ఖర్చు అవుతుంది. దాదాపు 47, 48 కోట్ల వరకు మనము సమర్థించుకొనగ మేమోనని అనుకొంటిమి. మన State resources నుంచి ఇచ్చుకొనలేమేమోనని అనుకొని Cabinet ప్రత్యేకముగా కలిసి, 37 కోట్లు కాదు 42 కోట్లవరకు ఖర్చు పెట్టితీరాలి 59-60 సం॥లో అని తీర్మానించితిమి. 1960-61కి 42 కోట్లు ఖర్చుపెట్టడమును మొత్తము ప్లాను 175.79 లక్షలు ఖర్చు పెట్టవలెనని అనుకొన్నాము. దానిని అమలు జరుపాలని అందరు అంగీకరిస్తున్నదే. నేను ముఖ్యముగా మనవి చేసేది. Capital expenditure క్రింద కొంత లోటు చూపించబడింది. అది ఎందుచేత వచ్చింది. ఆ లోటు 1959-60 సం॥పికి 37 కోట్లు అన్నది 42 03 కోట్లు ఖర్చు పెడతామని మాట యిచ్చినాము కాబట్టి ఆ ప్రకారం నెరవేర్చాలని అనుకొంటున్నాము కాబట్టి ఆ లోటు వస్తుందని తప్ప వేరే ఏమీలేదు అని మనవి చేస్తున్నాను. మన State resources లో నుంచి నాగార్జున సాగర్‌కు పోయిన సంవత్సరము 7 కోట్లు కేటాయించి వున్నాకి 5 కోట్లు యిచ్చినాము 1.5 కోట్లు ఎక్కువ మన State resources నుంచి యిస్తున్నాము. చాల మంది rural el ctrification గురించి చెప్పారు దీనికి గాను ప్రతి సంవత్సరము increase చేసుకొంటునే వస్తున్నాము. అధికముగా ఈ సంవత్సరము కూడ కేటాయించవలసి వచ్చింది ఇక irrigation విషయములో 14 కోట్ల పైచిల్లర ఖర్చు పెడుతున్నాము. ఇదివరకటి అంకెలే తిరిగి ఇప్పుడు చెప్పవలసిన అవసరము లేదని అనుకొంటాను. Minor irrigation విషయము ప్రత్యేక శ్రద్ధ వహించడము లేదని కొందరు సభ్యులు చెప్పారు. Minor irrigation works కు గాను 143 లక్షలు కేటాయించబడింది. ఇందులో 43 లక్షలు repairs, maintenance కు, 100 లక్షల రూ॥ లు కొత్త minor irrigation resources కు కేటాయించుకొన్నాము. మనము ఈ electricity కి 1957-58లో ఎంత ఖర్చు పెట్టినాము. 1958 59లో ఎంత ఖర్చు పెట్టాము. 1959-60లో ఎంత ఖర్చు పెట్టదలచుకొనా ము అని గమనించి చూడండి. 1958-59 లో 3 కోట్ల పైచిల్లర 59-60 సం॥కి సుమారు 5 కోట్లు ఖర్చుపెట్టాలని అంచనా వేసుకొన్నాము. విద్యా విషయములో కూడ అంతే. ప్రత్యేక demands మీద చర్చ వచ్చినప్పుడు

details తో సహా చెప్పుకోవచ్చును అని అనుకొంటాను. ముఖ్యముగా కమ్యూనిష్టు సభ్యులు ఒకవిమర్శ చేశారు. బడ్జెటు ప్రసంగములో ఎక్కడా land reforms సంగతి ఎత్తనే లేదని విమర్శ చేశారు నాగపూరు తీర్మానము గురించి ఎక్కడ mention చేయలేదని వారు అన్నారు. వారికి కాంగ్రెసువారి తీర్మానాలపైన గౌరవము ఎక్కువ అయింది అధ్యక్షా.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అంటే వారి పార్టీ గౌరవము తగ్గుతోందని వారికి అనుమానం కలుగుతోందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Land reforms సంగతి మనకు కొత్త కాదు మన శాసనసభలో, దేశములో political platforms పైన బ్రహ్మాండమైన చర్చలు జరిగినవి. శాసనసభలో మన రెవెన్యూమంత్రిగారు శాసనమును ప్రవేశ పెట్టడము, గౌరవసభ్యులు సూచనలు చేయడమూ, దానిని ఒక joint కమిటీకి పంపడము ఆ Joint Committee కలపడము మనము చూస్తూనే వున్నాము. నాగపూరు తీర్మానాల గురించి కమ్యూనిస్టు సభ్యులు భయపడవలసిన అవసరములేదు. మాకు Indian National Congress చేసినది ఈశ్వరాజ్ఞ. దానిలో ఏమీ భేదాభిప్రాయము లేదు. నేను ఇప్పుడే మనవిచేసినట్లు వారు as votaries of Congress policy and programme అయిపోయినారు. మాకు చాలసంతోషముగా వుంది. మా foreign policy ని support చేస్తున్నారు. మా planను, మా land reforms programme ను సమర్థిస్తున్నారు. అసలు what is the best form of the praise. The imitation is the best form of the praise. మాకు సంతోషమే కాంగ్రెసు కార్యక్రమాలను వారు ఆమోదిస్తున్నందుకు సంతోషమే. Policy statement ను మీరు ఏదో అనుమానిస్తున్నట్లుగా నిన్న శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారు చెప్పారు. మాది democratic and peaceful methods towards socialism అన్నారు కమ్యూనిస్టులు. సంతోషమే. నమ్మకము చిక్కడములేదు. ఏదయినా ఒక పార్టీసిద్ధాంతాన్ని చెప్పినపుడు వెనుక చరిత్ర ఏమి ఇటువంటి తీర్మానాలు ఇదివరకు ఎన్ని పర్యాయములు మారినవి అనే ప్రశ్నలు ఉదయిస్తాయి. అందుచే నేను ఇచ్చుసలహా ఆమె తప్పక తీసుకోవాలి. ఈ మధ్యనే ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకొనాలని, స్థానికావసరాలను తీర్చేందుకుగాను మా పార్టీసభ్యులు పందలకొలది కాంగ్రెసు కార్యకర్తలు పాదయాత్రను చేస్తున్నాము. ఇది ఏదో బాగుందని కమ్యూనిస్టులుకూడ దళాలని మొదలు పెట్టారు. ఆ కార్యక్రమాన్ని అవలంభించినందుకు సంతోషమే ఈ దళాలు రాత్రి పూట వస్తే గ్రామములో స్త్రీలు తలుపులు వేసుకొంటున్నట్లుగా వుంది. Land reforms విషయము చెప్పలేదని మీరు అనుకోవద్దు అది మనముందు 2 సం॥లు వుంది. మన రెవెన్యూమంత్రిగారు tenancy legislation, land reforms

మొదలగునవి ఈ సంవత్సరమే శాసనసభముందుకు వస్తవని మనవిచేశారు చెప్పినదే చెప్పితే పాడిందే పాట అంటారు. ప్రత్యేకంగా మిగిలిన సమస్యలను మొప్పట్టికి తీసుకొని రావడానికి నాకు అవకాశం దొరికింది

తరువాత ముఖ్యంగా interference విషయం చెప్పారు. ముఖ్యమంత్రి గారు దానిని గురించి ఎక్కువగా చెప్పారు గనుక, నేను వేరే చెప్పవలసిన అవసరంలేదు. గౌరవసభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాలకు వెళ్ళి, ప్రజల అవసరాలను తెలుసుకొని, వాటిని అధికారులచేత చేయించవలసిన అవసరం లేదా అని అడుగుతున్నాను. ఎప్పుడయినా కాంగ్రెసు కార్యకర్తలు ఎక్కువ శ్రద్ధగా పని చేస్తుంటే, వారు చేయవలసిన పనిని చేస్తుంటే, interfere అవుతున్నారు అని అంటే దానిలో అర్థంలేదు.

శ్రీ బి. ఎల్లారెడ్డి (బుగ్గారం) : జరుగుతున్నవని సక్రమంగానే జరుగు తున్నదని అంటున్నారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి : చాలా సక్రమంగా జరుగుతున్నది

శ్రీ జి లచ్చన్న : ఈ హక్కు అన్నిపక్షాల ప్రజాసేవకులకు ఉంటుందా లేక ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలకే ఉంటుందా ?

మిస్టర్ స్పీకర్ : అది కాదు Congress is in power. They have to patronise their hands They have to go and also tell the officials. తప్పేమి ఉంది. ఉన్నంతవరకు అందరికీ ఉంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : నేను కాంగ్రెస్ శాసనసభ్యుల విషయంలో చెబుతున్నాను, కాని వారు ఏమిచేయతలచుకొంటే అదిచేయవచ్చు.

శ్రీ కె ఎల్. నరసింహారావు (ఎల్లందు-జనరల్) : ఆ విషయాన్ని ముఖ్యమంత్రిగారు అంగీకరించలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : చెప్పిన విషయాన్నే పదే పదే నేను చెప్పనవసరంలేదు. లంచగొండితనం విషయంలో ఉన్నచిక్కులు అందరికీ తెలిసినవే. గౌరవసభ్యులు ఏ పార్టీకి చెందినవారు అయినప్పటికీ, ఈ లంచగొండితనాన్ని రూపుమాపడానికి ఆచరణయోగ్యమైన సూచనలు చేస్తే తప్పకుండా ఆలోచిస్తామని ఇంతకు ముందే ముఖ్యమంత్రిగారు తెలియచేసి ఉన్నారు కేవలం రాజ్యాంగపద్ధతిలో చట్టాలు చేసి దీనిని నిర్మూలన చేస్తామని చెబితే ప్రయోజనం ఉండదు. దానివల్ల కొంత ప్రయోజనం ఉన్నప్పటికీ, institutional changes కూడా చేసుకొన వలసిన అవసరం ఉంది. ప్రజలకు సౌకర్యాలు కలుగచేసే అధికారాలు ఈనాడు

ఉద్యోగుల చేతుల్లో ఉన్నాయి. ఆ అధికారాలను సంస్థలకు, అందులోని అధ్యక్ష కార్యదర్శులకు అందజేయాలని చూస్తున్నాము. దీనికి సంబంధించిన సమగ్రమైన శాసనం Joint Select Committee లో ఉంది. అది అక్కడనుండి వచ్చిన తరువాత మనం ఆలోచించుకొందాము. ఈ సంస్థలకు సంబంధించిన పూర్వులు వచ్చినప్పుడు, లంచగొండితనాన్ని తొలగించడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి.

Delays విషయంలో మనం దానిని తగ్గించుకోవాలి, పరిపాలనా సామర్థ్యాన్ని పెంచుకోవలసిన అవసరం ఎంతయినావుంది. దీనిని సాధించడానికి moral delegatory powers to the lower levels ఇవ్వవలసిన అవసరంకూడాఉంటుంది. ఈ విషయమై ఆలోచించి ఆలస్యాన్ని కొంతవరకు తగ్గిస్తే, లంచగొండితనం తగ్గడానికి అవకాశాలు ఉన్నాయి. వీటన్నిటిని గురించి సమగ్రంగా ఆలోచించుకొనమన్నానని చెబుతున్నాను.

మద్యనిషేధాన్ని గురించి నేను ఏమీ చెప్పను. దీనిని గురించి మనం చాలా సంవత్సరాలనుండి చర్చిస్తూనే ఉన్నాము. చెన్నారెడ్డిగారు దీనికి సంబంధించి కొన్ని విషయాలు చెప్పారు. ఈ 2–3 రోజుల్లోను వారి అభిప్రాయాలు మారాయేమో నాకు తెలియదు. ఈ మద్యనిషేధం పేదప్రజల క్షేమంకోసం ఏర్పాటు చేయబడింది. ఆ చట్టాన్ని అసలు జరుపడంలో లోపాలు లేవని కాంగ్రెస్ పార్టీ కాని, మంత్రులు కాని చెప్పడంలేదు. దానిని సక్రమంగా అమలు జరపడానికి కావలసిన మార్పులు చేసుకోవచ్చు. Social reforms cent per-cent విజయవంతం అవుతాయని ఆశించడం న్యాయంకాదు. ఈ మద్యనిషేధ issue మీదనే 1955 ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ ప్రజల ముందుకు వెళ్ళడం జరిగింది. ఆ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్‌పై పరిపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించి ఎక్కువ సంఖ్యలో కాంగ్రెస్ అభ్యర్థులను శాసనసభకు పంపడం జరిగింది. అలాంటప్పుడు మద్యనిషేధం failure అయిందని, ఆచరణయోగ్యంకాదని అంటే ప్రభుత్వం అంగీకరించదు.

శ్రీ టి. లచ్చన్న: 1955 ఎన్నికల ప్రణాళికలో మద్యపాన నిషేధాన్ని గురించి ఏమి చెప్పబడింది?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: ఆ ఎన్నికల ప్రణాళికను యునైటెడ్ కాంగ్రెస్‌పార్టీలో ఉన్నవారందరు ఆమోదించారా?

Mr. Speaker: If you merely obstruct, I will ask him to ignore.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: గౌతు లచ్చన్నగారు నిన్న మాట్లాడుతూ శ్రీకాకుళం గురించి చెప్పి ఒక కుప్పిగంతువేసి గుంటూరుకు దిగారు. ఈ జిల్లాలను

ఉపేక్షిస్తున్నారని చెప్పారు గుంటూరుపైన లచ్చన్నగారికి అంత అభిమానం వచ్చిందా ? అని నాకు అనుమానం కలిగింది.

శ్రీ జి. లచ్చన్న . శ్రీకాకుళం విశాఖలను గురించి చెప్పినట్లు నాకు జ్ఞాపకం.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి గుంటూరును గురించి గౌరవసభ్యులు వదలి వేస్తే దాని విషయం నేను ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు శ్రీకాకుళాన్ని గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు రేపు Irrigation demand వచ్చినప్పుడు ఆ జిల్లాను గురించి మాట్లాడవచ్చు. సీతానగరం అనకట్టస్కీము, నాగావళి కుడివైపు కాలువ, గవి కాలువ, నురపాడు, అవనిగడ్డ, నారాయణపురం మొదలైన మీడియమ్ స్కీమ్స్ అనేకం తీసుకోబడ్డాయి.

శ్రీ జి. లచ్చన్న · వీటిక్రింద జరిగిన ఖర్చులు మనవిచేయిస్తారా ?

Mr. Speaker : Not necessary. నా అనుమతి లేకుండా లేవకండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఇవే కాక చాలా అనేకమైన మైనర్ ఇరిగేషన్ స్కీములను కూడా తీసుకోవడం జరిగింది. శ్రీకాకుళంనుంచి స్వాతంత్ర్య పార్టీ, ప్రజా సోషలిస్టు అభ్యర్థి, పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి అయినప్పటికీ, ఆక్కడి మున్సిపాలిటీలలో రూ. 12-14 లక్షలు ఖర్చుచేసే water supply schemes ను తీసుకోవడం జరిగింది. Rural water supply క్రింద విశాఖపట్టణంలో 100 units అంటే 100 గ్రామాలను తీసుకోవడం జరిగింది ఈ సంవత్సరం శ్రీకాకుళం ఉద్దానం area లో water supply క్రింద తీసుకొన్న విషయం వారికి తెలియదేమో !

శ్రీ జి లచ్చన్న . అది ఇదివరకటి ప్రభుత్వంలోనే నిర్ణయింపబడింది.

Mr. Speaker : No Without asking me, the hon member should not get up. He must first draw my attention: 'Mr. Speaker, I want to ask.' If I say 'Yes', he may go on; otherwise, he must sit down. Therefore, let him not get up. I am giving the same protection to everybody That is a useful thing.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి . గుంటూరు జిల్లా గురించి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉన్నది. మొదటి దశలో 86 కోట్ల రూపాయలు ఖర్చుఅవుతోంది, ప్రాజక్టు పూర్తిఅయ్యేసరికి 130 కోట్ల రూపాయల వరకు అవుతుంది. ఈ ప్రాజక్టు ప్రథమ దశలో కొంత ప్రయోజనం తెలంగాణా

ప్రాంతానికి ఉన్నప్పటికినీ నదికాలువ వల్ల ప్రయోజనం ఎక్కువగా పొందే జిల్లా గుంటూరు అని మనవిచేస్తున్నాను [illegible] పేట డ్రైనేజీ స్కీముకు 1 కోటి 11 లక్షలు కేటాయించడం జరిగినది. అలాగే Flood Bank 50 లక్షల రూపాయలు ఖర్చవుతున్నది మెడికల్ కాలేజికి 100 లక్షలు రూపాయలు అవుతున్నది. గుంటూరు water supply కోసము. మ్యునిసిపాలిటీకి 100 లక్షల రూపాయలు యివ్వబడింది ఈ విధంగా చేస్తున్నప్పుడు neglect చేయడం అనే ప్రశ్నే వుండదు. ఇక, శ్రీకాకుళం జిల్లాకు అన్యాయం జరుగుతున్నదని, దానినికూడ neglect చేశారనే విమర్శ ఉన్నది. అది న్యాయరహితమైన విమర్శ అని మనవిచేస్తున్నాను. మొదలనే 4 కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. రైతులవద్దనుంచి కొంత share ధనం వసూలు చేయుటకూడ జరిగినది. ఆ సందర్భంలో foreign exchange అనే పేచీలు వస్తే, మన ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్ళి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రెండింటిని సంపాదించారు. ఆ రెండు ఫ్యాక్టరీలను శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలోను, విశాఖజిల్లా చోడవరంలోను, స్థాపించడం జరిగినది ఈ విధంగా చేస్తున్నప్పుడు "శ్రీకాకుళం జిల్లాను చిన్నచూపు చూచారు" అని గౌరవసభ్యులు కొందరు అంటున్నప్పుడు నిజంగా ఆశ్చర్యం వేస్తున్నది. నా మిత్రులు వెంగలరాయసామునుగారు, నిన్నవారి ఉపన్యాసంలో కొంచెం కోపముగాకూడ మాట్లాడారు "చిత్తూరులో 10-12 లక్షల రూపాయలు వసూలుచేశాము. మాకు ఎందుకు యివ్వలేదు"ని వారు అడిగినారు, అధ్యక్షా, 1960-61 లో నా చిత్తూరుకు, పాలకొల్లుకు కూడ వస్తుందని మనవిచేస్తున్నాను.

ఇక హైదరాబాదు, సికిందరాబాదు నగరాలకు ఎక్కువ సహాయం చేయాలని, గౌరవ సభ్యులు షాబుద్దీన్‌గారు, దావరుస్సేన్‌గారు చెప్పారు ఈ జంట నగరాలకు, ఒక అగ్రిమెంటు ప్రకారం 1957-58 సంవత్సరం వరకు, ప్రభుత్వం గ్రాంటు యిస్తూనే ఉన్నది 1957-58 సంవత్సరంతో ఆ అగ్రిమెంటు పూర్తి అయిపోయినది అయినప్పటికి 1958-'59 సంవత్సరానికి కూడ పది లక్షల రూపాయలు గ్రాంటు యివ్వబడినది. దానితో పాటు డ్రయినేజి స్కీము క్రింద 3 లక్షల రూపాయలు గ్రాంటు యివ్వడం జరిగినది. అలాగే 1959-60 సంవత్సరంలో కూడా యివ్వడానికి నిశ్చయం చేసుకొన్నాము. ఈ విషయము కార్పొరేషన్ వారికి తెలుసు ఈ జంట నగరాలలో కొంత వరకు నిరుద్యోగ సమస్య ఉన్నది. ఆ నిరుద్యోగ నివారణకు, ప్రభుత్వం కొన్ని పథకాలను అమలు జరుపుతున్నది Village Industries, Cottage Industries మొదలైన స్కీముల ద్వారా ప్రభుత్వం ఆ సమస్య పరిష్కారానికి పూనుకొంటున్నది. దానికి సంబంధించిన లోగట్టా అంతా నా దగ్గర ఉన్నది అధ్యక్షా! ఇక్కడ చదివినట్లయితే చాలా టైము పడుతుంది అనే ఉద్దేశ్యంతో ఆ లోగట్టాను చదవదలచుకోలేదు. 1958-'59 సంవత్సరంలోనూ, 1959-60 సంవ

త్సరంలోనూ. ఈ నిరుద్యోగ సమస్యను, ముఖ్యంగా ఈ జంట నగరములలో పరిష్కరించుటకు. ప్రభుత్వం. ప్రత్యేక శ్రద్ధను తీసుకొంటున్నారని మనవి చేస్తున్నాను. కొంత మంది గ్రామాలను neglect చేస్తున్నారు, పట్టణాలలోనే ఎక్కువ అభివృద్ధి పనులు జరుగుతున్నయి' అని విమర్శించడం జరిగినది. అది చాలా పొరపాటైన విమర్శ అని మనవి చేస్తున్నాను. Water Supply, Housing కార్యక్రమం తప్ప మిగిలిన కార్యక్రమాలు, విద్యలో అయితేనేమి, ఇరిగేషన్‌లో అయితేనేమి, విద్యుచ్ఛక్తి విషయంలో అయితేనేమి, మిగతా అన్నిటిలోను ఎక్కువగా గ్రామాలలోనే ఖర్చు పెట్ట బడుతున్నది. ఆయా డిమాండులు, పరిశీలనకు వచ్చినప్పుడు, ఆ విషయాలను గూర్చి సభ్యులు పరిశీలించ వచ్చును. రూరల్ ఏరియాస్‌ను ఎప్పుడూ neglect చేయడం జరుగలేదు. ఇక్కడ అన్నటువంటి శాసన సభ్యులలో అయితేనేమి, మంత్రివర్గంలో నైతేనేమి నూటికి 90 వంతులు గ్రామాల నుంచి వచ్చిన వారేనని, అందుచేత గ్రామాల అభివృద్ధికై శ్రద్ధ తీసుకొనక పోవుట అనేది ఉండదని మనవి చేస్తున్నాను ఇక పెద్ద పెద్ద పరిశ్రమల గురించి, రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చే విషయం గురించి ఎన్నో సార్లు ముఖ్యమంత్రిగారు ఈ సభావేదికపై మనవి చేసి ఉన్నారు. "ఈ ఆంధ్రప్రదేశ్‌ను. కేవలం అగ్రికల్చరల్ ఎకానమీ మీద, ఈ విధంగానే ఉంచడం. దేశానికి ఆంధ్రప్రదేశ్‌కు, కూడ మంచిదికాదు. కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో కూడ, పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పూనుకోవాలని నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిలు ముందు ఎన్నో సార్లు చెప్పడం జరిగినది. అందుకోసం పని చేస్తున్నాము అధను వకుం, మూడవ ప్లానులోనైనా ఈ ప్రాంతీయ disparities లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నామని మనవి చేస్తున్నాము. నిన్న నా బడ్జెట్టు ఉపన్యాసంలో చెప్పినట్లుగా, మన మూడవ ప్లానుకు రూపకల్పన యివ్వడం, యిప్పటి నుంచే జరుగుతున్నది కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపనా ప్రాముఖ్యాన్ని డెవలెప్‌మెంటు కౌన్సిల్ వారికి వివరించి. అందుకు తగు ప్రయత్నం చేసి, కొన్ని పరిశ్రమలను మనం సంపాదించుకోవలసి యున్నది పోచంపాడు సంగతి నిన్న ముఖ్యమంత్రిగారు మనవి చేసియున్నారు అలాగే ఇచ్చంపల్లి సంగతి కూడ చెప్పి ఉన్నారు. దానితో పాటు శ్రీశైలం ప్రాజక్టు గురించి కూడ కొన్ని వివరాలు చెప్పి ఉన్నారు. శ్రీశైలంలో ఆంధ్ర తెలంగాణా అనే సమస్యేలేదు. అది రెండు ప్రాంతాలకు కూడ కావలసినదే। ఇచ్చంపల్లి ప్రాజెక్టు చూచినట్లయితే, Submerge అయ్యే area అంతా బొంబాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి ఉన్నది. మనకు తుంగభద్ర high level canal యింత ఆలస్యంగా వచ్చుటకు కారణం, దాని క్రింద మునిగి పోయే భూములు, మైసూరు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినవి. మన మాచ్‌ఖండ్ మీద అలాగే అయినది. అక్కడ మునిగి పోయే భూములు ఒరిస్సా

ప్రభుత్వానికి ఇంకో రాష్ట్ర ప్రభుత్వ గ్రామములు మునిగి పోతోంటే, దానితో వచ్చే లాభం మనం అనుభవిస్తామంటే, ఎవరైనా ఒప్పు కొంటారా? మనం ఎలక్ట్రిసిటీకి సంబంధించినంత వరకు, Southern States అన్నీ ఒకటి కావాలని అను కొంటూ ఉన్నాము. కాని శ్రీశైలానికి ఇటువంటి చిక్కులు ఏమీ లేవు. ప్రాజెక్టు ఏరియా, మునిగిపోయే ప్రాంతం, లాభంపొందే ప్రాంతం అంతా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినదే. అందులో దేవుని స్వస్థానంలో ఉన్నది ఈ ప్రాజెక్టు. ఎవరితోనూ సంప్రదింపులు చేయనక్కర లేకుండానే దానిని మనం ప్రారంభం చేసుకోవచ్చు. 25, 30 కోట్ల రూపాయల ఖర్చుతో సాధించుకోవచ్చు. కిలోవాటు 6, 7 వందల రూపాయల కంటె ఎక్కువ ఖర్చుకాదు. చాల చవుకగా మనకు లభ్యం అవుతుంది. మిగతా రాష్ట్రాలలో కిలోవాటు 12 వందల రూపాయలు కూడ ఖర్చు అయిన సందర్భాలు ఉన్నాయి. ఇది చాలా సంతోషించవలసిన విషయం. ఇందులో ఆంధ్ర, తెలంగాణా భేదాలు లేకుండా, ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా, దీనిని మనం సాధించు కొనగల్గితే, నిజంగా సంతోషించదగిన విషయమే.

మిత్రులు కొత్తగూడెం ఫెర్టిలైజర్సు గురించి చెప్పారు. అయితే డా. చెన్నారెడ్డిగారికి కొన్ని అనుమానాలున్నాయి. అన్నిటి కన్న పెద్ద జబ్బు అనుమానం. మనం ఒక కార్యక్రమాన్ని తీసికొన్నప్పుడు దానికి ఎన్ని అవాంతరాలు వచ్చినా మనం [illegible] దానిని అధిగమించ ప్రయత్నించాలి. కాని మీరేది చేయలేరు. అని చెప్పటం సబబుకాదు. ఆంధ్రప్రదేశ్ యొక్క ఎగ్రికల్చరల్ ఎకానమీని పెంపొందించుటకు ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం తలపెట్టినప్పుడు అందుకు ప్రతి ఒక్కరు సహాయం చేయవలసివున్నది. కాని యీ ప్రాజెక్టు నిజంగా వస్తుందా అనే అనుమానాలను పెట్టుకొనటంవల్ల ప్రయోజనంలేదు. పెళ్ళి నాడే యేదో అశుభం పలికినట్లు విమర్శించటం శ్రీ చెన్నారెడ్డిగారి వంటి నాయకులకు న్యాయం కాదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం తల పెట్టిన అభివృద్ధి పథకాలను జయప్రదంగా కొనసాగించుటానికి ప్రతి ఒక్కరు సహాయం చేయాలని మరల మరల చెబుతున్నాను. ప్రభుత్వ కార్యక్రమాలను శంకించడం వల్ల ప్రజలలో నిరుత్సాహానికి తావిస్తున్నారని మనవి చేస్తున్నాను. వారు ఏ దృక్పథంతో మాట్లాడుతున్నారో బోధపడటం లేదు.

రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ గురించి కొద్దిగా మనవి చేస్తాను. వచ్చే సంవత్సరం రెండు వందల బస్సులు కొనవలెనని అనుకొంటున్నాము. పెట్టుబడి మీద వడ్డీ తదితర ఖర్చులు పోను 22 లక్షల రూ॥లు లాభం వస్తుందని వచ్చే సంవత్సరము 30 లక్షల రూ.ల ఆదాయం వస్తుందని మనవి చేస్తున్నాను. పలువురు గౌరవ సభ్యులు మా జిల్లాలలో బస్సులు నడపండి అంటే మా జిల్లాలలో నడపమని చెప్పుతున్నారు. ఆ విధంగా చెప్పడం న్యాయం. మిత్రులు సంజీవరెడ్డిగారు నెల్లూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో బస్సులు నడపమన్నారు. బస్సు రవాణాను జాతీ

పని చేసే విషయం ప్రభుత్వానికి ఒక పాలసీ వున్నది. మనకు ఉన్న రిసోర్సెస్‌ను బట్టి ఒక కార్యక్రమాన్ని రూపొందించు కోవాలి. ఫీఫ్-షాప్సులాంటివి సంపాదించే నిమిత్తం అన్ని జిల్లాలలోను ఒకటో రెండో బస్సుల చొప్పున ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వాటివల్ల కలిగే లాభం వుండదు. బస్సు ట్రాన్స్‌పోర్టును ప్రభుత్వం స్వాధీన పరచుకోదలచు కున్నదంటే కారణం ప్రజలకు సౌకర్యం కలుగజేయాలనే ఉద్దేశ్యమే. దీనిలో కూడా ప్రభుత్వానికి లాభం రావలసివున్నది. ప్రభుత్వం తరఫున దండుగ వ్యాపారం చేయాలని ఎవ్వరికీ ఉండదు. ప్రజలకు సౌకర్యం కలుగచేస్తూ ఉద్యోగస్థులకు సక్రమమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తూ సరిగా లాభం వస్తే దాని ప్రజోపయోగ కార్యక్రమాలకొరకు ఆ పలు వరచడానికి వినియోగించే అవకాశ మున్నది.

జియోలాజికల్ సర్వే గురించి కొందరు చెప్పారు. ఇది కేంద్ర ప్రభుత్వం వారికి సంబంధించినది. అయినప్పటికీ నా దగ్గర ఒక నోటు వున్నది. ఏవి ప్రాంతములో ఏవి పరిశోధనలు చేస్తున్నది నా దగ్గర సమాచారమున్నది. ఏదైనా సరిగా లేకపోతే మనము కేంద్ర ప్రభుత్వము వారికి చెప్పుకొనే అవకాశమున్నది.

గవర్నర్ల రెసిడెన్సు గురించి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పారు. గెస్టుహౌస్ రెసిడెన్సు అని ప్రాంతీయంత మాత్రం పేరు మార్పు రుగాని వుండడానికే మేము లక్షలు రూపాయలు ఖర్చుపెట్టుతున్నామని అనుకోవడానికి వీలులేదు. ఇప్పుడు నారున్న దాని కన్న పెద్ద భవనం కట్టించమని వారు అడిగనప్పటికీ ప్రభుత్వం ఖర్చు పెట్టలేదు. ఇతర రాష్ట్రాల నుంచి ఇతర దేశాల నుంచి మన రాష్ట్రానికి అతిథులు వస్తూ వుంటారు. అట్టి వారికి తగిన ఏర్పాట్లు చేయడానికి వసతి ఉండవలసి ఉన్నది అందుకనే అట్టి దానిని ఏర్పాటు చేయటం జరిగింది. అంతేకాక అక్కడ వుండే ఉద్యోగులకు కూడ తగిన సదుపాయాలు కలుగజేయాలి.

పే కమిటీ గురించి చాల మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. చెన్నారెడ్డిగారు కృష్ణారావుగారు చూపించినంటి ఆవేశం నేను చూపిస్తే పొరపాటు అవుతుంది. కేవలం ఆవేశాలతో జరిగే పని కాదిది. దీనిని గురించి ముఖ్యమంత్రిగారు మొట్ట మొదటే చెప్పారు. ఆ కమిటీ ఏ పరిస్థితులలో ఏర్పరచబడిందో వారు చెప్పారు. ఎక్కువగా డీటైల్సులోనికి పోకుండా స్థూలంగా మిత్రులు శ్రీ రాజలింగ గారు చెప్పిన ఫండమెంటల్ పాయింట్స్ గురించి చెపుతాను. ఆ కమిటీలో ఉద్యోగస్థులను వేయరాదా, వారు చెప్పినది అంగీకరించరాదా, ఎందుకు మంత్రులను వేశారు; సెక్రటరీలను ఎందుకు వేశారు; ప్రతిపక్ష నాయకుని కూడా ఎందుకు వేశారు అని అన్నారు. ఇది చాలా పొరపాటైన విషయం. నిన్నగాక మొన్న మద్రాసు రాష్ట్రములో రిటైర్డ్ చీఫ్-సెక్రటరీగారి అధ్యక్షతన పే కమిటీని వేసినప్పుడు ఏమన్నారు ఉద్యోగస్తులు?

ఎవ్వరు ఈ ఛీఫ్-సెక్రిటరీ? ఈయన యిదివరకు మాకు వ్యతిరేకంగా వున్నాడు: మాకు ఈ రిటైర్డ్ ఛీఫ్ సెక్రిటరీ వద్దు

మేము ప్రతిపక్ష నాయకుని వ్యక్తిగతంగా వేయలేదు. ఈ విషయములో రాజకీయాలకు సంబంధం లేకుండా కేవలం యన్. జీ. ఓ. ల సమస్యలను పరిశీలించి వారి కష్టనష్టాలను అవగతం చేసికొని మనకు ఉన్న అవకాశంలో చేయగలిగినదే చెయ్యాలనే ఉద్దేశ్యంలోనే ప్రతిపక్షనాయకుని కూడ ఈ కమిటీలో వేయడం జరిగింది. రాజకీయాల ప్రశక్తి లేదు ఈ విషయంలో. ఆ కమిటీని నియమించిన తరువాత దాదాపు రెండు నెలల వరకు అది ఫంక్షన్ చేయడానికి మొదలు పెట్టలేదు, సుందరయ్యగారి అంగీకారం కొరకే మేము ఆగాము. శ్రీ సుందరయ్యగారు కూడా మాకు చెప్పారు 'నేను వ్యక్తిగతంగా రాదలచుకోలేదు, నా పార్టీని కన్సల్ట్ చేసి నా పార్టీ ఒప్పుకుంటేనే నేను వస్తానని వారు చెప్పారు. అది సబబని చెప్పాము. వారి పార్టీని కన్సల్ట్ చేసికొన్నారు. నేను వస్తున్నాను నాకు చేతనైనంతవరకు సహాయం చేస్తాను ఈ కార్యక్రమములో పాల్గొంటాను, అని సుందరయ్యగారు చెప్పారు. కమిటీలో జరిగినటువంటి సంగతులను గురించి చెప్పడం సబబుకాదు, న్యాయంకాదు కూడా. ఎన్ని నిందలనైనా మోయటనికి సిద్ధంగానున్నానుగాని కమిటీలో జరిగిన విషయాలు గురించి సుందరయ్యగారు ఏమి చెప్పారో ఇంకొకరు ఏమీ చెప్పారో నేను బయట పెట్టదలచుకోలేదు. శ్రీ సుందరయ్యగారికి ప్రత్యేకమైనటువంటి అవకాశాలిచ్చాము. 'మా పార్టీ దగ్గరకు వెళ్ళి మా పార్టీ ముఖ్యులతో సంప్రదించి వస్తేనే గాని నేను తగిన సలహాలియ్యలేనని వారు చెప్పారు. ఎవ్వరికీ ఇట్టి అవకాశములేదు. పే కమిటీ సమావేశములో జరిపిన చర్చలు చాలా రహస్యమైనవి. మేము ఇతరులను కన్సల్ట్ చేయలేదు. మేము దీనిని మా పార్టీ ముందు పెట్టలేదు. 'నేను నా పార్టీలోని ముఖ్యులతో సంప్రదించి చెబుతానే తప్ప నేను స్వయంగా చెప్పను, అని వారు చెప్పారు. 'మీ పార్టీ ముఖ్యులతో కన్సల్ట్ చేయండి ఆలోచించుకోండి. ఏదైనా వుంటే చెప్పండి. అంతే కాని బజారుకు మాత్రం ఎక్కనివ్వ వద్దండి అని వారిని కోరాను. ప్రతి రోజూ రాత్రి 11 గంటల వరకు పార్టీ సభ్యులను పెట్టుకొని ప్రతి ఒక్క స్కేలు విషయం కూడా ఆలోచించుకొని వారు మా వద్దకు వచ్చి సలహాలిచ్చేవారు. ఇటువంటి పరిస్థితులలో పే కమిటీ నివేదిక తయారైంది. కొందరు గౌరవ సభ్యులు ఏదో ప్రజాస్వామికమని సోషలిజమని చెప్పారు. ఊరికే మాటలు చెబితే జరిగే పనులు కావివి. కమ్యూనిస్టు పార్టీ విషయం మాకు తెలును, ఎన్ని తీర్మానాలు మారినవి మనకందరకు తెలిన విషయమే. సరిగా వుంటే అంతా వారే చేసినట్లు, సరిగా లేకపోతే ఏదో ఆటలో పిల్లలు 'తూ,నా బొడ్డు' అన్నట్లు వుంటాయి వారి పద్ధతులు. ఇందులో లోపాలుండవచ్చు, 500 స్కేల్సును 30 స్కేల్సుగా చేశాము. కొంత మందికి లాభం వుండవచ్చు, కొంతమందికి లేకపోవచ్చు, కమ్యూనిస్టు పార్టీ నాయ

కులలో ఒకరైన శ్రీ బసవపున్నయ్యగారు కూడా శ్రీ సుందరయ్యగారు వ్యక్తిగతంగా ఏమిచేయలేదని ప్రతి సందర్భములోను కమ్యూనిస్టు పార్టీని సంప్రదించే చేశారు అన్నట్లు పత్రికలో వచ్చింది. కొంత మంది గౌరవ సభ్యులు పే కమిటీ రిపోర్టు సమగ్రంగా చదవలేదేమోనన్న అనుమానం కలుగుతుంది పే కమిటీ వల్ల యన్. జి. ఒ. లకు ఎంతో లాభం కలిగిందని నేను క్లెయిము చేయును. కొన్ని అనామలీస్ వుండవచ్చు. కాని కమ్యూనిస్టు పార్టీ వారి సమావేశములో ఈ విషయములో సుందరయ్యగారిని ఏవేవో అన్నట్లు విన్నాము. అయితే అది వేరే సంగతి. మిత్రులు శ్రీ రాజలింగంగారు చెప్పినట్లు ఫండమెంటల్ పాయిన్ట్స్ గురించి మనం ఆలోచించుకోవలసివుంటుంది. పే కమిటీ నివేదికలోని లోపాలను సరిదిద్దుకోవడానికి అవలంబించవలసిన పద్ధతి ఇది కాదు. ముఖ్యమంత్రిగారు మాట్లాడలేదని ఎవరో అన్నారు. మేము ఎన్నిసార్లు మాట్లాడినది సుందరయ్యగారికి తెలుసును. ఎన్నో సంఘముల వారిలను కలుసుకొన్నాం. యం. యల్. ఎ లను, యం యర్. సి లను కూడా సంప్రదించాము. ప్రశ్నావళికి సమాధానాలు తెప్పించుకొన్నాము. 4 5 మాసముల పాటు అనేక కలపు రోజులలో కూడ పనిచేశాము. ఏకగ్రీవంగా ఒక నివేదిక సమర్పించాము ఇంజనీర్సు ఎసోసియేషన్, ఎగ్రికల్చరల్ ఎసోసియేషన్ మొదలైన ఎన్నో సంఘాలను ఇంటర్వ్యూ చేశాము వారి వారి అభిప్రాయాలను సమగ్రంగా విన్నాం. పే కమిటీ శిఫార్సులు అయిన తరువాత కూడా రెండు మాసముల పాటు ఉద్యోగస్థుల కష్టనష్టాలను గురించి విన్నాము.

కాని తడవ తడవకు, మాట మాటకు, గంటకు, అరగంటకు పోయినేను Chief Minister ను చూస్తానన్నా లేక ఇంకొకరిని చూస్తానన్నా అంటే ప్రయోజనమేమిటి? ఏదో ఒక కాగితము తీసుకొనిపోయి Chief Minister దగ్గర ఇస్తే, వారు ఏమిచేయగలరు. దానిసంగతి ఏమిటి దాని సందర్భంఏమిటి, అది ఇదివరకు ఎట్లున్నది, ఎంతలాభము. ఎంత నష్టము ఎంత ఖర్చు, అనే సంగతి ఏమీ తెలుసుకోకుండా నేను ఎదో అక్కడికిపోయి Chief Minister ను చూస్తానంటే వచ్చేప్రయోజనమేమిటి? సాధ్యమైనంతవరకు చేశారు తరువాత కేరళ కమిటీగురించి చెప్పారు. సాధారణంగా కేరళలో ఏదైనా మేలుజరిగితే, మన కమ్యూనిస్టు మిత్రులు, చూచుకో! మా కేరళలో ఏమిజరిగిందో అంటారు. కాని కేరళలో ఏదైనా తమకు అనుకూలం లేకపోతే. కేరళకు మాకు సంబంధములేదని అంటాము. ఈ విధంగా సుందరయ్యగారే అనేకసార్లు ఈ శాసనసభ వేదికనుంచి చెప్పారు. కేరళలో అక్కడ ఏదైనా మేలుజరిగితే. చూచుకో! మా ప్రభుత్వము. బ్రహ్మాండంగా ఆకాశాన్నుంచి దారిలో తేనె పారివేస్తున్నారని అంటారు. తేనెపారిందో, రక్తముపారిందో అది వేరేవిషయము. ముఖ్యంగా ఒకసమస్య తీసుకున్నప్పుడు, ఉద్యోగుల సంఖ్య కొన్నివందల సంఖ్యలలో వున్నప్పుడు, దానికి మనము ఒక rationalisation చేయాలన్న

ప్పుడు మీరు ఇచ్చినటువంటి కార్యక్రమంలో, ఒకరికి ఎక్కువ benefit రావచ్చు ఒకరికి తక్కువ benefit రావచ్చు అనే సంగతి మనకు తెలియకపోలేదు ఏదైనా సమస్యవచ్చినప్పుడు ఆసమస్యకు సంబంధించి ఎంతమంది ఉన్నారు అనే ఒకవిశాలమైన దృష్టిలోపెట్టుకొని మా కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుంది. అందుచేత సహాయంచేస్తే. ఎక్కువమందికి benefit వున్నదా లేదా అనేవిషయం చూస్తాము. కాని కొన్నిచోట్ల తక్కువమందికి కొంత ఎక్కువ benefit రావచ్చు. లేదని నేను అనను. నాకు time లేదనుకుంటాను ఇంకమాట్లాడడానికి.

Mr Speaker: You can take as much time as you want, because you have a duty to explain.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : కేరళలో lower division గుమస్తా scale ఎంతవున్నది. upper division గుమస్తా scale ఎంతవున్నది, weightage ఏమాదిరిగా ఇచ్చారు ? ఇప్పుడు, నేను ఒకవిషయం మనవిచేస్తున్నాను. అదృష్టవశాత్తు, ఇందువలన ఎన్నికలు వచ్చినప్పుడు, శాసనసభలో లేకపోయినా లేకపోతే బయట ఆలోచించి, మంచి మైనటువంటి pay scales అనేటటువంటి అంశాన్ని గురించి మాట్లాడేది చాలాసంతోషము. ఏదైనా పాదిగా వుంటే మంచిదన్నప్పుడు ఏదైనా దానికి నాకు weightage రాలేదనో, లేక house rent allowance merge చేశారనో అటువంటి చిన్న చిన్న విషయాలుగా ఎవరాయమిస్తోంది. నేను ఒక్కటే చెబుతున్నాను. ఇప్పుడు house rent allowance merge చేశారంటే ఉన్నటువంటి దానిని తీసివేయలేదు. House rent ను pay కు కలిపారు అన్న మాట దానివలన, మనం కు increment లో benefit వస్తుంది Pensionary benefit వస్తుంది, అందరికి దానివల్ల ఉపయోగం ఉంటుందనే ఉద్దేశంతోనే చేసాము జీతము, House rent allowance వేరువేరుగా ఉండాలంటే. నాకు అభ్యంతరమేమీలేదు. 50 రూపాయలను 45 + 5 H. R. E. అంటే ఏమి, 50 రూపాయల జీతము అంటె ఏమి ? మొత్తంమీద తగ్గలేదుకదా కాని కొన్ని ప్రాంతాలలో Hyderabad city లోనో, లేకకొన్ని district headquarters లోనో అక్కడక్కడ కొంత anomalous position రావచ్చు. అంతే కాకుండా weightage విషయమై కూడా చెప్పారు. ఆ weightage ఇచ్చేటప్పుడు, మొదట ఒక ప్రథమ increment రావాలి అన్నాము. తరువాత for every 5 years ఇంకొకటి రావాలి, అన్నాము. అంటె దాదాపు 2½, లేక 3 వరకు increments వస్తాయి for 10 years service. కాని కేరళలో ఏ విధంగా ఉన్నది ? After the par. is fixed in item (1) above, advance increments shall be granted in the new scale as specified below :

For a service of less than 10 years	Nil.
For a service of 10 years and more but less than 20 years	One advance increment.
For a service of 20 years and more but less than 25 years	Two advance increments.
For a service of 25 years and more	Three advance increments.

ఇంక చెప్పాలనుకుంటే అనేక విషయాలు ఉన్నాయి. నేను వాటిని గురించి విమర్శ చేయదలచలేదు. ఇప్పుడు typists కు 50 రూపాయల జీతము + special pay of Rs. 10/- అని ఉన్నది. ఆ special pay of 10 rupees తీసివేశారు. 50+10 = 60 అన్నారు. దానిని ప్రత్యేకంగా చూపి చదమొందును, దానిని జీతంలో కలిపిస్తే, ఎందుకు increment గా benefit ఉంటుంది. ఆ scale లో ఏ stage వరకు 3 రూపాయల increment ఉంది, తరువాత 4 రూపాయలు అంటున్నప్పుడు ఒక్క రూపాయి increment తో ఎంత లాభం ఉండేమో అనేటువంటి ఉద్దేశంతోను, అటువంటి typists కు employment opportunities ఎక్కువగా ఉంటాయి. గనుక, వీరి ఎక్కువ మందికి benefit వస్తుంది. కాబట్టి ఆ ఎదుగుదల వచ్చేదే ఉండేది. ఇప్పుడు ఏమీ ఉండేమి లేదు. ఈ విషయం గురించి ఇదివరకే ఇక్కడ శాసనసభలో ముఖ్య మంత్రిగారు చెప్పారు ఏమనగా ఎదో వాటికి ఎక్కువ వస్తుందని. ప్రభుత్వము ఏదో లాభం చేస్తున్నట్టు వారు అనడంతోనే. గౌరవసభ్యులు కొంతమంది తెలిసో తెలియకో దానిని నమ్మడం అనేది నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇవి ఎల్లా ఉన్నప్పటికి అందరు శ్రీవైష్ణవులేగాని బల్లమీద మట్టున గల్లంతు అన్న పద్ధతిగా ఉన్నది, మన యాభై కోట్ల రూపాయలు దానికి పోతున్నాయి అంటె, ఎవరైనా తింటున్నారనా ? వాటికి లెక్కలు లేవా ? లేక అదంతా తీసుకుపోయి మూసీనదిలోనో మరెక్కడో పారవేస్తున్నారా ? రేపు ప్రొద్దున actual expenditure రాదా ? మన establishment budget 1957-58 లో ఎంత ఉన్నది, 1956-57 లో ఎంత ఉన్నది, 1958-59 లో ఎంత ఉన్నది, తరువాత 1959-60 లో ఎంత ఉంటుంది అని తెలియదా ? వాటిల్లో ఏదైనా పుచ్చపెట్టడానికి అవకాశమున్నదా ? అసలు దానికిగాను 4 కోట్ల 12 లక్షలు అవుతుందని అన్నాము మన రాష్ట్రమునకు సంబంధించి ఈ pay scales fix చేయడంలో ప్రత్యేకంగా ఒక సిద్ధాంతాన్ని నిర్ణయం చేయలేదు. Central Pay Commision వారు నిర్ణయించినప్పుడే, ఒక formula. ఒక సిద్ధాంతం ఉన్నది. అది నాకు ఇప్పటివరకు అర్థంకాలేదు. సుందరయ్యగారు ఆ formula ప్రకారం లెక్కలు వేసివేసి ఊరికే మా కాగితాలన్నీ చెడగొడుతూ ఉండేవారు. అది ఒక పెద్ద formula. ఆ formula ప్రకారం, ఇంత అవుతుందని

కాని మొట్టమొదట అంతఎక్కువ కాదని మేము Pay Committee లో చెప్పాము శాసనసభలో ముఖ్యమంత్రిగారు చేసినటువంటి statement లో కూడా అదే ఉన్నది మేము ఇప్పుడు దీనికి మూడు కోట్లు కేటాయించాము అంటే దానికి 4 లక్షలు ఎక్కువ కావచ్చు. లేక 4 లక్షలు తక్కువ కావచ్చు, అందులో కూడా 60% మాత్రమే immediate ఖర్చు ఉంటుంది. 100% ఉండదు. అనేటటువంటి లెక్కలు వేశాము. తరువాత II Part లో, 30, 35 వేలమంది Local Bodies లోని employees ఉన్నారు. ఆ విషయంకూడా మెకు మనవి చేస్తాను. ముఖ్య మంత్రిగారు మొట్టమొదటCommitteeవేసినప్పుడు, గవర్నమెంటుemployees కొరకే వేసినారు. కాని Local Body employees కుకూడా సహాయంచేయాలి కదా. ముఖ్యంగా మనము చెప్పుతూ ఉంటాము, కేంద్ర ప్రభుత్వం జీతాలకు రాష్ట్ర ప్రభుత్వ జీతాలకు తేడా ఉండకూడదని. నేను Central Pay Commission వారిని interview చేసినప్పుడు నేను ఈ విషయమే ఖచ్చితంగా చెప్పివచ్చాను. ఎక్కడో కొన్నిచోట్ల ప్రత్యేకంగా బస్తీలలో cost of living index ను బట్టి 3 రూపాయలలో, 4 రూపాయలలో వ్యత్యాసం పెడితే పెట్టవచ్చుగాని, చేసేటటువంటి duties సమానమైనప్పుడు, అందరికి equal pay రావాలని మేము వాదిస్తూనే ఉన్నాము. అయితే దానికి కొన్నిపరిమితులు ఉన్నాయి. మనకు projects ఉన్నాయి, plans ఉన్నాయి, ఇంకా ఏవేవో కార్యక్రమాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా చూచుకోవాలికదా ఈ Committee ఏర్పాటు చేసినప్పుడు, ఈ service Associations representatives ను 15 మందిని, 12 మందిని ముందుపెట్టుకొనిముఖ్య మంత్రిగారు వారికి చెప్పారు. వారు ఒక కమిటీని వేయమన్నారు, సరే వేస్తాను. మన plan కార్యక్రమానికి భంగం రాకుండా ఉండే విధంగా చేసుకొంటాము. దానికి మీరు ఒప్పుకొంటారా అంటె, వారు సంతోషంగా ఒప్పుకున్నారు ఆ విధంగా వారు మీ plan కార్యక్రమానికి అడ్డురాకుండా కాస్తో కూస్తో ఉన్నంత వరకు సహాయం చేయండి అని చెప్పినందుకు చాలా సంతోషం. అవిఅన్నీ చూచుకోవాలి మనయిష్టంవచ్చినట్లు అనుకుంటే ప్రయోజనంలేదు ప్రభుత్వానికి ఒప్పకుండా సానుభూతి వుండితీరాలి. ముఖ్యమంత్రిగారు చెప్పారు— Government and Administration అంతా ఒక family అన్నారు. ఏదైనా వుంటే మనం ఆలోచించుకోవాలి కొంతమంది, స్వప్రయోజనాలనే ఊహతో (వచ్చేదీ లేదు పోయేదిలేదు) యిటువంటివి ప్రేరేపించడం, సబబైన పని కాదని వారు చెప్పారు నామిత్రులు పలువురు సభ్యులుకూడ అంగీకరిస్తున్నందుకు సంతోషం ఏదైనావుంటే ప్రభుత్వం తప్పకుండ ఆలోచిస్తుంది. స్టేట్‌మెంట్‌కు కౌంటర్ స్టేట్‌మెంట్స్ యిస్తూంటే ఎలా ? ఆర్థికమంత్రిగారిని చూచాము, ముఖ్య మంత్రిగారిని చూడలేదు—అటువంటి patent untruths (I dont say lie)

ఎందుకుచెప్పుకోవాలి ? అదివిమిలాభం ? ఇంకా ఏదోవిషయాలు చెప్పారు—ఆ assurance యిచ్చారని, ఈ Assurance యిచ్చారని Assurances పెదు యిచ్చారు. మేము సానుభూతితో పరిశీలిస్తాము. anomalies వుంటే తప్ప కూడా చూస్తామని అన్నాముతప్ప అదిచేస్తాము, ఇదిచేస్తాము అనలేదు అట్లా ఒప్పుకుంటే ఈ గొడవంతా ఎందుకు ? ఈ రాద్ధాంతంఅంతా ఎందుకురావాలి ? కాబట్టి అపార్థముగా అర్థముచేసుకోవద్దని వారికి మనవిచేస్తున్నాను ప్రభుత్వం సానుభూతితో ఉన్నది అసలు కమిటీవేసినప్పుడుగాని తరువాత కమిటీ యొక్క రిపోర్టు ప్రచురించినప్పుడు ఆమోదించినప్పుడుగాని ప్రభుత్వం నా సహచరులు వారి ఓపిక ఎక్కువఆధారపడి. విషయాలు వినకుండా వారు ఒప్పుకొన్నందుకు Pay Committee తరఫున వారికి వసువ్యాదిమాట తెలియజేస్తున్నాను—ఏదైనా వుంటే తప్ప ఉండ నవ్వుకోవచ్చును. దప్పక ఆలోచనలు జరుగుతాయి.

మొత్తంమీద ఈ బడ్జట్ ప్రతిపాదనలను పలువురు సభ్యులు బలపరచినందుకు, ప్రశంసించినందుకు, కొన్ని సహేతుకమైన విమర్శలు మన రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడేవిధంగా చేసినందుకు, వారిసందరిని అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : అంగీకరించేది ఉదయం 8 1/2 గంటలకు యీ సభను వాయిదా వేయడమైనది ఇప్పుడు మిగిలిపోయిన సభ్యులకు డిమాండ్సుమీద చర్చలలో preference యిస్తాము జనరల్ డిబేట్‌లో పాల్గొన్న సభ్యులు, వారికి అవకాశం ఇచ్చేందుకు తోడ్పతారని ఆశిస్తున్నాను.

(The House then adjourned till Half Past Eight of the Clock on Monday, the 2nd March, 1959.)

APPENDIX

Paper Laid on the Table of the House

We are glad to announce that we have been abl achieve the purpose for which the "Quit Work" s proposed We met the Chief Secretary and Minister for Finance and they have assured us to finalise decision on our minimum demands in consultation with us in three or four days and provide adequate and resonable relief. We appeal to all the members that they should get back to duty

The proposed meeting of today is postponed. We shall convene a Meeting to announce the relief secured after three or four days

The Government have accepted to treat the absence or late attendance of members today for want of information about the decision to postpone the "Quit Work" as casual leave or late permission as the case may be.

Sd. V P. Raghavachari,
President, Govt. Teacher's Association

Sd. G. Ramachandra Rao,
President, A P. N. G. O's. Association

Sd C. Dharma Rao,
Vice-President, A. P. Secretariat Association

Sd. Mairaj Safi,
Chief Vice-President and All A. P. Class IV Employees' Association.

/ True copy /